ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 122, పేజీలు : 12 వెల : 6.50

కేరళకు 4న రుతుపవనాల రాక 2లో
అమెరికా అధ్యక్ష రేస్‌లోకి మైక్ పెన్స్ 9లో

# రైతు బాగుంటేనే..రాజ్యం సుభిక్షం!



గురువారం పత్తికొండలో నిర్వహించిన బహిరంగ సభలో రైతుభరోసా చెక్కును అందజేస్తున్న సిఎం జగన్

## వరుసగా 5వ యేడాది వైఎస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్ పెట్టుబడి సాయం అన్నదాతలకు పంపిణీ

## రాష్ట్రవ్యాప్తంగా 52.31లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.3923.22 కోట్లు విడుదల

## పంటనష్టపోయిన 51వేల మంది రైతన్నలకు రూ.53.62 కోట్ల ఇన్‌పుట్ సబ్సీడి సాయం

**పత్తికొండ,జూన్ 1,ప్రభాతవార్త:** రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన రైతు పక్షపాత ప్రభుత్వం మనదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పత్తికొండలో సెయింట్ జోసఫ్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్రవ్యాప్తంగా వరుసగా ఐదవ ఏడాది మొదటి విడత వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పెట్టుబడి సాయంతో పాటు మార్చి,ఏప్రిల్,మే మాసాల్లో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు సంబంధించి రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ మొత్తాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ల్యాప్‌టాప్ బటన్ నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,జిల్లా ఇంచార్జ్ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, కర్నూలు ఎంపి సంజీవ్ కుమార్,కర్నూలు మేయర్ బివై రామయ్య,జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,ఎమ్మెల్సీలు మధుసూదన్,పోతుల సునీత,పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజేంద్రనాథ్‌రెడ్డి,ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర వ్యవ ≫2



# పోలవరం 2025కు సాకారం

## కీలక సమీక్షాసమావేశంలో గడువుపొడిగింపు

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మరింత ఆలస్యం అయ్యేటట్లుగా ఉంది.ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి తాజా గడువును 2025 జూన్ వరకు పొడిగించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఢిల్లీలో కీలక సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పూర్తిస్థాయి వ్యయం అంచనాలపై ప్రస్తావనకు వచ్చినా,ఆ దిశలో చర్చలు జరుగలేదని సమాచారం. అయితే తొలి దశలో నిర్దేశిత ఎత్తును అనుసరించి అడహాక్ నిధుల కింద రూ.17,414 కోట్లు ఇవ్వాలని సమావేశంలో ప్రభుత్వం కోరింది. ఎపి ప్రభుత్వ అభ్యర్థనను పరిశీలిస్తామని కేంద్రం సమావేశంలో స్పష్టం చేసింది. 2025 జూన్ నాటికి పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఏడాది ముందే పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నామన్నారు. 41.15 మీటర్ల ఎత్తువరకు ఆర్‌అండ్‌ఆర్ నిధులు ఇవ్వాలని కోరామని ఏపీ సర్కారు సమావేశంలో కోరింది. పోలవరం తొలి దశ పనులు పూర్తికి సంబంధించిన అంచనావ్యయం రూ.16,952.07కోట్లుకు సంబంధించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. కాంటూర్ పరిధిలో ≫2



గురువారం న్యఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన నేపాల్ ప్రధాని ప్రచండ

## భారత్, నేపాల్ మైత్రీ బంధం

# దశాబ్దాలుగా పటిష్టం

### ప్రధాని మోడీతో నేపాల్ ప్రధాని ప్రచండ ద్వైపాక్షిక భేటీ

**న్యూఢిల్లీ, జూన్ 1:** భారత్‌నేపాల్‌ల మధ్య అనేక రంగాల్లో కొనసాగుతున్న పరస్పరసహకారం మరింత ధృఢంగా మారుతున్నదని, విద్యుత్, కనెక్టివిటీ, వాణిజ్యరంగాలపరంగా ఇరుదేశాలమధ్య సత్సంబందాలు మరింత మెరుగయ్యాయని ఇరువురుప్రధానులు సంయుక్తప్రకటన చేసారు. నేపాల్‌ప్రధానమంత్రి పుష్కకమాల్‌దహాలనప్రచండ గురువారం ప్రధినిమోడీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. నాలుగు రోజుల పర్యటననిమిత్తం భారత్‌లో ఉన్న నేపాల్‌ప్రధాని బాద్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా భారత్‌లో పర్యటించారు.సంస్కృతీ సాంప్రదాయాల ≫2



## సిఎం జగన్‌తో బాలినేని భేటీ

**విజయవాడ,జూన్1, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌తో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బేటీ అయ్యారు,ప్రకాశంలో జిల్లాలో వైకాంగ్రెస్ పార్టీ నేతల నడుమ విభేదాలు కొనసాగుతున్నాయి.ఈ వివాదాల నడుమ కొన్ని వర్గాలతో జిల్లాకు చెందిన నేతలతో బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు.వారి విషయంలో అదిష్టానం సరిగ్గా స్నందించడం లేదనే దిశలో బాలినేని వైఖరి ఉంది.గతంలో జిల్లాలోని పార్టీలో తనకు ఎదురవుతున్న పరిస్థితులపై బాలినేని మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి.పార్టీలో ఉన్న పరిస్థితులకు మనస్తాపం చెందిన బాలినేని పార్టీపరంగా జోనల్ కోఆర్డినేటర్ పదవికి సతం రాజీనామా చేసారు. కొన్ని కీలక వ్యాఖ్యలు ఆ సందర్భంలో చేసారు. దాంతో నెల ≫2

# చిరుధాన్యాల సాగుకు మరింత ప్రోత్సాహం

## మిల్లెట్స్ కోసం ప్రత్యేక బోర్డు, కొనుగోళ్లకు సదుపాయం

## 10750 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, తొలి విడుతలో3250 కేంద్రాలు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,జూన్1ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయరంగంలో ప్రత్యామ్నయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తోంది.వరి,వాణిజ్య పంటల సాగుతో పాటుగా చిరు ధాన్యాల ఉత్పత్తికి ఊతంగా నిలస్తోంది. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్ళను వేగవంతం చేస్తోంది.ఇందుకు సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో చర్యలను చేపట్టాలని అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.వ్యవసాయశాఖ ఉన్నత అధికార యంత్రాంగం, సమాచార శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ,మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు. సన్న, చిన్నకారు రైతులకు,కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. నియోజకవర్గాల వారిగా తొలివిడుతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు,మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేస్తా_మన్నారు. వీటిలో హార్వేస్టర్లు,85హబ్స్ ఏర్పాటు చేస్తారు తరువాతదశలో 4250 సెంటర్లు.535 హార్వెస్టర్లు, 85 హబ్స్ ఏర్పాటు చేస్తారు.మొత్_ంగా 10750 కమ్యూనిటి కేంద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపాయాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. అరటి,చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు.మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి,ఎంత ఫుడ్ ప్రాసె సింగ్‌కు తరలించాలన్న దానిపై అధికా ≫2

## తెల్లవారు జాము నుంచే పెన్షన్ కానుక పంపిణీ

### ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

**విజయవాడ, జూన్1 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో వైఎస్సార్ పెన్షన్ కానుకలను తెల్లవారు జాము నుంచే పంపిణీ చేసినట్లు ఉపముఖ్యమంత్రి.(పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి) బూడి ముత్యాలనాయుడు గురువారం తెలిపారు. సిఎం జగన్ ఇచ్చిన ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి లబ్దిదారులకు నెలకు రూ.3000ల పెన్షన్ అందిస్తామన్నారు సీఎం జగన్ అవ్వతాతలకు పష్టితారీఖున పెన్షన్ అందిస్తున్నామన్నారు. పెన్షన్ కానుకల పంపిణీకి శెలవుదినాలతో పనిలేదన్నారు.

ఈ నెల మొదటి రోజు నాటికి 90శాతం మందికి పెన్షనులు అందించామన్నారు.63,14,192లక్షల మంది పెన్షనర్లుకు 1739.75 కోట్లు విడుదల చేసామన్నారు. ఈ నిధులుపంపిణీ కార్యక్రమం తెల్లవారు జామున ఆరంభమైందన్నారు.ఏపి వ్యాప్తంగా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీలో భాగంగా. మధ్యాహ్నం 1.30 గంటల వరకు 67.25 శాతం పెన్షన్ల పంపిణీ జరిగింది. 42 లక్షల మందికి రూ.1174.80కోట్లు పంపిణీ చేశారు.

తెల్లవారుజాము నుంచే వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. మే కూడా పెన్షన్లు అందించారని మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. ≫2

# రైతులకు అండగా సర్కార్



గురువారం బొబ్బిలిలో రైతు భరోసా చెక్కును అందజేస్తున్న మంత్రి బొత్స

## పంటలకు మద్దతు ధర ప్రకటించాం..

## ఆధరకు కొనుగోలు చేస్తున్నాం: మంత్రి బొత్స

**బొబ్బిలి, జూన్ 1 (ప్రభాత వార్త) :** రైతులు పండించే పంటలకు మద్ధతు ధర ప్రకటించడమే కాకుండా మద్ధతు ధరకు కొనుగోలు చేస్తూ రైతులకు ప్రభుత్వం అండగా నిలవడంతో రాష్ట్రంలోని రైతుల్లో ధైర్యం ఏర్పడిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా అది ప్రభుత్వ బాధ్యతగా భావించి వాటిని పరిష్కరిస్తుందన్నారు. రైతులతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తున్నది తమ ప్రభుత్వ హయాంలోనే అన్న విషయాన్ని గుర్తించాలన్నారు.

వైఎస్సార్ రైతుభరోసా పి.ఎం.కిసాన్ కింద వరుసగా ఐదో ఏడాది తొలివిడతగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని బ్యాంకు ఖాతాల్లో జమచేసే జిల్లాస్థాయి కార్యక్రమం గురువారం బొబ్బిలి మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాలోని 2.58 లక్షల మంది రైతులకు రూ.193.47 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి రైతుభరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. బొబ్బిలి ప్రాంతంలో చెరకు రైతుల సమస్యలను పరిష్కరించి వారికి చక్కెర కర్మాగారం ద్వారా రావలసిన బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. చెరకు రైతుల సమస్యలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూడా త్వరగా చెల్లిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజనులో రైతులకు అవసరమైన పెట్టుబడి సహాయం అందించే లక్ష్యంతో ప్రభుత్వం రైతుభరోసా సహాయం అందిస్తున్నదని చెప్పారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగానే డైరీ వంటి రంగాల్లో రైతులను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ఇటీవల మొక్కజొన్న మద్ధతుధర పొందడంలో సమస్యలు వస్తే ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా 5 వేల టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసి ఆదుకొందని చెప్పారు.

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఆయకట్టు చివరిలో వున్న ఎకరానికి కూడా సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జిల్లాలో 6.50 లక్షల టన్నుల ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేశామని చెప్పారు. శాసనసభ్యులు ఎస్.వి.చినప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అర్హతే ప్రాతిపదికగా సంక్షేమ పథకాలను మంజూరు చేస్తోందని, అవినీతి లేని పరిపాలనకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో రైతులకు ఖరీఫ్ సీజనుకు విత్తనాల పంపిణీని మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు విడుదల చేసిన ఇన్‌పుట్ సబ్సిడీని కూడా మంత్రి చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మునిసిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు, వ్యవసాయ శాఖ జె.డి. వి.టి.రామారావు, ఆర్.డి.ఓ. శేషశైలజ, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు గేదెల వెంకటేశ్వరరావు, ఇంటి గోపాలరావు పాల్గొన్నారు.

# కొత్త మెడికల్ కాలేజీల్లో సెప్టెంబర్ నుంచి క్లాసులు

## విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం, రాజమహేంద్రవరం కాలేజీలో సీట్లు భర్తీ చేస్తున్నాం. మంత్రి రజని



**విజయవాడ,జూన్1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన ఐదు వైద్యకళాశాలలు ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభం కానున్నట్లు వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని వెల్లడించారు.సెప్టెంబరు1 నుంచి ఈ కళాశాలల్లో తరగతులు ప్రారంభమగుతాయన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్టణం,రాజమండ్రి మెడికల్ కాలేజీల్లో ఆగస్టులో సీట్లు భర్తీ ప్రక్రియను చేస్తామన్నారు.కొత్తగా ప్రారంభమయ్యే ఈ అయిదు కాలేజీల నుంచి 750 సీట్లు అందుబాటులోకి రానున్నాయని మంత్రి రజని మీడియాకు తెలిపారు.ప్రతి జిల్లాకు ఒక్కటి చొప్పున వైద్యకళాశాల ఉండాలన్నది సిఎం జగన్ లక్ష్యమన్నారు.రాష్ట్రంలో త్వరలో మరో 12కళాశాలలు అందుబాటులోకి రానునా న్నయన్నారు.సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత వైద్యవిద్యలో పీజీ సీట్లును 462కి పెంచినట్లు తెలిపారు.రాష్ట్రంలో వంద ఏళ్ళకు పూర్వం విశాఖలో తొలి వైద్యకళాశాల ప్రారంభమైందన్నారు.అనంతర కాలంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగేళ్ళల్లో 17 వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఒక్కొక్క వైద్యకళాశాల ఏర్పాటుకు రూ.500కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యయనం అన్నారు. ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు వైద్యసేవలు ఇంకా మెరుగ్గా చేయడానికి ఈ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసామన్నారు.కోవిడ్ కాలంలో అద్భుతమైన వైద్యసేవలు అందించారన్నారు.రోగికి సంతృప్తి చెందితే మన జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు.ప్రజలకు ప్రభుత్వాస్పత్రులలో సేవలు పెరిగాయన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానంప్రజలకు చాలా ఉపయోగకరంగా చేస్తున్నామని వెల్లడించారు. వైద్య,ఆరోగ్యరంగం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలు ,వైద్య సేవలు కల్పించేందుకు నిత్యం తపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు గొప్పసేవలు అందిస్తున్నారని తెలిపారు. ≫2



గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన నేపాల్ ప్రధాని ప్రచండ

# మరింత ప్రోత్సాహం

రులు దృష్టిపెట్టాలన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిది రకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు. పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు. వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు.

అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు. ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం, ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు. తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్దామన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నా యన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ., టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయల సీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు, మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్, స్పింక్లరు సదుపా యాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి, ఒక కచ్చితమై కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పరా య్యయాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు.

అయినప్పటికి సాగు పద్దతుల్లోను, విత్తనాలు, ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. వ్యవసాయశాఖలో ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తున్నందున వ్యవసాయాధికారుల నివేదికలను అనుసరించి పంటల సాగుకు ప్రోత్సాహం ఉంటుంది. వ్యవసాయంలో వరి సాగుకు సహకారం అందిస్తునే మార్కెట్ అవసరాలకు వీలుగా చిరుధాన్యాలను ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీతో భేటీ అయిన ఉత్తరప్రదేశ్ సిఎం ఆదిత్య నాథ్

## దశాబ్దాలుగా పటిష్టం

పరంగానే కాకుండా ఆర్థికవ్యవస్థపరంగాను, ఇందన, మౌఇలికవనరుల రంగాల్లో భారత్‌తో కలిసి పనిచేస్తామని ప్రచండ అన్నారు. ఈ ప్రాంతంలో వ్యూహాత్మక కార్యాచరణపరంగా నేపాల్‌భారత్‌కు అత్యంత ముఖ్యమైన దేశం. ఇరుదేశాలమధ్య దశాబ్దాలనుంచి రోటీబేటీ సంబంధాలు కొనసాగుతున్నాయి. రెండుదేశాలమధ్య ప్రజల్లో వివాహాలు కూడా జరుగుతున్నాయి. భారత్‌లోని ఐదు రాష్ట్రాలతో నేపాల్ 1850 కిలోమీటర్ల వెంబడి సరిహద్దును పంచుకుంటున్నది. సిక్కిం, పశ్చిమబెంగాల్, నేపాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలసరిహద్దులతో నేపాల్ కొనసాగుతోంది. వస్తుసేవల రవాణా, సహకారం కోసం నేపాల్ ఎక్కువగా భారత్‌పైనే ఆధారపడుతోంది. భారత్‌మీదుగానే నేపాల్‌కు నదీజలాలు వెళుతుంటాయి.

1950లో భారత్‌నేపాల్‌లమధ్య శాంతి మైత్రీ ఒప్పందం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈఒప్పందం కారణంగానే రెండుదేశాలమధ్య సంబంధాలు మరింత మెరుగుపడినట్లు తెలు స్తోంది. నేపాల్ విదేశాంగమంత్రి ఎన్‌పి సౌద్‌కూడా ప్రధానివెంట వచ్చిన ప్రతినిధి బృందంలో ఉన్నారు.

# రైతు బాగుంటేనే..రాజ్యం సుభిక్షం!

సాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాల కృష్ణ ద్వివేది, హార్టికల్చర్ కమీషనర్ శ్రీధర్, ఏపి సీడ్ ఎండి శేఖర్‌బాబు, జిల్లా కలెక్టర్ జి సృజన, జెసి నారపురెడ్డి మౌర్య, ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, కూడా చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉద్యాన సలహాదారు పి శివప్రసాద్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భావించి అన్నదాతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం మనదేనని అన్నారు. ఐదవ ఏడాది మొదటి విడత వైఎస్సార్ రైతు భరోసా సాయాన్ని అందించడం ద్వారా వ్యవసాయంపై రైతుల్లో మరింత మక్కువ పెరిగిందన్నారు. దీంతో గ్రామ సీమలో సాగుబడిని పండుగ వాతావరణంలో చేపడుతున్నారన్నారు. వాస్తవ సాగుదార్లందరికి సాయం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా ఈ ఖరీఫ్ సీజన్‌కు లబ్దిదారుల సంఖ్య కూడా భారీగా పెరిగిందన్నారు. రైతుభరోసాతో పాటు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలకు సీజన్ ముగియక ముందే పంట నష్ట పరిహారం పంపిణీకి చేయడం గర్వంగా ఉందన్నారు. 2023-24సీజన్‌కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా రైతు కుటుంబాలకు రూ.7500లు చొప్పున తొలివిడతగా 52.31లక్షల రైతులకు రూ.3,923.22కోట్ల పెట్టుబడి సాయంతో పాటు ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన 51వేల మంది రైతులకు రూ.53.62కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సీడీని అందివ్వగలిగామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నాలుగేళ్ల వ్యవధిలో మీ బిడ్డ ప్రభుత్వం రైతన్నలకు వివిధ పథకాల ద్వారా రూ.1,61,236.72కోట్ల మేర నేరుగా సాయాన్ని అందించడం జరిగిందని గర్వంగా చెబుతున్నారన్నారు. రైతుభరోసా కింద ప్రతి ఏడాది మూడు విడతల్లో మొత్తం రూ.13500లు చొప్పున పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నామన్నారు. అలాగే ఇన్‌పుట్ సబ్సీడీని అందించడంలో రాష్ట్ర చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయలేని విధంగా చరిత్రనే తిరగరాసిన ఘనత మన వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో కరువు తాండవించేదన్నారు. ఈక్రాప్ అనే మాటే లేదన్నారు. ధాన్యం సేకరణ లేదు, సబ్సీడీ లేదు, సబ్సీడీ విత్తనాలు, ఎరువులు లేవన్నారు. రైతన్నలకు వ్యవసాయ సలహాదారులు లేరన్నారు. ప్రస్తుతం మన ప్రభుత్వ హయాంలో ఆ పరిస్థితులు లేవన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జగనన్న విద్యాదీవెన, జగనన్న విద్యాకానుక, వైఎస్సార్ ఆసరా, పెన్షన్ కానుక, ఇంటి పట్టాల పంపిణీ, జగనన్న గోరుముద్ద, వసతి దీవెన, అమ్మఒడి, జగనన్న తోడు, ఈబిసి నేస్తం, నేతన్న నేస్తం, కాపు నేస్తం వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా జిల్లాలో 2,06,96,000 లబ్దిదారులకు రూ.5,380కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం జమచేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వ్యవసాయం దండగా అన్న గత ప్రభుత్వ తీరును మార్చేసి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ముఖ్యమంత్రి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. మొట్టమొదటిసారిగా పత్తికొండ నియోజకవర్గంలో రైతు శ్రేయస్సు కోసం చేపట్టే బృహత్తర కార్యక్రమానికి వేదికగా మా జగనన్న అడుగులు ఇక్కడ పడటం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది నుంచే రైతుభరోసా సాయం పథకాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చారంటే సిఎం జగన్‌కి రైతులపై ఉన్న అభిమానం, శ్రద్ద ఎంతటిదో అర్థమవుతుందన్నారు. అన్నదాతకు వెన్నుగా నిలిచిన ప్రభుత్వంగా దేశంలోనే గుర్తింపు తెచ్చిన మన ముఖ్యమంత్రికి అందరి తరుపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు.

**జిల్లాకు సిఎం వరాల జల్లు**

ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల కోసం నిధులను మంజూరు చేస్తున్నట్లు గురువారం పర్యటన సందర్భంగా సిఎం జగన్ ప్రకటించారు. పత్తికొండ నియోజకవర్గానికి హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ మెయిన్ కెనాల్ నుండి రూ.300కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 68చెరువులకు నీరందించే ఇరిగేషన్ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. ఇందులో 38చెరువులు పత్తికొండ నియోజకవర్గంలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టును 1,2 నెలల్లో తానే వచ్చి జాతికి అంకితం చేస్తానన్నారు. గాజులదిన్నె రిజర్వాయర్‌కు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కెనాల్ నుండి స్ల్యూయిస్ ద్వారా 1టిఎంసి అదనపు సామర్థ్యం పెంపుతో 4టిఎంసిల నీటిని అందించేందుకు రూ.50కోట్లతో పనులు పూర్తి చేయడం ఈ ప్రాజెక్టు ద్వారా గోనెగండ్ల, కోడుమూరు మండలాలకు సాగునీరు, ఎమ్మిగనూరు, డోన్ పట్టణాలకు తాగునీటి భద్రత అందనుందన్నారు. రూ.160కోట్లతో ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేసి నిర్వహణలో తీసుకొచ్చామన్నారు. కర్నూలు నగరంలో సుప్రసిద్ధ సిల్వర్ జూబ్లీ కాలేజీని రూ.140కోట్లతో అభివృద్ధి చేపట్టి అందుకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.

# కేరళకు 4న రుతుపవనాల రాక

## భారత వాతావరణ శాఖ తాజా అంచనాలు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ఇప్పటికే అండమాన్ వ్యాప్తంగా విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు ఈ నెల 4వ తేదీ నాటికి కేరళను తాకనున్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు నైరుతి రుతుపవనాల రాకపై గురువారం మధ్యాహ్నం వాతావరణ శాఖ తాజా అంచనాలను విడుదల చేసింది. గురువారం నాటికి కేరళలోకి నైరుతి రుతుపవనాలు రావాల్సి ఉందని, అయితే సముద్రంలో ఏర్పడిన తుపాన్లు, వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల నాలుగు రోజులు ఆలస్యంగా ఈ నెల 4వ తేదీన దేశంలోకి నైరుతి వస్తుందని వెల్లడించింది. కేరళ నుండి తెలంగాణ రాష్ట్రంలోకి రావడానికి దాదాపు 2 వారాల సమయం పడుతుందని తెలిపింది. కేరళ నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోకి రావటానికి సమయం పడుతుందని స్పష్టం చేసింది. నైరుతి రుతుపవనాలు ఈ నెల 8వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తాయని, ఆ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి నాలుగు రోజుల సమయం పడుతుందని వివరించింది. జూన్ 12వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్ అంతటా రుతుపవనాలు విస్తరిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. ఇక నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి జూన్ 10 నుండి 12వ తేదీ మధ్యలో ప్రవేశిస్తాయని వెల్లడించింది. వాతావరణం అనుకూలిస్తే ఈ నెల 16వ తేదీ నాటికి తెలంగాణ వ్యాప్తంగా రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని తెలియచేసింది.

# తెలుగు రాష్ట్రాల్లో రెండు సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లు

## విశాఖపట్టణం- విజయవాడ-శంషాబాద్, విశాఖపట్టణం-విజయవాడ-కర్నూల్ మార్గంలో సర్వే

**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో మరో కీలక ప్రాజెక్టుకు బీజం పడింది. రెండు రాష్ట్రాల అనుసంధానతను మరింత బలోపేతం చేసేందుకు రెండు కొత్త సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లకు అవసరమైన సర్వేకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం - విజయవాడ- తెలంగాణలోని శంషాబాద్ మద్యలో మొదటిది. విశాఖపట్టణం-విజయవాడ- కర్నూల్ మార్గంలో రెండో రైల్వే లైన్ కోసం సర్వేకు రైల్వే బోర్డు అంగీకారం తెలుపుతూ దక్షిణ మధ్య రైల్వేకు లేఖ్రాసింది. ఈ మార్గంలో సూపర్‌ఫాస్ట్ రైల్వే ప్రాజెక్టు చేపట్టేందుకు అవసరమైన టెక్నికల్ ఫిజిబిలిటిని ఈ సర్వే ద్వారా నిర్ణయిస్తారు. సర్వే అయిన తరువాత ప్రాజెక్టు ముందుకు సాగనుంది. ఈ రైల్వే లైన్లకు సంబంధించి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పలుసార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి లేఖలు రాసారు. తెలుగు రాష్ట్రాలకు చేకూరే లబ్ది గురించి వివరించారు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు తాజాగా ఈ రెండు రూట్లలో సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేంద్రం నిర్ణయాన్ని వెల్లడించింది. ఈ రెండు రైల్వే లైన్లు కలిసి 942 కిలోమీటర్ల మార్గంలో గరిష్టంగా 220 కెఎంపిహెచ్ వేగంతో ప్రయాణించేలా రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమయ్యే సర్వేను నిర్వహించనున్నారు.

# పెన్షన్ కానుక పంపిణీ

ఈ రోజు 60 లక్షల 80 వేల మందికి పెన్షన్ల పంపిణీ జరిగిందన్నారు. ఈ రాత్రి తొమ్మిది, పదిగంటలైన వాలంటీర్లు పెన్షన్లు ఇస్తానికి సైతం వాలంటీరు సిద్ధంగా ఉంటుందన్నారు.

ప్రభుత్వం ఒక కచ్చితమైన ప్రణాళికతో పెన్షన్ పథకాన్ని అందిస్తుంది. నెలలో మొదటి రోజు వచ్చిందంటే ఆ రోజు తమకు గ్యారెంటీగా ఫించను అందుతుందన్న నమ్మకం పెన్షన్‌దారుల్లో ఉందన్నారు. సిఎం జగన్ అవ్వతాతలతో పాటు దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతులు, దీర్ఘకాలిక అనారోగ్యవంతులకు పెన్షన్ సదుపాయాన్ని కల్పించారన్నారు.. కొన్ని దూర ప్రాంతాల్లో నగదు తీసుకెళ్లటానికి వీలుగా లేని ప్రాంతాల్లో స్వల్పంగా అందకపోవచ్చునన్నారు.

## వారం - వర్జ్యం

**2-6-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి

త్రయోదశి ఉ.10-47; విశాఖ తె.05-30

వర్జ్యం ఉ.10-58 ల 12-34

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

# 2025కు సాకారం

తొలుత 123 గ్రామాలు ముంపుకు గురవుతాయని గుర్తించామని, వాటిలోని 20,946 కుటుంబాలకుగాను ఇప్పటికే 12,060 కుటుంబాలకు పునరావాసం కల్పించామని రాష్ట్ర అధికారులు వివరించారు. లైడార్ సర్వేలో వాటితో పాటు 36 గ్రామాలు 41.15 మీటర్లు కాంటూర్ పరిధిలోకి వస్తాయని తెలిందని వివరించారు. ఆ గ్రామాల్లోని 16,642 కుటుంబాలకు తొలి దశలోనే పునరావాసం కల్పించాల్సి ఉంటుందన్నారు. వేరసి మొత్తం 25,528 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇందుకు రూ..7,304 కోట్లు అవసరమని, కేంద్ర జల్‌శక్తి శాఖకు అధికారులు నివేదించారు. వాటిని ఆమోదించి నిధులిస్తే పునరావాసాన్ని త్వరితగతిన కల్పిస్తామని తెలిపారు. దీనికి స్పందించిన కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ తొలిదశ సవరించిన అంచనా వ్యయాన్ని ఖరారు చేసే ప్రక్రియ తుది దశలో ఉందని. ఆ మేరకు నిధులు ఇస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాలను అనుసరించి నిధులు కేటాయించాలని సిఎం జగన్ ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను స్వయంగా కలుసుకుని విజ్ఞప్తి చేసారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పెండింగ్ నిధులు మంజూరు చేయాలని కోరారు. పోలవరం నిర్మాణంపై జరిగిన కీలక సమీక్షలోను ఏపీ జలవనరుల శాఖా అధికారులు ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

# సిఎం జగన్‌తో బాలినేని భేటీ

క్రితం ఆయనను పిలిపించి సీఎం జగన్ మాట్లాడారు. పలు అంశాలను బాలినేని సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. అయితే ఆ సమావేశం అనంతరం బాలినేని కొంత వరకు మౌనంగానే ఉంటూ వచ్చారు. ఈ పరిస్థితుల నడుమ ఆయన ఇంకా అసంతృప్తితో ఉండటంతో పాటుగా జిల్లాలో తనకు, సీఎం జగన్‌కు సమీప బంధువుగా ఉన్న టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో ఆయన విబేధాల విషయంలో వెనక్కు తగ్గడం లేదనే కథనాలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి, ఈ నేపథ్యంలో గురువారం సీఎం జగన్ పిలుపు మేరకు బాలినేని ఆయనతో బేటీ అయ్యారు. ఈ సమావేశంలో బాలినేని మనస్సు విప్పి సీఎం జగన్‌తో మాట్లాడినట్లు సమాచారం. అంతే కాకుండా సుబ్బారెడ్డి విషయంలో తన అసహనాన్ని వెళ్ళగక్కారంటున్నారు. మొత్తమ్మీద బాలినేని ఈ పర్యాయం సీఎం జగన్ ఇచ్చిన హామీలతో మొత్తపడినట్లు సమాచారం. సీఎం జగన్‌తో బేటీ అనంతరం బాలినేని మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో వైకాంగ్రెస్‌లో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కొన్ని అపార్థాలున్నాయన్నారు. తనకు కొన్ని పరిస్థితులు ఇబ్బంది కలిగించిన విషయం వాస్తవమేనన్నారు. ఈ అంశాలను సీఎం జగన్ దృష్టిలో పెట్టానన్నారు. తనకు ఇబ్బందులు కలిగిస్తున్న కొన్ని అంశాలను. ఇద్దరు గురించి సీఎం జగన్‌కు వివరించానన్నారు. సీఎం అన్ని పరిస్థితులను చక్కదిద్దుతానని గట్టి వాగ్దానం చేసారన్నారు. పార్టీ పదవికి సంబంధించిన విషయంతో సహా పలు అంశాలు క్రమంగా కొలిక్కి వస్తాయని బాలినేని వ్యాఖ్యానించారు.

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. కోర్టు సమస్యలు పరిష్కారం.

**మిథునం:** శత్రుబాధలు తీరిపోతాయి. చోర భయం పొంచి వుంది.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కన్య:** మొండి బకాయిలు వసూలు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ యోగం. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

- **పాలకుర్తి సంతోష శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూలిన భారీ వృక్షం

## చెట్టుపడటంతో కడపవాసి మృతి

## రూ.5లక్షలు టిటిడి ఆర్థికసాయం

## మరో నలుగురికి గాయాలు

**తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ గురువారం సాయంత్రం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సాయంత్రం ఉన్నఫళంగా ఉరుములతో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ఆలయం ఆవరణలో ఉన్న భారీ రాగిచెట్టు కూలిపోయింది. ఆ సమయంలో చెట్టుక్రింద కూర్చున్న పదిమంది భక్తుల్లో ఒకరి తలపై పడటంతో తలపగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చెట్టుకొమ్మలు పడటంతో మరో నలుగురు భక్తులకు చేతులు, నడుం, కాళ్ల ఎముకలకు బలమైన గాయాలు తగిలాయి. బ్రహ్మోత్సవాలు ముగింపుకు చేరుకునే సమయంలో జరిగిన ఈ విషాదకరసంఘటనతో ఆలయంలో ఉన్న భక్తులందరూ హాహాకారాలతో వెలుపలకు పరుగులుతీశారు. టిటిడి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దారుణం జరిగిందని భక్తులు ఆరోపించారు. స్మార్టుసిటీ...యాత్రాస్థలం తిరుపతినగరంలో టిటిడి ఆధ్వర్యంలోని గోవిందరాజస్వామి ఆలయం నగర నడిబొడ్డున ఉంది. ఈ ఆలయంలో ప్రస్తుతం బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. వేసవిసెలవుల కారణంగా అనేక ప్రాంతాల నుంచి భక్తులు భారీగా ఆలయంకు వస్తున్నారు. గురువారం సాయంత్రం స్వామివారి దర్శనం చేసుకుని ఆలయం ప్రాంగణంలోపల కూర్చున్నారు. అదే సమయంలో బలమైన గాలులతో వర్షం కురవడంతో భారీ వందేళ్ల రావిచెట్టుకూలిపోయింది. ఈ సంఘటనలో చెట్టు క్రింద కూర్చున్న భక్తుల్లో కడపజిల్లాకు చెందిన డాక్టర్ గుర్రప్ప(50) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో నలుగురికి తీవ్రంగాయాలయ్యాయి. ఈ ప్రమాదం జరిగిన వెంటనే టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం ఆలయానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. ఆలయానికి వచ్చి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని, ఆ కుటుంబంలో నెలకొన్న విషాదం భర్తీచేయలేమన్నారు. మృతుని కుటుంబానికి టిటిడి నుంచి 5లక్షలు రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. వందేళ్లనాటి రావిచెట్టు ఆలయంలోపల ప్రమాదకరంగా ఉన్నా టిటిడి అధికారులు పట్టించుకోలేదు. దీంతో రాత్రి వాహనసేవ ఆలయంలో పుణ్యాహవచనం, శుద్ధి చేసిన తరువాత మొదలైంది.

# సెప్టెంబర్ నుంచి క్లాసులు

రాష్ట్రంలోని పేద ప్రజలకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అపర సంజీవనిలా మారిందన్నారు. ఆరోగ్యశ్రీ, 104, 108 వాహనాలు తదితరంశాలపై ప్రభుత్వం నిరంతరం దృష్టి పెట్టి పనిచేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం ప్రస్తుత ఆర్దిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.3,336 కోట్లు కేటాయించిందదన్నారు. గత ప్రభుత వ్ం కేవలం 1,059 ప్రోసీజర్లుకు మాత్రమే ఈ పథకం వర్తింపచేసిందన్నారు. అయినప్పటికి సేవలు అందించే విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు. తమ ప్రభుత్వం కొత్తగా మరో 2,446 ప్రోసీజర్‌లను చేర్చిందన్నారు. దీంతో ఏకంగా 3,225 ప్రోసిజర్లుకు వైద్యం ఉచితంగా ప్రజలకు అందుతోందన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏడాదికి రూ.1000 కోట్లు వరకు మాత్రమే ఖర్చు చేసేదన్నారు. తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం రూ.3వేల కోట్లుకుపైగా ఖర్చు చేస్తోందన్నారు. అదే విధంగా ఆరోగ్య ఆసరా కోసం రూ.445 కోట్లు, 108 వాహనాల నిర్వహణకు రూ.187 కోట్లు, 104 వాహనాల నిర్వహణకు రూ.164 కోట్లు, ఈహెచ్‌ఎస్ కోసం రూ.140 కోట్లు చొప్పున ఖర్చు చేస్తోందన్నారు. ఏపీలో 2,061 ఆస్పత్రుల్లో, తెలంగాణాలో 132, కర్ణాటకలో 49, తమిళనాడులో 22 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. గతంలో ఎన్నడు జరుగునంతగా వైద్యశాఖలో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 49వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసామని తెలిపారు. వైద్యానికి కావాల్సిన బడ్జెట్ పెంచామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ వైద్యసిబ్బంది కొరత ఉందని సమాచారం వచ్చినా అక్కడ ఆ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. విలేజీ క్లినిక్ వ్యవస్థ ఎంతగానో ప్రయోజనకర వైద్యసేవలను ప్రజలకు అత్యంత అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తోందన్నారు.

# అంచనాలకు తగ్గని గోవిందుడి హుండీ ఆదాయం!

## మేనెల కానుకల రాబడి రూ.110.02కోట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగానే రెట్టింపయినా హుండీ ఆదాయం కూడా అంచనాలకు తగ్గడం లేదు. 2023 నూతన సంవత్సరం ఆరంభంనుంచి 110కోట్ల రూపాయలకు తగ్గకుండా కానుకల ద్వారా హుండీ ఆదాయం చేకూరుతోంది. తాజాగా మేనెలకు సంబంధించి వడ్డీకాసులవాడి హుండీ ఆదాయం 110.02కోట్లు రూపాయలు గడించింది. సరాసరి రోజువారీగా 3కోట్ల రూపాయలకు తగ్గకుండా హుండీ కానుకల ఆదాయం లభించిందనేది టిటిడి అంచనా. మే నెల 22వ తేదీ 4.56కోట్లు రూపాయలు, 2వతేదీ 4.35కోట్లు, 15వతేదీ 4.32కోట్లు, ఆతరువాత వరుసగా 3.50కోట్ల రూపాయలు పైగానే ఆదాయం వచ్చింది. మేనెలలో 5వతేదీ హుండీ ఆదాయం 2.72కోట్లు రూపాయలు చేకూరగా 3వతేదీ 2.92కోట్లు లభించింది. ఇలా మిగిలిన రోజుల్లో 3.50కోట్లరూపాయలకు పైగానే ఆదాయం వచ్చింది. ఇక ఏడుకొండలవాడి దర్శనాలకు సంబంధించి మేనెలలో సరాసరి 23.38లక్షల మందికి పైగా భక్తులకు దర్శనం చేయించారు. సాధారణ సర్వదర్శనంతో బాటు సర్వదర్శనం టైమ్‌స్లాట్, ఆఫ్‌లైన్‌లో దివ్యదర్శనం టోకెన్లతో బాటు ఆన్‌లైన్ దర్శనాలు ఇలా ప్రత్యేక దర్శనాలలోనూ దేశవిదేశాలనుంచి వచ్చిన భక్తులను అనుమతించి టిటిడి ఆలయ అధికారులు ప్రశాంతంగా, సాఫీగా ప్రతి భక్తునికి దర్శనం చేయించారు. వేసవిసెలవులు రద్దీ కొనసాగుతూ సర్వదర్శనానికి సరాసరి 35గంటలపైగానే సమయం పట్టినా భక్తులు ఏ మాత్రం దేవదేవుని దర్శనం చేసుకునేందుకు వెనుకడుగువేయలేదు. ఈ నేపథ్యంలో మేనెలలో తిరుమలేశుని దర్శనం చేసుకున్న భక్తుల సంఖ్య అనూహ్యంగానే పెరిగింది. గత ఏడాది మేనెలలో ఒక్క హుండీ ద్వారానే తిరుమల తిరుపతి దేవస్థానానికి 130.5కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది.

ఈ ఏడాది వరుసగా 2023 జనవరిలో 123.07కోట్లు రూపాయు హుండీ ద్వారా ఆదాయం గడించగా, ఫిబ్రవరిలో 114.29 కోట్లు రూపాయలు, మార్చినెలలో 120.29కోట్లు, ఏప్రిల్‌లో 114.12కోట్లు రూపాయల మేరకు ఆదాయం వచ్చింది. గత ఏడాది మార్చినెల నుండి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య కూడా రెట్టింపవుతోంది. ఇదే సమయంలో ఇష్టదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యతోబాటు స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. నూతన ఏడాదిలో గత ఐదు నెలలుగా వరుసగా 110కోట్ల రూపాయలు పైగానే హుండీ ఆదాయం అధిగమిస్తోంది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 20లక్షలమంది నుంచి 25లక్షలమంది వరకు ఉంటుంది.

**నెలనెలా రెట్టింపవుతున్న భక్తులు :**
శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు సరాసరి ప్రతినెలా 25లక్షలమంది వరకు భక్తులు వస్తున్నారు. రోజురోజుకూ భక్తుల సంఖ్య రెట్టింపవుతూ దాని ప్రభావం హుండీపై కూడా గణనీయంగా చూపుతోంది. సాధారణరోజులు, వారాంతపు తేడా లేకుండా సరాసరి 85వేలమందిపైగా భక్తులకు దేవదేవుని దర్శనం చేయిస్తున్నారు. మేనెలలో రోజువారీగా భక్తుల సంఖ్యను గమనిస్తే 14వతేదీ 87,022మంది భక్తులు, 20న 85,297మంది, 21న 84,539మంది భక్తులు, 23న 88,604మంది, 26వతేదీ 79,486 మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. మిగిలిన రోజుల్లో 75వేలమందివరకు భక్తులు వడ్డీకాసులవాడిని దర్శనం చేసుకున్నారు.



# సూర్యప్రభ వాహనంపై గోవిందుడు

**తిరుపతి, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుపతినగరంలో కొలువైన గోవిందరాజస్వామివార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం స్వామివారు సూర్యప్రభవాహనంపై అధిరోహించి భక్తులను కటాక్షించాడు. సూర్యప్రభా మధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. స్వర్ణసప్త అశ్వవాహనంతో రూపొందించిన సూర్యప్రభ వాహనంపై కన్నులవిందుగా భక్తులకు అభయమిచ్చాడు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు కర్పూర హారతులిచ్చి ఆలయమాడ వీధుల్లో ప్రదక్షణగా వాహనం బయలుదేరింది. స్వామివారి వాహనం ముందు భక్తులు గోవిందా... అంటూ నామ స్మరణలతో తన్మయత్వం పొందారు. సూర్యప్రభ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

### ప్రేమించిన యువతి
# తిరస్కరించడంతో యువకుడి ఆత్మహత్య

**విజయవాడ,జూన్1, ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి కృష్ణానదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గుంటూరు జిల్లా తాడేపల్లి వద్ద ఈ విద్యార్థి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.తెలంగాణాలోని సూర్యాపేట జిల్లా మోతే మండలం మాజీ ఎంపీపీ కుమారుడు లోకేశ్ ఈ నెల 29న తాను ఇక కనిపించనని తల్లి దండ్రులకు సమాచారమిచ్చాడు.ఆ తరువాత ఇంట్లోంచి వెళ్లిపోయినట్లు ఇంట్లో వారు గుర్తించారు.లోకేష్ ఇంటి నుంచి వచ్చేసిన తరువాత విజయవాడ వచ్చి కృష్ణానదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు,లోకేష్ హైదరాబాద్ సమీపంలోని ఒక ఇంజినీరిర్ కళాశాలల్లో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు.అయితే ఈ వ్యవహారంలో ఆ యువతి లోకేష్ ప్రేమను తిరస్కరించడంతో అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లోంచి నుంచి వచ్చిన లోకేష్ చివరిసారిగా తన ప్రేమించిన యువతిని ప్రాదేయపడ్డాడని బంధువులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకుంటానని చెప్పినా ఆమె తిరస్కరించడంతో విజయవాడ వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులంటున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎల్‌పిజి కమర్షియల్ గ్యాస్ ధర తగ్గింపు..



**ముంబై, జూన్ 1:** ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల ధరలు వినియోగదారులకు భారీ ఊరటను కలిగించనున్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధర జూన్ 1, గురువారం రూ.83 తగ్గించింది. ప్రస్తుతం తగ్గిన గ్యాస్ సిలిండర్ల ధరలు కేవలం కమర్షియల్ గ్యాస్‌కి మాత్రమే వర్తిసాయి. కాగా డొమెస్టిక్ గ్యాస్ ధరలలో ఎటువంటి మార్పులేదు. 14.2 కేజీల గ్యాస్ ధరల్లో ఎటువంటి మార్పులేదు. కావున దీని ధర రూ.1,133 వద్ద స్థిరంగా ఉంది. అదే సమయంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 1,856.50 వద్ద నుంచి రూ.1,773కి తగ్గింది. 2023 మే 1న కూడా కమర్షియల్ గ్యాస్ ధరలు ఏకంగా రూ.171.50 తగ్గాయి. అప్పుడు కూడా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలలో ఎలాంటి మార్పులేదు. ప్రస్తుతం కమర్షియల్ గ్యాస్ ధరలు తగ్గి, డొమెస్టిక్ గ్యాస్ ధరల్లో మార్పు లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు కొంత నిరాశ చెందుతున్నారు.

తాజాగా ధరలు తగ్గిన తర్వాత దేశంలోని వివిధ నగరాల్లో 19 కేజీల సిలిండర్ల ధరలను గమనిస్తే, ముంబైలో ధర రూ.1,725, కోల్‌కతాలో రూ.1,875.50కి దిగొచ్చింది. అలాగే దేశ రాజధానిలో కొత్త ధర రూ.1,773గా ఉంది. మార్చి నెలలో దేశంలోని చమురు కంపెనీలు కమర్షియల్ సిలిండర్లపై ఏకంగారూ.350.50నుపెంచి తర్వాత, ఏప్రిల్ నుంచి ఇలా వరుసగా మూడు నెలల నుంచి ధరలు తగ్గిస్తూ ప్రజలకు ఊరటను అందిస్తున్నాయి. ఈ క్రమంలో గృహ వినియోగదారులకు మాత్రం మొండి చేయి చూపించాయి కంపెనీలు. అనేక నెలలుగా డొమెస్టిక్ సిలిండర్ల ధరల తగ్గింపు కోసం దేశంలోని సామాన్య ప్రజలు ఎదురు చూస్తున్నప్పటికీ, ధరలు పెరగడమే తప్ప తగ్గింది లేదని చెప్పుకోవాలి. ఈ క్రమంలో చివరగా మార్చిలో గృహ వినియోగదారులు వాడే సిలిండర్లపై రూ.50 మేర ధరలను పెంచడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అది కులాలమధ్య పోరుకాదు.. వర్గపోరాటమే

## రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి



**విశాఖపట్నం, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్నది కులాల మధ్య పోరు కాదు, ఇది ధనిక, పేద వర్గాల మధ్య పోరాటం అనే వాస్తవాన్ని సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పడం కొందరికి విస్మయం కలిగించింది. చాలా మందికి మింగుడు పడడం లేదు. గడచిన నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలోని పేదలు, దిగువ మధ్య తరగతి, ఇంకా ప్రభుత్వ సాయం, ఆసరా అవసరమైన అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది జగన్ గారి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం. అన్ని ఆర్థిక ఇబ్బందులనూ అధిగమించి, ఎంతో శ్రమకోర్చి సకల జనుల కల్యాణమే పరమార్థంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఐదున్నర కోట్ల జనసంఖ్య ఉన్న రాష్ట్రంలో ఏ కుటుంబమూ ఆర్థిక లేదా ఆరోగ్య సమస్యతో బాధపడకుండా చూడడానికి ప్రభుత్వమూ, పాలకపక్షమూ శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి నచ్చ చెప్పి మరీ వేలాది కోట్ల రూపాయలు ఎపికి మంజూరు చెయించి, బడుగు బలహీనవార్గాల ఆయురారోగ్యాల కోసం ఆధనాన్ని రాష్ట్ర సర్కారు ఖర్చుచేస్తోంది. నవ్యాంధ్రప్రదేశ్‌లో ఇంత మంచి శుభకార్యాలు జరుగుతుంటే కులాల మధ్య కుమ్ములాటలు ఉన్నట్టు కొందరు చాలా చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారు. దాదాపు మూడున్నర సంవత్సరాలు ఓపిక పట్టిన ముఖ్యమంత్రి కిందటేడాది డిసెంబర్ నెలలోనే ఈ విషయంపై సూటిగా అర్థమయ్యే మాటలతో స్పష్టత ఇచ్చారు. 2023 డిసెంబర్ 16న 'గడప గడపకూ మన ప్రభుత్వం' అనే ప్రజా సంపర్క కార్యక్రమం తీరుతెన్నులను సమీక్షించడానికి ఏర్పాటు చేసిన మంత్రులు, పార్టీ శాసనసభ్యుల సమావేశంలో ముఖ్య మంత్రి ఈ విషయం గురించి మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్నది కుల పోరాటంలో పేదల పక్షానే నిలబడాలి, అని జగన్ గారు చాలా సూటిగా స్పష్టంగా చెప్పారు. ఇక్కడ ధనికులుకు, పేదలకు మధ్య పోరు అంటే ఈ రెండు వర్గాల మధ్య హింసాత్మక భౌతిక పోరాటంకాదు. తమ సంపద మరింత పెంచుకోవడానికి సంపన్నులు అక్రమమార్గంలో పేదలకు మధ్య పోరు అంటే ఈ రెండు వర్గాల మధ్య హింసాత్మక భౌతిక పోరాటంకాదు. తమ సంపద మరింత పెంచుకోవడానికి సంపనున్నలు అక్రమమార్గంలో పేదలను దోపిడీ చేయడానికి ప్రయత్నించినప్పుడు, బడుగులు వారిని ప్రతిఘటించడం అని గ్రహించాలి. ఈ ప్రతిఘటనలో పేదల పక్షాన పలకపక్షమైన వైఎస్సార్సీ ప్రభుత్వం, నాయకులు, కార్యకర్తలు ఉండాలనేది ముఖ్యమంత్రి ఉద్దేశం. జనవరిలో కూడా సీఎం ఇదే విషయం చెప్పారు కదా.. ఈఏడాది జనవరి మొదటి వారం రాజమహేంద్రవరంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, రాష్ట్రంలో నేడు జరుగుతున్నది పేదలకూ, పెట్టుబడిదారులకు మధ్య వర్గపోరాటం. అంతేగాని కులాల కుమ్ములాట కాదు. పేద ప్రజలను దోచుకోవడానికి సిద్ధమైన వారితో నేను పోరాడుతున్నా. ఈ పోరాటంలో నాకు బలహీనవర్గాలు, దేవుడి తోడ్పాటు అవసరం, అని స్పష్టంచేశారు.

## స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న 75 కీలక పదవులకు ఎన్నికలు 8న

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న 75 ఉన్న కీలక పదవులకు ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లా పరిషత్, పురపాలక చైర్మన్లు, వైఎస్‌చైర్మన్లు, డిప్యూటీ మేయర్, మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ,ఉపసర్పంచుల స్థానాల్లో చేతులు ఎత్తే పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి.ఇందుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను జారీచేసింది.ఈ ఎన్నికల కోసం జూన్4 లోగా జడ్పీటీసీ. ఎంపీటీసీల సభ్యులకు, కార్పొరేటర్లు,కౌన్సిలర్లకు సమాచారం అందిస్తారు. జూన్8న చేతులేత్తే విధానంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయనున్నారు. విజయనగరం నగరపాలక సంస్థలో ఉపమేయర్, ధర్మవరంపురపాలకసంఘం చైర్‌పర్సన్, తెనాలి,నర్సీపట్టణం, నూజివీడు పురపాలక సంఘాల్లో వైఎస్ చైర్‌పర్సన్, చిత్తూరు జిల్లా రామకుప్పం, సత్యసాయి జిల్లా బట్టలపల్లి, నెల్లూరు జిల్లా రావూరు, అన్నమయ్య జిల్లా గలివేడు మండల పరిషత్ అధ్యక్షుల స్థానాలతో పాటు మరో తొమ్మిది మండలాల్లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు, మరో రెండు జిల్లాల్లో, రెండు కోఆప్షన్ సభ్యులకు స్థానాలకు,ఇంకో 18 జిల్లాల్లో 53 ఉప సర్పంచుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు,

# తిరుమలలో అద్భుతమైన పాలన

## సినీనటుడు మోహన్‌బాబు

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన పరిపాలన సాగుతోందని, భక్తులకు మరింత మంచి సౌకర్యాలు ఏర్పాటుచేయడంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కృషి అభినందనీయమని సినీనటుడు మంచు మోహన్‌బాబు అన్నారు.

త్వరలో 100 కోట్ల రూపాయలతో చిత్రం నిర్మిస్తున్నానని, మంచు విష్ణు వివరాలు వెల్లడిస్తాడని తెలిపారు. రజనీకాంత్ వ్యవహారంపై మాట్లాడటానికి సాయంత్రం వరకు సమయం సరిపోదని, వివాదాల జోలికి ఇప్పుడువెళ్ల దలచుకోలేదన్నారు. తిరుమలలో భక్తులకు మంచి దర్శనం చేయించేలా ఇఒ ధర్మారెడ్డి పాలన అద్భుతంగా ఉందని కొనియాడారు. కుటుంబసభ్యులతో కలసి గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన నటుడు మోహన్ బాబు ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకు న్నారు. వెంకన్నను దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేద పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దక్షిణ కైలాసంలో దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

## భక్తుల పారవశ్యం:చక్కటి ఏర్పాట్లు



**శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవతల పూజలు,అభిషేకాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో వెలసిన గురుదక్షిణా మూర్తికి గురువారం విశేషాభిషేకాలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. వేసవి సెలవులు కావటంతో ఆలయానికి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరౌతున్నారు.ఈ నేపథ్యంలోనే హుండీల ఆదాయాలు గణనీయంగా పెరుగుతుంది. వారంలో ప్రతి రోజూ ఒక ప్రత్యేకత సంతరించుకుంటుంది. ఈ నేపథ్యంలో ఆలయంలోని కంచుగడప వద్దకు చేరగానే భక్తులకు దర్శనమిచ్చే స్వామి గురుదక్షిణామూర్తి ఆ ఆలయం వద్ద గురువారం విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు.

**గురువుకు హోమాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్నిమరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతిగురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశి స్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురు దక్షిణామూర్తి. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి.

ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురు దక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

## నెలాఖరుకు శ్రీనివాససేతు పనులు పూర్తికావాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు సౌకర్యవంతంగా,తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా సాఫీగా వాహనాలు తిరుమలకు చేరుకునేందుకు వీలుగా నిర్మితమవుతున్న శ్రీనివాససేతు వారధి పనులను జూన్‌నెలాఖరుకు పూర్తిచేసి జులై మొదటి నుండి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా పనులు వేగవంతం చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు.తిరుపతి నగరంలో శ్రీనివాససేతు 92శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 8శాతం పనులను జూన్ 30కి పూర్తిచేయాలన్నారు. గురువారం టిటిడి పరిపాలన భవనంలో శ్రీనివాససేతు పనులపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, టిటిడి సిఇ నాగేశ్వరరావు, నగరపాలకసంస్థ ఎంఇ మోహన్, స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చంద్రమౌళితో కలసి సమీక్షించారు. మీడియన్, మొక్కల పెంపకం, డ్రైనేజీ, వీధుల ఆధునీకరణ, అవసరమైన చోట్ల రంగులు వేయడం, లైటింగ్ ఏర్పాటు తదితర పనులు వేగంగా చేయాలన్నారు. నగరంలోని రామానుజసర్కిల్ నుండి సుబ్బలక్ష్మిసర్కిల్ వరకు పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు మరింత త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇతర ప్రాంతాలలో బేరింగ్‌లు, వాషర్లను తెప్పించి నిర్మించాలన్నారు. శ్రీనివాససేతు పూర్తిభాగం జులైమొదటికి అందూబాటులోకి తీసుకువచ్చేలా చూడాలన్నారు.

### భక్తుల సౌలభ్యం కోసం
# అందుబాటులోకి మరో అతిథిగృహం

### 12 గదులతో ఎస్వీ అతిథిగృహం

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులకు వసతి సౌకర్యం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు మరింతగా ప్రత్యామ్నాయం చేస్తున్నారు. ఇప్పటికే పురాతన అతిథిగృహాలు, కాటేజీలనుదాతల సహకారంతో ఆధునీకరించి అందూబాటులోకి తీసుకువస్తున్నారు. తాజాగా గురువారం ఉదయం తిరుమలలోని సన్నిధానం అతిథిగృహం సమీపంలో తెలంగాణారాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన ఫోనిక్స్‌పవర్ ఇన్ఫ్రాసంస్థ నిర్మించిన వేంకటేశ్వర అతిథిగృహాన్ని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి , వసతి కల్పనవిభాగం డిప్యూటీ ఇఒ (ఆర్ 1)పి.హరీంద్రనాథ్, ఓఎస్‌డి రామకృష్ణతో కలసి ప్రారంభించారు. ఈ అతిథిగృహం తాళాలను దాత సురేష్ చుక్కపల్లి కుటుంబసభ్యులు రమేష్ చుక్కపల్లి, అవినాష్ చుక్కపల్లి, గోపీకృష్ణ అందజేశారు. రెండు రోజుల్లో ఈ అతిథిగృహం గదులను భక్తులకు కేటాయిస్తారు. విశాలమైన ,ఆధునీకరించిన గదులు భక్తులకు వసతి బావుంటుందని తెలిపారు.

### దక్షిణ మధ్య రైల్వేలో మే నెలలో
# రూ.500 కోట్లకు పైగా ఆదాయం

**గుంతకల్లు రైల్వే, జూన్ 1 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మే మాసంలో 26.11 మిలియన్‌ల ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.513.41 కోట్ల రూపాయల ప్రయాణికుల ఆదాయాన్ని ఆర్జించడంతోపాటు, సరుకు రవాణాలో అత్యాధికంగా మరో 12.517 మిలియన్ టన్నుల సరుకును వివిధ ప్రాంతాలకు రవాణా చేసింది. దక్షిణ మధ్య రైల్వే 2023మే నెలలో ప్రయాణికుల, సరుకు రవాణా విభాగంలో అత్యుత్తమ నెలవారీ పనితీరును నమోదు చేసింది. జోన్ మొదటి సారిగా నెలవారి ప్రయాణికుల ఆదాయంలో రూ.500 కోట్ల మార్కును అధిగమించింది. దాని ద్వారా ప్రయాణికుల ఆదాయాన్ని మే 2023లో, రూ.513.41 కోట్లు ఆర్జించింది. ఏప్రిల్, 2023లో ఆర్జించిన అత్యుత్తమైన రూ.467.82 కోట్లు కంటే అధికము. అదే విధంగా జోన్ మే 2023 నెలలో 12.517 మిలియన్ టన్నుల సరుకు రవాణా మునుపెన్నడూ లేని విధంగా చేసింది. ఇది మార్చి 2023లోని అత్యుత్తమ 12.370 మిలియన్ టన్నులు కంటే అత్యధికం. జోన్ 2023 మే నెలలో 26.11 మిలియన్ల మంది ప్రయాణికులను చేరవేసింది. గత 2023 మే నెలలో 21.12 మిలియన్ల ప్రయాణికులతో పోలిస్తే 24శాతం వృద్ధిని సాధించింది. సాధారణ రైళ్లు కాకుండా వేసవి కాలంలో అదనపు రద్దీ అవసరాలను తీర్చడానికి మే నెలలో జోన్ 538 ట్రిప్పుల ప్రత్యేక రైళ్లను నడిపించి. ఇది అదనంగా 4.65 లక్షల మంది ప్రయాణికులను రవాణా చేయడం ద్వారా రూ.36.52 కోట్ల ఆదాయం సంపాదించింది. సరుకు రవాణా విభాగంలో, జోన్ మే 2023లో 12.517 ఎమ్ టిలుల సరుకును రవాణా చేసింది. ఇది ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా ఒక నెలలో సాధించిన అత్యుత్తమ

### 12.517 మిలియన్ టన్నుల సరుకు రవాణా

సరుకు రవాణా లోడింగ్, గత సంవత్సరం నమోదైన సంబంధిత లోడింగ్ కంటే ఇది దాదాపు 7 శాతం ఎక్కువ. అదే సమయంలో సరుకు రవాణా ఆదాయం ఈ ఏడాదిలో 14 శాతం వృద్ధి చెందిరు. మే 2023లో రూ.1213.36 కోట్లు నమోదు చేసింది. గత ఏడాది మే, 2022లో 1065.15 కోట్లు నమోదు చేసింది. జోన్ యొక్క మొత్తం సరుకు రవాణా లోడింగ్‌లో బొగ్గు 7శాతం వృద్ధిని నమోదు చేస్తూ 6.484 ఎంటిల లోడింగ్‌ను అందించడం ద్వారా వృద్ధిని కొనసాగించింది. దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణాలో దోహదపడిన ఇతర ముఖ్యమైన వస్తువులు : సిమెంట్ 3.106 ఎంటిలు, ఆహార ధాన్యాలు 0.44 ఎమ్ టీలు, ఎరువులు 0.740 ఎమ్ టిలు, ఇనుప ఖనిజం 0.363 ఎంటిలు, కంటనర్లు 0.211ఎమ్‌టిలు, జోన్ అనేక రకాల కార్యక్రమాలు, ప్రత్యేకచర్యలను అమలు చేయడం ద్వారా దాని సరుకు రవాణాను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టిని సారిస్తుంది. కొత్త ట్రాఫిక్‌ను ఆకర్షించడానికి, ఇప్పటికే ఉన్న ట్రాఫిక్‌ను నిలుపుకోవడానికి జోన్ చురకైన పద్ధతిలో కదులుతోంది. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ ఈ అత్యుత్తమ విజయానికి ఆపరేటింగ్, కమర్షియల్ టీఎంలను అభినందించారు. జోన్లలో ప్రతి నెల ఉత్తమ పనితీరు నమోదవుతున్న తీరుపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జోన్ యొక్క మొత్తం పనితీరును మెరుగుపర్చడానికి దారితీసిన అన్ని విభాగాల సిబ్బంది యొక్క అద్భుతమైన సమన్వయాన్ని జనరల్ మేనేజర్ అభినందించారు.

# శ్రీకాళహస్తి సమీపంలో రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మహబూబాబాద్ వాసులు మృతి

**శ్రీకాళహస్తిరూరల్,జూన్ 1 ప్రభాతవార్త:** గురువారం వేకువ జామున ఆ కుటుంబం ముల్లోకాల్ని ఏలే కలియుగ దైవం నిజరూపదర్శనం చేసుకున్నారు. భక్తి భావంతో తిరుమలేశుని దర్శించుకొని తలనీలాలు సమర్పించుకున్న ఆ కుటుంబం తమ స్వస్థలం అయిన మహబూబాబాద్‌లో దంతాలవారి పల్లికి బయలుదేరారు. తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి వచ్చే ఏర్పేడు సమీపంలోని మేర్లపాక మలుపు వద్ద తాము పయనిస్తున్న కారు ఎదురుగా వస్తున్న పల్లెవెలుగు బస్సును ఢీకొంది.ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో ముగ్గురు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. సంఘటన జరిగినవెంటనే ఏర్పేడు సిఐ శ్రీహరి,వారి సిబ్బంది శ్రీకాళహస్తి, తిరుపతి 108 వాహనం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు.గాయాల్లో బాధపడుతున్న వారిని మొదట శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు.

శ్రీకాళహస్తికి సుమారు 15కిలోమీటర్ల దూరంలోని శ్రీకాళహస్తి తిరుపతి రహదారి మేర్లపాక మలుపు వద్ద తమ కారు టిఎస్ 26 ఇ 7432 నెంబర్ కారులో వెంకటమ్మ, అశోక్,స్థానికాక్షరిలు ఉండగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాంబాబు డ్రైవింగ్ చేస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది. ఒకే కుటుంబానికి చెందిన వారు తమ కుటుంబసభ్యుల్లో చిన్నారి జన్మదిన సందర్భంగా తిరుమలేశుని దర్శించుకొనుటకు బయలు



దేరారు.స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న వారు తమ కారులో తిరుగుపయనమయ్యారు. ఏర్పేడు దాటిన తరువాత మేర్లపాక మలుపు వద్ద తమ ముందు వెళుతున్న వాహనాన్ని దాటుతూ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న పల్లె వెలుగు బస్సును ఢీకొంది. దాంతో కారు వెనక్కు వెళ్ళి ముళ్ళచెట్లలో పడింది. ఈప్రమాదంలో ఆశోక్ (37) వారితల్లి వెంకటమ్మ(65) బంధువు స్థానికాక్షరి (4) అక్కడికక్కడే మృతి చెందారు.కారులో పయనిస్తున్న భాను, చరిత, కారు నడుపుతున్న రాంబాబులు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ సంఘటనతో ఈ మార్గంలో రాకపోకలకు అంతరాయం కల్గింది. ఉదయం సుమారు 7గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.వారి వద్ద ఉన్న ఆధారాలతో మహబూబాబాద్‌లోని దంతాల వారి పల్లెలో బంధువులకు సమాచారం అందించారు. మృతదేహాలను ఏరియా ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి సిఐ శ్రీహరి దర్యాప్తు చేస్తున్నారు.

వార్త

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.

–శామ్యూల్ జాన్సన్

# ఫీజుల తగ్గింపు 'మాట'ల్లోనేనా?


ఆశ అత్యాశగా మారితే అక్రమాలకు, అవకతవకలకు, అవినీతికి అడ్డూఅదుపు ఉండదంటారు. అత్యాశకాస్త దురాశగారూపాంతరం చెందితే ఎలాంటి ప్రమాదకర దుష్పరిణామాలు దాపురిస్తాయో వేరే చెప్పక్కర్లేదు. దురదృష్టం కొద్దీ ఆ పరిస్థితి విద్యావిధానంలో చోటుచేసుకుంటుంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ విద్యా వ్యాపారం విస్తరించిపోతున్నది. ముఖ్యంగా రాత్రికిరాత్రే కోట్లు సంపాదించి తెల్లవారే సరికి కుబేరులు అవుతారనే ఆరాటపడే కొందరు దురాశపరులు మొత్తం విద్యావ్యవస్థ ప్రమాణాలను అడుగంటిస్తున్నారేమోననిపిస్తున్నది. అధ్యయనంతో విజ్ఞానాన్ని ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచి సమాజ అభ్యున్నతికి ఉపయోగపడేలా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉండాల్సిన విద్యావిధానాన్ని వ్యాపార వస్తువుగా మార్చేశారు. ప్రభుత్వరంగంలో పడిపోతున్న విద్యాప్రమాణాలను ఆసరాగా తీసుకొని కొన్ని ప్రైవేట్ సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటున్నారు. ఈ విద్యాసంవత్సరం ఆరంభం కానునడడంతో తల్లిదండ్రులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ సంస్థలు అడిగిన ఫీజులు చెల్లించాల్సి వస్తున్నది. అవునన్నా, కాదన్నా ఏ అవకాశం లేక ఆర్థిక స్తోమత లేనివారే మరో గత్యంతరం లేక సర్కారు బడులకు పంపుతున్నారు. ప్రభుత్వంలో ఉండేకొందరు పెద్దలు, మరికొందరు అధికారులు ఒక వ్యూహం ప్రకారం ప్రభుత్వరంగంలో విద్యాప్రమాణాలను దిగజార్చుతున్నారేమోననిపిస్తున్నది. దీనిని అవకాశంగా తీసుకొని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఇక ఇంటర్మీడియేట్ విద్యపరిస్థితి అయోమయంగా ఉంది. ఇంటర్మీడియేట్ కోర్సు అనేది ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు పడే కీలక దశ ఇదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తల తాకట్టుపెట్టి వేలాది రూపాయల డబ్బు వెచ్చిస్తుంటారు. విద్యార్థులు కూడా ఇల్లు,ఒల్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఆ రెండేళ్లు అహర్నిశలు కష్టపడి శక్తికి మించిన శ్రమ చేస్తారు. ఈ చదువుల కోసం ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఇంటర్మీడియేట్ బోర్డు ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఇంటర్మీడియేట్ మొదటిసంవత్సరం అడ్మిషన్లకోసం ఈ నెల 12న ఇంటర్‌బోర్డు షెడ్యూల్ జారీ చేసింది. పదిహేను నుంచి అడ్మిషన్లు ప్రారంభించుకోవడానికి అనుమతించింది. జూన్ 30వరకు అడ్మిషన్లు కొనసాగుతాయని షెడ్యూల్డ్‌లో ఇంటర్‌బోర్డు స్పష్టం చేసింది. కానీ మే నెలాఖరువరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వేసవి సెలవులు కొనసాగుతాయి. దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు జరగడం లేదు. కానీ ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో గత పదిహేనో తేదీ నుండే అడ్మిషన్ల జోరు అందుకున్నది. ఇలాంటి చర్యలు ప్రైవేట్ విద్యను ప్రోత్సహించే విధంగా ఉన్నాయనే విమర్శలను తోసిపుచ్చలేం. ఇక ఫీజుల విషయంలో నియంత్రణే లేదని చెప్పొచ్చు. చట్టాలు లేవనికాదు. ఉన్న చట్టాలను అమలు చేయకపోవడం దురదృష్టకరం. అధిక ఫీజుల విషయంలో 1983లోనే చర్యలు తీసుకోవాలని పావులు కదపడం ఆరంభించారు. అప్పట్లోనే కొన్ని నిబంధనలను విధించారు. క్యాపిటేషన్ పేరుతో వసూలు చేస్తున్న కొన్ని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడం ఆరంభించారు. ఆ కార్యక్రమం త్రికరణశుద్ధిగా జరగలేదు. ఆ తర్వాత 1994లో ఏకంగా ఒక జీవో జారీ చేసింది. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రైవేట్ యాజమాన్యాలపై ఉక్కుపాదం తప్పదన్నట్లుగా హెచ్చరికలు జారీచేశారు. అవన్నీ ఉత్తరకుమార ప్రగల్భాలని తేలిపోయింది. ఆ తర్వాత రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది మంది సభ్యులతో కమిటీ వేశారు. ఆ కమిటీ సమగ్ర అధ్యయనం తర్వాత ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పిం చింది. ఆయా స్కూళ్లు కల్పిస్తున్న సౌకర్యాల ప్రకారం ఎ,బి,సి, అంటూ మూడు కేటగిరిలుగా పాఠశాలలను విభజించారు. దీని ప్రకారం ఏయే స్కూళ్లు ఎంతెంత ఫీజు వసూలు చేయాలో సూచిస్తూ నివేదికలో పేర్కొన్నా రు. కానీ అవి కూడా అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత కూడా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తున్నా అవేమీ పట్టించుకున్న దాఖలాలు కన్పించలేదు. మంత్రులు మాట్లాడు తూనే ఉన్నారు. హెచ్చరికలు చేస్తూనేఉన్నారు. అధిక ఫీజుల వసూళ్లు ఏ మాత్రం ఆగడంలేదు. వారు ఎందుకు అలా మాట్లాడుతున్నారో తమకు తెలుసు, వారికీ తెలుసు అన్నట్లుగా కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే ఏ ఒక సంస్థ నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొత్త చట్టాలు తీసుకువస్తాం, కఠిన చర్యలు తీసుకుంటాం అనే హెచ్చరికలు భయపడే రోజులుపోయాయి. ఒకవేళ కొత్త చట్టాలు తెచ్చినా,వాటి నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసుకోలేని అమాయ కులుకారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను వాడుకునేందుకు మార్గాలను అన్వేషించక మానరు. వారికి మార్గాలు చూపించేవారు కొందరు ప్రభుత్వంలోనే ఉంటారు. ఇప్పుడు కావాల్సింది కమిటీలు, చట్టాలు, హెచ్చరికలు, ప్రకటనలు కాదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు ఏయే ప్రైవేట్ యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయో తెలియంది కాదు. తెలుసుకోవడం కూడా పెద్దకష్టం కాదు. అలాంటి వారిపై త్రికరణశుద్ధిగా చర్యలు తీసుకోగలిగితే ఈ విద్యావ్యాపారానికి కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించగలరు.

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ హ్యారిసన్

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనెడీ

# మారుతున్న రాజకీయ సమీకరణాలు

*తెలంగాణ శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం కూడా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో మరోకసారి గెలిచి దేశ రాజకీయాలలో ప్రభావంతమైన పార్టీగా ఎదగాలని బిఆర్ఎస్ భావిస్తుంది. దక్షిణాదిలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకను కోల్పోయిన బిజెపి తెలంగాణలో గెలిచి దక్షిణాదిలో విస్తరించాలని భావిస్తుంటే తెలంగాణలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గెలిచిన పార్టీకి దేశంలో రాజకీయంగా సానుకూలత ఏర్పడుతుందనటంలో సందేహం లేదు.*



డాక్టర్ తిరునాహరి శేషు

మరొక ఐదు నెలల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు మూడోసారి జరగబోతున్న ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్‌పై సునాయాసంగా విజయం సాధించి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ఈసారి జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి నుండి బలమైన రాజకీయ సవాల్‌నీ ఎదుర్కొనే వాతావరణం కనిపిస్తుంది. 2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో 88 శాసనసభ స్థానాలలో గెలిచి తిరుగులేని విజయాన్ని సాధించిన బి.ఆర్.ఎస్‌కి ఈసారి జరగబోయే శాసనసభ ఎన్నికలలో ఆస్థాయి విజయం దక్కే అవకాశాలు లేవనే మాట ఆ పార్టీ నాయకుల నుండే వెలువడడం విశేషం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి 9 వసంతాలు పూర్తి చేసుకొని 10 వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ ఈ తొమ్మిది సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని బిఆర్ఎస్ నమ్మకంతో ఉంటే ప్రభుత్వ ప్రజావ్యతిరేకత విధానాలే బిఆర్ఎస్‌ని ఓడించి అధికారాన్ని కట్టబెడతాయని కాంగ్రెస్, బిజెపిలు భావిస్తున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయాన్ని ఒక్కసారిగా మార్చివేసిందనే చెప్పాలి. గత రెండు శాసనసభ ఎన్నికలలో అధికారం కోసం ముఖాముఖి తలపడిన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపి నాలుగు లోక్‌సభస్థానాలు గెలవడం తన ఓటు బ్యాంకుని గణనీయంగా పెంచుకోవడం, జిహెచ్ఎంసి కార్పొరేషన్ ఎన్నికలలో అనుకూల ఫలితాలు దుబ్బాక హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికలలో గెలుపుతో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కూడా మూడోపక్షంగా తెరమీదకు వచ్చి బిఆర్ఎస్‌ని బలంగా ఢీకొడుతున్న తరుణంలో కర్ణాటక ఎన్నికల ఫలితాలు నిస్తేజంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోయటమే కాదు క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్‌ని ఎదుర్కోవడానికి సానుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. అంతేకాకుండా వివిధ జిల్లాల్లో వ్యక్తిగత ప్రతిష్ట కలిగి గెలుపోటములను ప్రభావితం చేసే నాయకులు ముఖ్యంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జుపల్లి కృష్ణారావు లాంటి ముఖ్యమైన నేతలు బిజెపిని కాదని కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకోవడం కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యంగా రాహుల్‌గాంధీ ప్రియాంక గాంధీ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను స్వయంగా పర్యవేక్షించడం కాంగ్రెస్‌కి రోజురోజుకి బలం పెరగడమేకాదు ప్రజలలో కూడా తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌పై అనుకూలత పెరిగింది. కర్ణాటక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ సానుకూలత కాంగ్రెస్ వైపుకి మళ్లుతున్న ఛాయలు కనపడుతున్నాయి. కాంగ్రెస్ ఓటు బ్యాంకు దరిదాపు 35 శాతానికి పెరిగినట్టుగా కనపడుతుంది. కాంగ్రెస్ మరొక మూడు నాలుగు శాతం ఓటు బ్యాంకుని పెంచుకోగలిగితే గెలుపుపై కాంగ్రెస్‌కి ఆశలు చిగురిస్తాయి. తెలంగాణలో బలమైన పార్టీగా ఎదిగి 2023 శాసనసభ ఎన్నికలలో గెలవాలనే బిజెపి ఆశలను కాంగ్రెస్ దెబ్బతీయబోతుందనే చెప్పాలి. బెంగాల్ తరహాలోనే ఇతరపార్టీలలోని బలమైన నాయకులను పార్టీలోకి చేర్చుకొని




బలపడాలనే వ్యూహాన్ని బిజెపి సమర్థవంతంగా అమలు చేయలేకపోగా కొత్తగా పార్టీలోకి చేరిన వాళ్లని ఎలా కాపాడుకోవాలనే ఆత్మరక్షణలో భారతీయ జనతాపార్టీ పడిపోయింది. ఇక్కడేకాంగ్రెస్ తన రాజకీయ వ్యూహానికి పదునుపెట్టింది. గతంలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరిన బలమైన నాయకులను కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలని విజ్ఞప్తి చేయడమే కాదు వారు రావడానికి సిద్ధంగా ఉన్నారనే సంకేతాలు పంపడం ద్వారా ఒక విధంగా కాంగ్రెస్, బిజెపిపై పైచేయి సాధించిందనే చెప్పాలి. బిజెపి, బిఆర్ఎస్‌లోని అసంతృప్త నేతలు తమ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పన్నిన రాజకీయ వ్యూహం కాంగ్రెస్‌కి కలిసి వచ్చే అవకాశం లేకపోలేదు. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో లింగాయత్ ఒక్కలింగలు ఓబిసిలు దళితులు మైనార్టీలు కాంగ్రెస్‌వైపు మొగ్గ చూపడం వలన కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించగలిగింది. కానీ తెలంగాణలో సామాజిక సమీకరణాలు ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలంగా లేవు. గతంలో అధికార పక్షానికి అనుకూలంగా ఉన్నా ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. కొన్ని సామాజిక వర్గాల ఓట్లలో చీలికవచ్చే అవకాశం ఉండటం ముఖ్యంగా మైనార్టీల ఓట్లు ఈసారి జాతీయ ప్రయోజనాల దృష్ట్యాఎక్కువగాకాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. బిసిల ఓట్లను ప్రసన్నం చేసుకునే పార్టీకి విజయ అవకాశాలు మెరుగుపడే అవకాశం లేకపోలేదు. అందుకే రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీల ఓట్లపై కన్నేసి బిసి డిక్లరేషన్లను ప్రకటిస్తున్నాయి. రెడ్డి దళిత మైనార్టీ ఓట్లతోపాటు మెజారిటీ బిసి కులాల ఓట్లను పొందగలిగితే కాంగ్రెస్ తన విజయ అవకాశాలను మెరుగుపరుచుకోగలుగుతుంది. రెండు పర్యాయాలు ఒకే ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన సహజంగా ప్రభుత్వంపై ఏర్పడే ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎదుర్కోవాల్సి రావటమే కాదు గతంతో పోలిస్తే ప్రతిపక్షాలు బలం కూడా పెరిగింది. కాబట్టి మూడోసారి గెలిచి అధికారంలోకి రావడం అధికార పక్షానికి అంత తేలికైన విషయం కాదు. ధరలు పెరగడం నిరుద్యోగం, దళిత బంధు లాంటి పథకంలో అవినీతి డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు, నిరుద్యోగ భృతి విషయంలో ప్రభుత్వం మాట తప్పటం రైతులకు గిట్టుబాటు ధర దొరకకపోవడం కల్లాల్లో పండిన వడ్లను సకాలంలో కొనే నాథుడు లేకపోవడం పరీక్షా పత్రాల లీకు అవినీతి లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు, ధరణి సమస్యలు ఎమ్మెల్యేలపై వస్తున్న అవినీతి ఆరోపణలు ప్రభుత్వ విజయవకాశాలను దెబ్బతీసే అవకాశం లేకపోలేదు. ప్రజలలో అసంతృప్తిని కనిపెట్టిన ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు మొదలుపెట్టింది. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం గ్రామపంచాయతీలకు పెండింగ్ నిధులను విడుదల చేయడం కులవృత్తిదారులకు లక్ష రూపాయలు లాంటి పథకాలు తీసుకొచ్చి వివిధ వర్గాలను సంతృప్తిపరచాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. కానీ ఈ ప్రయత్నాలు ఎంతవరకు సఫలీకృతం అవుతాయి అనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే. తెలంగాణ శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం కూడా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో మరొకసారి గెలిచి దేశ రాజకీయాలలో ప్రభావంతమైన పార్టీగా ఎదగాలని బిఆర్ఎస్ భావిస్తుంది. దక్షిణాదిలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకను కోల్పోయిన బిజెపి తెలంగాణలో గెలిచి దక్షిణాదిలో విస్తరించాలని భావిస్తుంటే తెలంగాణలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గెలిచిన పార్టీకి దేశంలో రాజకీయంగా సానుకూలత ఏర్పడుతుందనటంలో సందేహం లేదు. ●

# ప్రజావాక్కు



## చర్చల సంస్కృతిని పునఃప్రతిష్ఠించాలి

పలు వివాదాల నడుమ ఒక చారిత్రక ఘట్టం పూర్తయింది. పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధాని ఉత్సవ వాతావరణంలోఆవిష్కరించారు. రానురానూ పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చల మాట అటుంచి అసలు చర్చలే తగ్గిపోతున్నాయి. తొలి సభకు నేడు నడుస్తున్న 17వలోక్‌సభకు చర్చాకాలం సగానికి కన్నా తక్కువ రోజులకు పడిపోయింది. బహుశా ప్రస్తుత సభ కనిష్టకాలం చర్చలుజరిగిన సభగా గుర్తింపునకు నోచుకోవచ్చు. ముఖ్య మైన ఆర్థిక బిల్లులు, ప్రాముఖ్యత కలిగినవి కూడా నిమిషాల్లో పాస్అవుతున్నాయి. అధికార ప్రతిపక్షాలు తమ మాటే నెగ్గాలన్నధోరణికి కట్టుబడి, పట్టువిడుపులు ప్రదర్శించ డంలేదు. సెషన్స్ తుడిచిపెట్టుకుపోవడం మామూలైంది. లోతుగా పరిశీలించాల్సిన బిల్లుల్ని స్టాండింగ్ కమిటీలకు పంపే ఆచారం దూరమవుతుంది. వైరిపక్షాలు భిన్నకోణంలో ఒక సమస్యను పరిష్కారాన్ని చూసి చివరకు ఒక ఉత్తమమైన నిర్ణయానికి రావడం చర్చల ముఖ్య ఉద్దేశ్యం.

-డా.డి.వి.జి.శంకరావు, పార్వతీపురం

## సమస్యను పరిష్కరించండి

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కుర్చీ వివాదం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం రోజురోజుకు ముదిరి కొలిక్కి రాకపోవడం గమనార్హం. వీసీ నియమించిన వ్యక్తిని ఈసీ ఒప్పుకోకపోవడం, ఈసీ నియమించిన రిజిస్ట్రార్‌ను వీసీ సమ్మతించకపోవడం అధికార పెత్తనం తలపిస్తోంది. రెండేళ్లుగా ఇలా జరుగుతూ రెండు సంవత్సరాల్లో తొమ్మిది సార్లురిజిస్ట్రార్లు మారడమే దీనికి నిదర్శనం. ఆర్డర్ కాపి చూపించాలని దళితుడికి అవమానం జరిగిందని, విధులకు ఆటంకం కలిగిందని విమర్శలు చేసుకోవడం శోచనీయం. అదేవిధంగా ప్రభుత్వ హెచ్చరికలు బేఖాతరు చేసి రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేయడం రాజకీయమైంది.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రిజిల్లా

## పార్లమెంటు భవనం ఎందుకు?

పార్లమెంటు భవనం అంటే ప్రజాసమస్యలు చర్చించి వాటికి పరిష్కార మార్గాలు వెతికే వేదిక. అయితే పాత పార్లమెంటు భవనంలో అలా ఎప్పుడు జరగలేదు. పార్లమెంటు సమావేశాలు జరిగినప్పుడల్లా అధికారప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు అడ్డుకుంటూ, కొట్టుకుంటూ దాన్నో రణరంగంగా మారుస్తుంటే వారిసమావేశాల ఉద్దేశ్యం ఏ ఒక్కసారి నెరవేరేదికాదు. ముందుముందు సమావేశాలు ఎలా జరుగుతాయో .

-మిథునం, హైదరాబాద్

## పునర్విభజన చట్టంలో లొసుగులు

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా సమస్యలునానాటికీ జఠిలమవుతూనే ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371ప్రకారం పార్లమెంట్ ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం ఈ యేడాది జూన్2తో తొమ్మిదేళ్లుపూర్తయి, పదోసంవత్సరంలోకి అడుగు పెడుతోంది. విభజన ప్రక్రియపూర్తయి పదేళ్లు కావస్తున్నా,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు హక్కుల భంగం, ఆర్థిక నష్టమే మిగిలింది. గతంలో కొన్ని సందర్భాల్లో రెండు రాష్ట్రాలు సఖ్యతతో ముందడుగు వేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం సహకరించని కారణంగా చట్టంలోని అనేక అంశాలు అపరిష్కృతంగానే మిగిలాయి. ఈ చట్టంలో అత్యంత కీలకమైన 9వ,10వ షెడ్యూల్ లో పేర్కొన్న సంస్థలు ఇంకా యుద్ధవాతావరణంలోనే కొనసాగుతున్నాయి. కొన్ని సంస్థల్లో ఉద్యోగులు, చరాస్తుల విభజన జరిగినప్పటికీ ఆర్థిక లావాదేవీల లెక్క తేలలేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికి అందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజ్‌ల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్లు కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలో ఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమమధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. అంతేకాకుండా మితిమీరిన క్రికెట్ ఆడడం వలన క్రీడాకారులు ఫిట్నెస్ కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. బెట్టింగ్ మత్తులో పడుతున్న యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.

-రత్నాల ప్రకాశరావు, విశాఖపట్నం

## ప్రభుత్వం ఆదుకోవాలి


దేశంలో సినిమా వ్యాపార వాణిజ్య సముదాయాలు మూతపడకుండా ప్రభుత్వం ఆదుకోవాలి. గత మూడు సంవత్సరాలుగా సినిమా పరిశ్రమ నష్టాలకు గురవుతుంది. సినిమా థియేటర్లకు ప్రేక్షకుల కరవుకావడం వల్ల థియేటర్‌లు మూతపడుతున్నాయి. ఈ మధ్య హైదరాబాద్‌లో పివిఆర్ సినిమా వాణిజ్య సముదాయం మూతపడింది. అలాగే మరికొన్ని మూతపడే అవకాశం ఉంది. టిక్కెట్ రేట్‌లు పెరగడం, ఒటిటిలలో త్వరగా రిలీజ్ కావడం కరోనా కారణంగా ఈ పరిస్థితి వస్తుంది.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

# ఎన్నికలంటే ఉచితాలు ప్రకటించడమేనా?

**రావుశ్రీ**

గత దశాబ్దకాలంగా పార్లమెంటు, శాసనసభల ఎన్నికలంటే జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు కేవలం ఉచితాలు, సంక్షేమ పథకాలతోనే ఎన్నికల్లో నిలబడటం, అధికారాన్ని కైవసం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇదేనా స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన స్వయం ప్రతిపత్తి కలిగిన దేశంగా, ప్రతీ ఒక్కరూ ఆత్మాభిమానంతో తలెత్తుకుని నిలబడే భారతదేశమా అని మేధోమథనం చేసే పరిస్థితి నెలకొంది. దేశంలో పేదరికం నిర్మూలనకు, మహిళా అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేయడం మంచిదే కానీ కేవలం అధికారం చేపట్టడానికి అపరిమితమైన ఉచితాలు సంక్షేమ పథకాల పేరుతో కేంద్రంతోపాటు దాదాపు అన్ని రాష్ట్రాలు పీకల్లోతు అప్పులో కూరుకుపోతున్నాయి. ఒక పార్టీకి మించి మరొకటి ఇబ్బడిముబ్బడిగా ఉచితాలు తమ తమ రాజకీయ మేనిఫెస్టోలో పొందుపరుస్తూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ గద్దెనెక్కుతున్నారు. ఈ రకమైన పాలన ఆత్మనిర్భర్ భారత్‌కు ఊతం ఇస్తుందా అనే ఆలోచన చేయాలి. దేశ ప్రజలు తమ కాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితి కల్పించడానికి ముఖ్యంగా విద్య,వైద్యం అదించేందుకు పార్టీలు తమ మేనిఫెస్టోను సిద్ధం చేసుకోవాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. కనీస అవసరాలైన కూడు, గూడు, నివాసం అందించే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. అధిక ధరలకు కళ్లెం వేయాలి. అధిక ధరల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన ఉపాధి లేక పెరిగిన ధరలకు కొనుగోలు చేయలేక సామాన్య, బడుగు వర్గాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బీదాబిక్కి జనం పెరిగిన తట్టుకోలేక కొన్నిసార్లు పస్తులుండాల్సి వస్తుంది. పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి. పెరుగుతున్న కాలుష్యాలను అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. కాలుష్యాల వల్ల నగరాలను వదిలేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కనుక ముందుగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. అవినీతిరహిత దేశంగా భారత్‌ను నిర్మించాలి. అవినీతి అధికారులపై చర్యలు చేపట్టాలి. అవినీతిని దేశం నుంచి పారద్రోలేందుకు అవసరమైన అన్ని



చట్టాలు చేయాలి. కేవలం చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు అవి అమలు అయ్యేవిధంగా చర్యలుచేపట్టాలి. రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి చేయాలి. ముఖ్యంగా పారిశ్రామిక రంగాలు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలి. ఉత్పత్తి పెంచుట ద్వారానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని గ్రహించాలి. ఎగుమతులు పెరగడం ద్వారా విదేశీ మారకద్రవ్యనిల్వలు పెరుగుతాయి అనిగ్రహించాలి. రెన్యువబుల్ ఎనర్జీవాడకం పెంచాలి. తద్వారా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ జరుగుతుందని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా 2024లో త్వరలో జరిగే వివిధ రాష్ట్రాల శాసనసభల ఎన్నికల సందర్భంగా దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ నిర్మూలనకు, అధిక ధరలు తగ్గించే మార్గాలు ప్రధాన అజెండాగా వివిధ రాజకీయ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించుకోవాలి. భవిష్యత్తులో 500 ట్రిలియన్ డాలర్ల అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలబడాలంటే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి కృషి చేయాలి. కుల,మత ప్రాంతీయ భాషా లింగ ఆధారంగా ప్రజల మధ్యచిచ్చుపెట్టే సంస్కృతికి స్వస్తిపలకాలి. దేశవ్యాప్తంగా ప్రజల వాస్తవపరిస్థితిని మార్చేవిధంగా ప్రణాళికలు ప్రకటించాలి. పేదరికం, అవిద్య, అనారోగ్యం, అవినీతి వంటి రుగ్మతలపై ఎన్నికల సమర శంఖారావం పూరించాలి. చరిత్ర పాఠాలను తొలగించుట ద్వారా, పేర్లుమార్పు చేయడం ద్వారా దేశ భవిష్యత్తు మారదు అని గ్రహించాలి. ప్రభుత్వరంగ సంస్థలను పరిశ్రమలను కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం మానుకోవాలి. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలి. ఈ 21వ శతాబ్దంలో ఆధునీకరణ సమాజంలో మనదేశ ప్రజలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే వారిగా తీర్చిదిద్దాలి. మూఢనమ్మకాలు, అశాస్త్రీయ ఆలోచనలవైపు పయనించేటట్లు చేయరాదు. ముఖ్యంగా యువత, ఓటర్ల విజ్ఞతతో రాబోయే ఎన్నికల్లో తమ భవిష్యత్‌కు భరోసా కల్పించే పార్టీలకు అండగా నిలవాలి. తాత్కాలిక ఉపశమనాలు, ఉద్రేకాలకు లోనుకాకుండా, తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దే వారిని అక్కున చేర్చుకోవాలి. దేశ సంపద కొంతమంది పెట్టుబడిదారుల చేతిలో పెట్టే సంస్కృతికి స్వస్తి చెప్పే పార్టీలవైపు చూడాలి. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక లోకానికి యువత, మహిళల అభ్యున్నతికి పాటుపడే రాజకీయ పార్టీలవైపు ఓటర్ల దృష్టి సారించి వారి భవిష్యత్తు కోసం పయనించాలి. ●

# దశాబ్ది తెలంగాణ సంబురాలు

**మిద్దె సురేష్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని జూన్ 2న దశాబ్దిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అవతరణ దినోత్సవం సంబురాలు 21 రోజుల పాటు రోజుకు ఒక ప్రత్యేకతతో కార్యక్రమాలు చేయనుంది రాష్ట్ర ప్రభుత్వం. దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు 105 కోట్లు కేటాయించి ఆ ఉత్సవ వేడుకలలో అందరిని భాగస్వామ్యం చేయాలని నిర్ణయించింది. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయం ఉట్టిపడేలా సంబురాలు ఘనంగా నిర్వహించాలని ప్రణాళిక తయారు చేసింది. ఆనాడు తెలంగాణ ప్రాంతం ఆంధ్ర పాలనలో రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వెనుకబడింది. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ద్వారానే సాధ్యం అవుతుందని భావించి తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ముందుకు వెళ్లి, పోరాట అమరులత్యాగ ఫలితంగా రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యమ ఆశయాలను అమలు చేస్తూ వ్యవసాయానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, అతి తక్కువ కాలంలో నిర్మించిన భారీ ప్రాజెక్టు కాళేశ్వరం ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తున్న ఘనత కెసిఆర్‌ది. మిషన్ కాకతీయతో ప్రతిచెరువు, కుంట పునర్నిర్మాణం చేసి నిండు జలకళల కనబడుతూ ఒకప్పుడు నెర్రలు వారిన భూమిని నేడు కృష్ణా,గోదావరి జలాలతో తడుపుతున్నారు. రైతులు యేడాదికి రెండు పంటలు పండిస్తూ రాజులా జీవిస్తున్నారు. రైతులకు ఉచిత 24 గంటల కరెంట్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. రైతులకు ఉచిత ఎరువులు వ్యవసాయ సామాగ్రిలకు రాయితీలు కల్పిస్తుంది. రైతులు పండించిన పంట దాచుకోవడానికి గోదాములు, గిడ్డంగులు, రైతులు సమావేశాలు నిర్వహించుకోవడానికి రైతు వేదికలు ఏర్పాటు చేసింది. రైతుబంధు, రైతు బీమాతో రైతుకు అండగా నిలబడుతుంది తెలంగాణ సర్కారు. రైతును రాజు చేయాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు క్షేమం గురించి ఆలోచిస్తూ రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను తీసుకువచ్చినప్పుడు రైతులకు మద్దతుగా నిలబడి కేంద్రంతో పోరాడాడు కెసిఆర్. గత పాలనలో రైతుల ఆత్మహత్యలు ఎటు చూసినా బీటలు వారిన నేలతో ఎడారిలా కనబడేది. అప్పటి గొర్లకాపరులు మేపు కోసం పక్క రాష్ట్రాలకు తీసుకువెళ్లిన చరిత్ర ఉంది. అటువంటి పరిస్థితుల నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల కూలీలు తెలంగాణకు ఉపాధికై వలస వస్తున్నారు. ఒక్కప్పటి కరవుజిల్లా పాలమూరు నేడు పచ్చని మాగనితో కళకళలాడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటికి చుట్టాలు వస్తున్నారు అంటే భయమేసేది.




ఎందుకంటే తాగడానికి నీరు కరవు మైళ్లదూరం నడుచుకుంటు మహిళలు తెచ్చుకునేవారు. ఆ రోజులుపోయి నేడు ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిది. మన పరిపాలన మనకే అని మన ప్రాంత నిధులు సంక్షేమ పథకాల రూపంలో ప్రతిఒక్కరికి చేరాలని భావించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నేడు అన్ని కులాల వారికి చేయూత అందిస్తూ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ ఛైర్మన్‌లను నియమించి, వివిధ కులాల వారికి కార్పొరేషన్, ఫెడరేషన్‌ల ద్వారా రుణాలు మంజూరు చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారు కెసిఆర్. వివిధ మతాల వారిని ఆదరిస్తూ క్రిస్మస్, రంజాన్, బతుకమ్మలకు దుస్తులు పంపిణీ చేస్తూ బోనాలకు నిధులు మంజూరు చేస్తూ అన్ని మతాలను భిన్నత్వంలో ఏకత్వంగా సర్వమతాలను సమానంగా పరిపాలిస్తున్నారు. అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో తెలంగాణలో జీవిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైన పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. అంటే పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ ముఖ్యచొరవ అని చెప్పవచ్చు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక లాభం చేకూరుతుంది. స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తెలంగాణ ప్రాంతంలో వాతావరణ, విస్తీర్ణ పరంగా అనుకూలంగా శాంతియుత వాతావరణం ఉంది. కంపెనీ ఏర్పాటుకు కావాల్సిన పూర్తి అనుమతులను నిర్ణీత సమయంలో ఇస్తుంది తెలంగాణ ప్రభుత్వం. నియామకాల విషయంలో ప్రభుత్వం యుత ఆదర్శంగా జీవించాలంటే చిన్ననాటి నుండే విద్యాబుద్ధులు తప్పనిసరి అనిభావించి గురుకులాలు, మండల్ పాఠశాలలు, ప్రభుత్వబడులలో సకలవసతులు కల్పించి వారికి కార్పొరేట్ బడులకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తుంది తెలంగాణ సర్కార్. శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, డిగ్రీలను పునర్‌నిర్మాణం చేసింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత చదువును అందిస్తుంది. ఆంధ్రపాలనలో అభివృద్ధికి నోచుకోని యూనివర్సిటీలను బలోపేతం చేసి నూతన హంగులతో తీర్చిదిద్దింది రాష్ట్ర ప్రభుత్వం. ఇతర చదువుల కోసం బయటి దేశాలకు వెళ్లే వారికి ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది. తెలంగాణ ప్రాంత ఇంజినీరింగ్ విద్యార్థులకు టీహబ్ ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కూడా యువత ఆర్థికంగా ఎదిగినప్పుడే వారి కుటుంబాలు బాగుంటాయనిభావించి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తుంది. కెసిఆర్ పాలనలో సకల జీవరాసులు మనుగడ సాగిస్తున్నాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం హరితహారం దీంతో అటవీ ఉత్పత్తులు పెరగడంతోపాటు వాతావరణ సమతుల్యత ఏర్పడింది. సరైన సమయంలో వర్షాలు రావడంతో భూగర్భజలాలు కూడా పెరిగాయి. నేడు గ్రామాలన్నీ సర్వసుందరంగా తీర్చిదిద్ది తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కెసిఆర్‌ది. మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని వారికి అనేక సంక్షేమపథకాలు అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ కల్పిస్తుంది. స్థానికసంస్థల ఎన్నికలలో యాభైశాతం రిజర్వేషన్ అమలు చేస్తుంది. మహిళల రక్షణ కోసం షీటీమ్స్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణ ప్రభుత్వం పుట్టిన బిడ్డదగ్గర నుండి వృద్ధులవరకు ఏదోఒకసంక్షేమ పథకం అందుతుంది. బిఆర్ఎస్ సంక్షేమం అందని ఇల్లు లేదు, అభివృద్ధిఫలాలు పొందని ఊరులేదంటే అతిశయోక్తికాదు. తెలంగాణ అమరులఆశయాలకై కెసిఆర్ ముందుకు అడుగులువేస్తున్నారు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలి

: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్, జూన్ 1, ప్రభాతవార్త**

స్వరాజ్య మైదానంలో ఎంతో అద్భుతంగా నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్



సిబ్బందితో చర్చిస్తున్న మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

దినకర్ పుండ్కర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. కారిడార్ మొత్తంలో గ్రానైట్ పుట్‌పాత్, ల్యాండ్ స్కెప్, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన విగ్రహం అన్ని భాగాలు కలిపి జాగ్రత్తగా నిర్మాణం చేయాలని ఆదేశించారు. రాత్రిపూట జరిగే పని వివరాలను తెలుసుకొని వారికి కేటాయించిన పనులను ఉదయానికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఎపీఐఐసి అధికారులు, కెపిసి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# నివాసిత ప్రాంతాల్లో కార్ఖాను తొలగించండి మహా ప్రభో

స్పందనలో భవానీపురం దర్గా ప్లాట్ల నివాసితుల గగ్గోలు

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త** భవానీపురం, దర్గా ప్లాట్లలో చిరు తిండి తయారుచేసే కార్ఖానా నుండి వస్తున్న పొగ, తయారుచేసేటపుడు కాలుతున్న నూనె నుండి వచ్చే దుర్వాసన వల్ల పలు ఇబ్బందులు పడుతున్నామని వెంటనే సదరు కార్ఖానాపై చర్యలు తీసుకోమని కోరుతూ భవానీపురం దర్గా ప్లాట్లలో నివసించే 12 మంది కార్పొరేషన్ నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ఈ నెల 1వ తేదీన ఫిర్యాదు చేసారు. గతంలో పలు మార్లు సంబంధిత అధికారుల కు ఫిర్యాదు చేసినప్పటి కి ఫలితం లేకపోవడంతో స్పందన ను ఆశ్రయించారు. ఆ పొగ వల్ల పసిపిల్ల లు, వృద్ధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నా



రని, నివాసితులు పలు ఇబ్బందులు పడుతున్నారని తగిన చర్యలు తీసుకోమని పిటీషన్‌లో పేర్కొన్నారు. అయితే గత కొంత కాలం నుండి స్పందనలో ఫిర్యాదులకు స్పందన కరువైందనే వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో నివాసితులకు ఇబ్బంది కల్గిస్తున్న ఇటువంటి కార్ఖానాలు విజయవాడ నగరం లోని కృష్ణలంక, రాణీగారితోటతో పాటు పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారనే విషయం వెలుగులోకి వచ్చింది. అయితే వాటిపై సంబంధిత అధికారులు చూసీ చూడకుండా ఉదాసీన వైఖరి అవలంభిస్తుండటంతో కార్ఖానాలు ఇష్టారాజ్యంగా నడుస్తూ ప్రజారోగ్యానికి చిల్లులు పెడుతున్నాయే వాదన సర్వత్రా వినిపిస్తోంది. అయితే ప్రస్తుతం స్పందనలో స్వీకరించిన అర్జీపైనైనా మున్సిపల్ కమీషనర్ ఏం చర్యలు కార్ఖానాలపై తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి?

# అన్నదాతకు అండగా వైకాపా

- ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావు వెల్లడి

**ఎ కొండూరు, జూన్ 1, ప్రభాతవార్త :**

సిఎం జగనన్న రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కర్నూలు జిల్లా పత్తికొండలో బటన్ నొక్కి రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) హర్షం ప్రకటించారు. ఎపి రా ష్ట్రంలో 52.31 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.3923.22 కోట్ల విడుదల చేసి ఆదుకోవటం, అలాగేమరో 51వేల మందికి రూ.53.62 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయడం రైతుపక్షపాతి సిఎం జగనన్న అని పేర్కొన్నారు. నాలుగేళ్లవ్యవధిలో రైతన్నలకు వివిధ పథకాల ద్వారా రూ.1,61,236.72 కోట్లు సిఎం జగనన్న చేయూత నిచ్చారని ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) వైస్ ఎంపిపి గుంటక శివారెడ్డి, సిద్దం పద్మ, జడ్పీటిసి మెంబర్ బి.గనియానాయక్, చిమట రామకృష్ణ (రేజా) నియోజకవర్గ గృహసారథులు కన్వీనర్ దాసరి సతీష్, ఎంపిటిసి మెంబర్, మాజీ సర్పంచ్ కోట పుల్లారావు, ఈ సందర్భంగా సిఎం జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎన్ఎస్‌పి థర్డ్ జోన్ మైలవరం నూజివీడు బ్రాంచ్ కెనాల్స్‌కు సాగర్ నీరు విడుదల చేయాలి

**ఎ కొండూరు, జూన్ 1, ప్రభాతవార్త :**

నాగార్జునసాగర్ థర్డ్ జోన్ మైలవరం నూజివీడు బ్రాంచ్ కెనాల్స్‌కు సాగర్ నీరు విడుదల చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు ఎ కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాలకు చెందిన ప్రజలు, రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ



తిరువూరు మెట్ట నియోజకవర్గంలో ఈ ఎండాకాలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి, బావుల్లో, చెరువుల్లో నీరు లేకపోవడంతో ప్రజలకు, పశువులకు తాగు నీటికొరత ఏర్పడింది. ఈ నాలుగు మండలాల్లోని చెరువుల్లో ప్రస్తుతం చుక్కనీరు లేకపోవడంతో పశువులు నీటి కోసం అల్లాడిపోతున్నాయి. ఈ ఏడాది ఈ మెట్ట ప్రాంతంలో రబీసీజన్‌లో సాగర్ నీరు లేకపోవడంతో దాళ్వావరి సాగు లేక పశువులకు పశుగ్రాసం కొరత ఏర్పడింది. అలాగే అనేక చోట్ల రక్షిత పథకాలు డైరెక్ట్ పంపింగ్ స్కీమ్‌లకు చెందిన విద్యుత్ మోటార్లకు భూగర్భజలాలు అడుగంటి పోవడంతో నీరు సరిగా రావడం లేదు. ఒక్క పక్క తెలంగాణ ప్రభుత్వం ఈ బ్రాంచ్ కెనాల్‌కు రైతులకు అవసరం లేని సమయంలో సాగర్ డ్యామ్ నిండి వృధాగా పోయే నీటిని విడుదల చేసి ప్రస్తుతం ఈ వేసవిలో చెరువులకు ప్రస్తుతం ఈ వేసవిలో చెరువులకు నీరు విడుదలయ్యే టిఎస్ ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదని రైతులు ఆరోపించారు. ఇకనైనా ఈ మైలవరం, నూజివీడు బ్రాంచ్ కెనాల్స్‌కు వెంటనే సాగర్ జలాలు విడుదల చేసి తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విజయవాడ వార్త

# నేడు సిఎం జగన్ రాక

**-గుంటూరులో డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవపథకం కింద ట్రాక్టర్లు, హార్వెస్టర్ల పంపిణీ -చుట్టుగుంట వద్ద భారీ ఏర్పాట్లు**

**గుంటూరు, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరుచుట్టుగుంట సెంటర్‌లోని వ్యవసాయ శాఖ కమిషనరేట్ వద్ద డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవ పథకం కింద ట్రాక్టర్లు, హార్వెస్టర్ల పంపిణీనిజెండా ఊపి ప్రారంభించే కార్యక్రమానికి సిఎం జగన్‌శుక్రవారం విచ్చేయుచున్న సందర్భంగా ఇక్కడి ఏర్పాట్లను గురువారం సాయంత్రం వ్యవసాయశాక స్పెషల్ కమిషనర్ హరికిరణ్, జిల్లా కలెక్టర్‌ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, సంయుక్త కలెక్టర్ రాజకమారి, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా దుర్గాభవానీ, మాజీ మంత్రి డొక్కా, పరిశీలించారు. సిఎం కార్యక్రమానికి సంబంధించి సభాస్థలి ఏర్పాట్లు, బారికేడ్లు, ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, పారిశుధ్యదం తదితర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించి సూచనలు అందించారు.



# సజ్జలను కలిసిన బత్తుల

**గుంటూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త :**

ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ మాతృమూర్తి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన సజ్జలతో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ పలు అంశాలపై చర్చించారు. సజ్జలను కలిసిన వారిలో పలువురు నేతలు ఉన్నారు.



గుంటూరుకు సిఎం రాకతో

# ట్రాఫిక్ ఆంక్షలు

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, జూన్ 1, ప్రభాతవార్త :**

ఈరోజు చుట్టుగుంట సర్కిల్ సెంటర్ వద్ద ఆం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికార కార్యక్రమంలో పాల్గొంటున్న సందర్భంగా ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు గుంటూరు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు నియంత్రణ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ తెలిపారు.

**--ఉదయం 6నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు అమలు**

**-జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్**



-ట్రాఫిక్ డైవర్షన్‌లో భాగంగా గుంటూరు నగరం మరియు చుట్టుప్రక్కల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ క్రింది విధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ రూట్ మార్గదర్శకాలు చేయబడిందని ఎస్పీ తెలిపారు.

-- చిలకలూరిపేట వైపు నుండి గుంటూరు నగరంలోనికి ప్రవేశించే ఆర్టీసీ వాహనాలు బుడంపాడు జంక్షన్ నుండి పొనూ న్రు రోడ్డు మీదుగా, ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లవలెను. గుంటూరు నగరం నుండి చిలకలూరిపేట వైపు వెళ్ళే వాహనాలు మార్కెట్ పేరేచర్ల బస్టాండ్ ఎత్తురోడ్డు మీదుగా ఏటుకూరి బైపాస్ జంక్షన్ రోడ్డుమీదుగా వెళ్ళాలి.

--నరసరావుపేట మరియు సత్తెనపల్లి నుండి గుంటూరు నగరంలోకి వచ్చే వాహనాలు, ఆర్టీసీ బస్సులు, గూడ్స్ వెహికల్స్, దూరప్రాంతాలకు వెళ్ళే పెద్దవాహనాలు, నల్లపాడు జంక్షన్ నుండి అంకిరెడ్డిపాలెం వైపుగా నేషనల్ హైవే వైపు వెళ్ళాలి. ఆర్టీసి బస్సులు బుడంపాడు జంక్షన్ రోడ్డు నుండి పొనూ న్రు రోడ్డుమీదుగా గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్ళవలెనని తెలిపారు.

--ఆర్టీసీ బస్టాండ్ నుంచి సత్తెనపల్లి నరసరావుపేట వెళ్ళు వాహనాలు హిందూ కాలేజి సెంటర్, కలెక్టర్ ఆఫీస్‌రోడ్డు, పట్టాభిపురం మీదుగా వెళ్ళి పలకలూరు రోడ్డు ద్వారా పేరేచర్ల జంక్షన్‌కు వెళ్ళవలెను.

--అదేవిధంగా పేరేచర్ల వైపు నుండి గుంటూరు నగరంలోకి ప్రవేశించే కార్లు, మోటార్ సైకిల్స్ చుట్టుగుంట రైతుబజార్ వరకు వచ్చి అక్కడినుంచి ఏటి అగ్రహారం మెయిన్‌రోడ్డు ద్వారా కలెక్టరేట్ రోడ్డువైపుగా వెళ్ళవలెను.

--గుంటూరు జిల్లా పరిషత్ రోడ్డు, గుంటూరు కన్వెన్షన్‌హాల్ నుండి చుట్టుగుంట వరకు, లాల్‌పురం జంక్షన్ నుండి చుట్టుగుంట వరకు, చిలకలూరిపేట వై జంక్షన్ వద్ద నుండి చుట్టుగుంట వరకు ఎలాంటి వాహనాలకు అనుమతి లేదని అన్నారు. కావున ప్రజలు వాహనదారులు పై సూచనలు గమనించి అందుకు తగిన విధంగా మీ ప్రయాణాలు కొనసాగించాల్సిందిగా జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు.

కేంద్ర,రాష్ట్ర పాలకులు ఉపాది కూలీలను

# మనుష్యులుగా గుర్తించరా..!

**ఎ కొండూరు, జూన్ 1, ప్రభాతవార్త :**

ఎ కొండూరు మండలం కోదూరు గ్రామంలో ఎంఎన్ఆర్ ఈజిఎస్ పథకం కిందపనిచేస్తున్న కూలీలకు ఈ ఎండ తీవ్రతకు వారికి కనీసం టెంట్‌లు, మంచినీరు మజ్జిగ లాంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పానెం ఆనందరావు, రైతుసంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి ఆరోపించారు. ఈ నాయకులు కోదూరు గ్రామంలో గురువారం కూలీల వద్దకు వెళ్లి కూలీల సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు తమకు నాలుగు వారాల నుండి డబ్బులు రావడం లేదని, ప్రభుత్వం లెక్కల ప్రకారం రోజుకు రూ.272 అమలు కావడం లేదని ఎంత డబ్బు జమ అవుతుందో తెలుసుకునేందుకు కూలీలకు కనీసం ప్లేస్లిప్‌లు కూడా ఇవ్వడం లేదని దీనివల్ల ఉపాధి కూలీలకు శ్రమదోపిడీ చేస్తున్నారని ఆనందరావు, అమ్మిరెడ్డి అధికారుల తీరును విమర్శించారు. ఇకనైనా ఈ వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా ఈ ఎండలో పనిచేస్తున్న కూలీలకు వెంటనే పని ప్రదేశాల్లో టెంట్‌లు మంచినీరు, మజ్జిగ లాంటి సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని వీరు డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీలను మనుష్యులుగా గుర్తించడం లేదని అందుకే పని ప్రదేశాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదని, అలాగే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ దండగ అని చెప్పడం శోచనీయమని అందుకే ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.25వేల కోట్ల నిధులకు కోతపెట్టిందని, వీటి పరిష్కారం కోసం ఉపాధి కూలీలు ఏకమై ఉపాధి చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కూలీలపై ఉందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడురావుల రామకృష్ణ, మేట్లు కూలీలు పాల్గొన్నారు.

# జగన్నాధుని గ్రామోత్సవం

**గుంటూరు కల్చరల్, జూన్ 1, ప్రభాతవార్త :** స్థానిక కొత్తపేటలోని శ్రీ జగన్నాధ స్వామి దేవాలయంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్షికబ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం వేణుగోపాలస్వామి కౌస్తుభ అలంకారం చేసి మన్యుసూక్త హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై మేళతాళాల నడుమ గ్రామోత్సవం ప్రధాన వీధుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జయప్రకాష్‌రెడ్డి అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాసరావులు మాట్లాడుతూ సాయంత్రం 7గంటకు స్వామివారి దివ్య రథోత్సవం ఆలయ అర్చకులు ఆయోధ్య అయ్యప్ప పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు.



# నేడు మహిళా అభ్యర్ధులకు పీసెట్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్1, ప్రభాతవార్త:** వర్సిటీలో జరుగుతున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో భాగంగా శుక్రవారం మహిళా అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పీసెట్ కన్వీనర్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ తెలిపారు. హాల్‌టికెట్ నెంబరు 500001 నుంచి 500439 నెంబరు వరకు గల అభ్యర్థులకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. గురువారం తో పురుష అభ్యర్ధులకు పరీక్షలు పూర్తయినట్లు పాల్‌కుమార్ వివరించారు. 469మందికి పరీక్షలకు ఆహ్వానించగా వారిలో 356మంది పరీక్షలల్లో పాల్గొనా న్రని చెప్పారు.





# 4న అవగాహన..లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, జూన్ 1, ప్రభాతవార్త :**

అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం హోమియో, ఆక్యుపంక్చర్ వైద్య విధానాల పై సభను ఏరా ్పటుచేసింది. జూన్ 4వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో ఆరోగ్యసభ నిర్వమించబ డుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఆరోగ్యసభకు ప్రముఖ హోమియో, ఆక్యుపంక్చర్ వైద్య నిపుణులు డాక్టర్ పి.మధు ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# మోర్జంపాడులో విషాదం

**మాచవరం, జూన్ 1 ప్రభాతవార్త:**

మండలంలోని మోర్జంపాడులో విషాదం చోటుచేసుకుంది.. చావులోనూ రక్త సంబంధం వీడలేదు.. కుమారుడ్ని కాపాడబోయి తండ్రి, వీరిని

**చావులోనూ వీడని రక్త సంబంధం**

**నేలబావిలో పడి తండ్రి, కుమారుడు మృతి**

**వారిని కాపాడబోయి బంధువు మృతి**

కాపాడబోయిన బంధువు మృత్యువాత పడ్డారు.. గ్రామ శివారులోని నేలబావి వీరిని పొట్టన పెట్టుకుంది.. ముగ్గురు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మోర్జంపాడు గ్రామానికి చెందిన తండ్రి, కొడుకులైన యెనుముల ఆంజనేయులు (60), నాగార్జున (15), వీరి బంధువు నాగులు (40) గొర్రెల కాపరులుగా జీవనం సాగిస్తున్నారు. రోజు మాదిరిగానే గురువారం కూడా గొర్రెలను మేపేందుకు గ్రామ శివారులోని పొలాలకు తీసుకెళ్లారు. గొర్రెలను మేపిన అనంతరం తిరిగి గ్రామానికి వస్తుండగా గ్రామానికి కూతవేటు దూరంలోని నేలబావి వద్ద గొర్రెలు నీటిని తాగేందుకు నిలిచాయి. ఈ సమయంలో వాటితో ఉన్న నాగార్జున ప్రమాద వశాత్తూ నేలబావిలో పడిపోయాడు. కుమారుడ్ని రక్షించేందుకు ఆంజనేయులు నేలబావిలోకి దిగాడు. వీరు ఎంతకీ బయటకు రాకపోవడంతో వీరిని కాపాడేందుకు వీరి బంధువైన నాగులు కూడా బావిలోకి దూకాడు. వీరిని రక్షించే ప్రయత్నంలో నాగులు కూడా ప్రాణాలిడిచాడు. ఇది గమనించిన చుట్టుపక్కల వాళ్లు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కోటయ్య సంఘటనా ప్రాంతానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



మృతదేహాలు

# సిఎం పర్యటనకు జిఎంసీ పటిష్ట చర్యలు

**గుంటూరు నగరపాలక సంస్థ, జూన్ 1, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం గుంటూరు పర్యటనలో నగరపాలక సంస్థ నుండి ఎటువంటి లోపాలు లేకుండా పటిష్టచర్యలు తీసుకోవాలని, ప్రధానంగా పారిశుద ్యం పనులు సమగ్రంగా జరగాలని సిడిఎంఎ, నగర కమీషనర్ పి.కోటేశ్వరరావు నగరపాలక సంస్థ విభాగాధిపతులకు స్పష్టంచేశారు. కమీషనర్ చాంబర్‌లో ముఖ్యమంత్రి పర్యటనపై అదనపు కమిషనర్, పలు విభాగాధిపతులతో సమీక్షా సమావేశం జరిగింది. కమీషనర్ తొలుత ముఖ్యమంత్రి పర్యటన రూట్, సభావేదిక వివరాలు, సభకు హాజరయ్యే రైతులు, ప్రజల సంఖ్య అడిగి తెలుసుకొని, ముఖ్యమంత్రి పర్యటనను ప్రతి ఒక్కరూ చాలెంజింగ్‌గా తీసుకోవాలన్నారు. చుట్టుగుంట ప్రాంతంలో సీఎం రైతులకు ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, పెరేడ్ గ్రౌండ్ నుండి చుట్టుగుంట జంక్షన్ వరకు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని, డివైడర్ల పక్కన మట్టికుప్పలు తొలగించాలని, పారిశుద్య పనులకు ప్రాంతాల వారీగా ప్రత్యేక కార్మికులతో బృందాలను ఏర్పాటుచేసి, ఎంహెచ్‌ఓ నేరుగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పెరేడ్ గ్రౌండ్‌లో సభావేదిక పరిసరాల్లో మొబైల్ టాయ్‌లెట్స్ ఏర్పాటుచేయాలన్నారు. సీఎం పర్యటన ముగిసేవరకు డిప్యూటీ కమీషనర్లకు హెలిప్యాడ్, రూట్, సభావేదిక వద్ద బాధ్యతలు కేటాయించాలని అదనపు కమీషనర్‌ను ఆదేశించారు. పర్యటన మార్గంలో రోడ్లమీద పాట్‌హోల్స్ ఉంటే వాటికి యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేసి, రోడ్డు మీద డస్ట్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఈ ని ఆదేశించారు. సభకు హాజరయ్యే రైతులకు, ప్రజలకు ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు 6పాయింట్లు ఏర్పాటుచేసి, అందుకు తగిన విధంగా సిబ్బందిని కేటాయించి, అందరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కమీషనర్ పెద్దిరోజా, డిప్యూటీ కమీషనర్లు సిహెచ్ శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ భాస్కర్, డిప్యూటీ సిటీ ప్లానర్ మూర్తి, ఎంహెచ్‌ఓ డాక్టర్ భానుప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ, ఈఈలు, సుందరరామిరెడ్డి, కొండారెడ్డి, శాంతిరాజు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



సీఎం గుంటూరు పర్యటనలో భాగంగా నగరపాలక సంస్థ ప్రజారోగ్యశాఖ అధికారికి సూచనలు ఇస్తున్న కమీషనర్ కోటేశ్వరరావు

# టి20 క్రికెట్‌లీగ్‌లో మంగళగిరి అమ్మాయి



**మంగళగిరి, జూన్ 1, ప్రభాతవార్త :** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జూన్ 4వ తేది నుంచి విజయవాడలో నిర్వహించనున్న ఉమెన్ టి20 క్రికెట్‌లీగ్‌లో బెజవాడ బ్లేజర్స్ జట్టు తరుపున మన మంగళగిరి అమ్మాయి కడియం వాసవి అఖిలపావని ఆడనుండడం విశేషం, మంగళగిరిలో ఏసిఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రూపుదిద్దుకుంటున్న క్రమంలో ఈ ప్రాంతం నుంచి ప్రత్యేకించి మహిళా క్రికెటర్ ఈ స్థాయికి రావడం మన ప్రాంతానికి గర్వకారణం. విజయనగరంలోని డాక్టర పివిజీ రాజు ఏసిఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జూన్ 4నుంచి 11వరకు నిర్వహించనున్న ఉమెన్ టి20 క్రికెట్ లీగ్ సీజన్ టులో విజయనగరం రాయల్స్, బెజవాడ బ్లేజర్స్, రాయలసీమ క్వీన్స్, వైజాగ్ డాల్ఫిన్స్ జట్లు తలపడనున్నాయి. ఈ లీగ్‌లో బెజవాడ బ్లేజర్స్ తరపున పాల్గొంటున్న మంగళగిరి అమ్మాయి పావని లెఫ్ట్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా రాటుదేలారు. విజయవాడ నలందా డిగ్రీ కళాశాలలో బికాం ఫైనలియర్ చదువుతున్న పావని గత 8సంవత్సరాలుగా క్రికెట్ సాధన చేస్తుంది. క్రికెటట్ కోచ్‌లు కృష్ణారావు, మస్తాన్ రెడ్డి పర్యవేక్షణలో పావని మెలకువలు నేర్చుకుంటూ క్రికెట్‌లో అత్యుత్తమంగా రాణించేదిశగా వెళుతోంది. ఉమెన్ టి20 క్రికెట్ లీగ్ ఫస్ట్ సీజన్‌లో పావని ఫస్ట్ సీజన్‌లో వైజాగ్ డాల్ఫిన్స్ తరుపున ఆడి జట్టు రన్నరప్ స్థానంలో నిలవడంతో తనవంతు కృషిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ మహిళా క్రికెటర్లలో పావని బౌలింగ్‌లో మూడోస్థానంలోనూ, లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్‌లో ప్రథమస్థానంలో నిలుస్తుంది. అనేక టోర్నమెంట్లు ఆడిన పావని మంగళగిరి నుంచి మొదటి మహిళా క్రికెట్ ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది. పావని తండ్రి కడియం శ్రీనివాసరావు స్థానిక మలేరియా డిపార్ట్‌మెంట్‌లో ఎంపిహెచ్ఏగా పనిచేస్తున్నారు. సోదరుడు పవన్ సాయి రాహుల్ కూడా క్రికెటర్, ఆల్‌రౌండర్‌గా గుర్తింపుపొందాడు.

# జూన్ 4న "కాజ" లో ఏరువాక ఉత్సవం



**మంగళగిరి, జూన్ 1, ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలోని కాజ నడిబొడ్డునగల శ్రీరత్న గర్భ విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద ఈనెల 4వ తేది ఏరువాక పౌర్ణమి పండుగను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఏరువాక ఉత్సవ పెదకాపులు గురువారం వెల్లడించారు. రైతులందరూ కలసి జరుపుకునే ఏకైక పండుగ "ఏరువాక పౌర్ణమి" ప్రతిఏటా వర్షాకాల ఆరంభంలో జ్యేష్ఠపౌర్ణమి రోజున సాంప్రదాయ బద్దంగా జరుపుకునే పండుగ ఏరువాక పౌర్ణమి. వ్యవసాయం మానవ మనుగడకు జీవనాధారం. కాజ గ్రామంలో ఏరువాక పౌర్ణమి జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. ఏరు అంటే నాగలి అని వాక అంటే అనుకూలమైందని అర్థం, నేల నాగలికి అనుకూలమైపుడు కొత్త ఉత్సాహంతో వ్యవసాయ పనులు మొదలుపెట్టే పండుగ ఏరువాక. రైతు తమ ఎద్దులను, వ్యవసాయ పనిముట్లను శోభాయమానంగా అలంకరించుకొని, రైతు కొత్త వస్త్రములను ధరించి కొత్త ఆశలతో కొత్త ఉత్సాహంతో వ్యవసాయ పనులు మొదలు పెట్టేరోజు ఏరువాక. ఈ ఏడాది అంతా పంటలు బాగా పండాలని రైతులకు శుభం జరగాలని అకాల పరిస్థితులు ఎదురుకాకుండా పంటలను రక్షించాలని భగవంతుని ప్రార్థిస్తారు. అలంకరించిన అరకలను, ట్రాక్టర్లను మేళతాళాలతో తీసుకొని వెళ్ళి పూజలు చేసుకొని వ్యవసాయ పనులు మొదలు పెడతారు. ఉత్సవ పెదకాపులు సింహాద్రి వెంకటరామారెడ్డి, కుక్కల కోటేశ్వరరావు, చెన్నం శ్రీనివాసరావు, బొమ్ము పిచ్చిరెడ్డి, విఘ్నేశ్వరస్వామి గుడికి నాలుగు వైపులా ఉన్న స్థంభాలపై నిలబడి ఉండ్రాళ్ళ ప్రసాదాన్ని భక్తులకు పంచిపెడతారు. ఈ ప్రసాదం స్వీకరించిన వారికి బాధలు తొలగి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# పేదోడి సొంతింటి కల సాకారం

**--ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు**



**మంగళగిరి, జూన్ 1, ప్రభాతవార్త :** గత టిడిపి ప్రభుత్వ హాయాంలో కలగానే మిగిలిపోయిన పేదవాని సొంతింటి కలను తమ ప్రభుత్వం సాకారం చేసిందని, ఈ ఘనచరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కి మాత్రమే దక్కుతుందని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు పేర్కొన్నారు. గురువారం నవులూరు ఆర్-5జోన్ లేఅవుట్‌లో పేదలకు కేటాయించిన ఇళ్ళ పట్టాలను ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కల సీఎం జగన్మోహనరెడ్డి రూపంలో నిజమైందన్నారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఒకే విడతలో సుమారు రూ.8వేల కోట్లతో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. అందులో భాగంగా ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు సంబంధించిన సుమారు 53వేల మంది పేదలకు అమరావతి ఆర్-5జోన్ లో ప్లాట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇళ్ళ పట్టాలు అందుకుంటున్న నిరుపేదలు తమకు కేటాయించిన ప్లాట్లను ప్రత్యక్షంగా చూసుకోవడంతో ఆనందానికి అవధుల్లేకుండా పోతున్నాయన్నారు. రాజధాని రైతుల ముసుగులో తెలుగుదేశం నాయకులు వారి బినామీలు కుట్రలు, కుతంత్రాలతో ఇళ్ళ పట్టాల పంపిణీ అడ్డుకోవాలని యత్నించి న్యాయస్థానాలను ఆశ్రయించి భంగపడ్డారని వారు ఎద్దేవ చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ళ పట్టాలు అందించి, ఇళ్ళు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటికే సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లను, డొంక రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణంతో పాటు తాగు, సాగునీటికి సైతం ఇబ్బందుల్లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇళ్ళ పట్టాలు అందుకున్న లబ్దిదారులు భవిష్యత్తులో జగనన్నకు అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, నగర కమీషనర్ శారదా దేవి లతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# బాటసారులకు ఉచిత మజ్జిగ పంపిణీ



**బాపట్ల. మే1, ప్రభాతవార్త :** సేవా కార్యక్రమాలు అందించటంలో సహృదయ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని రెడ్‌క్రాస్ బాపట్ల జిల్లా చైర్మన్ నారాయణభట్టు అన్నారు. పట్టణంలోని చీరాల బస్‌స్టాండ్ వద్ద సహృద పౌండేషన్ అధ్వర్యంలో గురువారం ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమాన్నినిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాదచారులకు దాహాన్ని తీర్చేందుకు సహృదయ పౌండేషన్ సంస్థ ప్రతి రోజూ ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సహృదయ పౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు తెరిచేనాటికి కిట్లు పంపిణీ చేస్తాం

**- మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్**



**పొన్నూరు, జూన్ 1, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విద్యపై ఫోకస్ పెట్టారు అందులో భాగంగా నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడం, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, తదితర సామాగ్రిని ఉచితంగా ఇవ్వడం వంటి వాటికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ప్రతి ఏటా పాఠశాలలు తెరిచే నాటికి అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, జగన్న విద్యా కానుకలను సకాలంలో పాఠశాలలకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా పొన్నూరు మండలానికి జగనన్న విద్యా కానుకలకు సంబంధించిన బ్యాగ్‌లు మొత్తం 6,804 మండల విద్యా వనరుల కేంద్రానికి చేరినట్లు మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను శోభాచంద్ వివరించారు. పెద్ద సైజు-4025, మీడియం సైజు-1897, చిన్న సైజు-882 వచ్చినట్లు చెప్పారు. వీటిని రెండు మూడు రోజుల్లో మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేసి, పాఠశాలలు తెరిచాక విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకొంటామని చెప్పారు. ఎంఈఓ వెంట సిఆర్పీ దేవరపల్లి దాసు తదితరులున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ప్రతి ఇంటికి టిడిపిని చేరువ చేయడమే లక్ష్యం

**-నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన బాపట్లరూరల్, జూన్1, ప్రభాతవార్త :**



ప్రజా సేవే లక్ష్యంగా తాను రాజీయాల్లో వచ్చానని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిదిలోని చెరువు జమ్ములపాలెం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట -నాబాట కార్యక్రమాన్ని గురువారం సాయింత్రం నిర్వహించారు. తొలుత గ్రామంలో వేగేశన నరేంద్రవర్మకు గ్రామసులు పూలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి అధికార ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయటమే లక్ష్యంగా తాను మీ మాట, నా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గడపను అప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ విధానాలను వివరించి వారికి పార్టీని చేరువ చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజీకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు అండగా మా వేగేశన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ అందరికి చేరువయిందన్నారు. సమాజ శ్రేయస్సులో కీలక పాత్ర పోషించే మహిళాలకు ఒక అత్మీయ సోదరుడిగా పసుపు కుంకుమ ఇచ్చి అశీస్సులు కోరుతున్నారు. నన్ను మీ కుటుంబ సభ్యుడిగా భావించి అశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే అందరికి అండగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జమ్ములపాలెం గ్రామాన్ని తెలుగుదేశం పార్టీ ఆడ్డాగా చేసి భారీ మేజార్టీ వచ్చేలా ప్రతి నాయకుడు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే జమ్ములపాలెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అండగా నిలుస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అదికారంలోకి రాగానే అమలు చేసే మ్యానిఫెస్టో ను ఇటివల జరిగిన మహానాడులో అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేశారన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదవారికి మహిళలకు, యువతకు, విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా టిడిపి మ్యానిఫెస్టో ఉందన్నారు. వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనతో అట్టడుగు స్థాయికి దిగజారిన రాష్ట్రంతిరిగి గాడిన పడి ప్రగతి పథంలో పయనించాలన్నారు. టిడిపి ప్రభుత్వంలో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ధి అందేలా నేను బాధ్యత తీసుకుంటానన్నారు. అనంతరం మహిళకు చీర, నిత్యావసరాల సంచి, కపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ స్కూల్‌తో చిన్నారులకు ఎంతో ప్రయోజనం

**- జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మనోరంజని**




**పొన్నూరు, జూన్ 1, ప్రభాతవార్త:** చిన్నారులను అంగన్‌వాడీ ప్రీ స్కూల్‌కు పంపించడం ద్వారా చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయవచ్చని, చిన్నారుల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మనోరంజని సూచించారు. పొన్నూరు అంబేద్కర్ కాలనీ, ఇందిరా కాలనీ అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం ప్రీ స్కూల్ సంసిద్దతా మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రీ స్కూల్‌కు పంపించడం ద్వారా చిన్నారుల్లో చదువుకోవాలనే కోరికను కలిగించడం, టేబుల్స్, నంబర్లు నేర్పించడం, గుర్తుపట్టించడం వంటి వాటి వల్ల చిన్నారులు చాలా సులభంగా వాటిని అవగాహన చేసుకోగలుగుతారన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో జరుగుతున్న కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సీడీపిఓ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు చూపిస్తున్న చొరవను కొనియాడారు. అనంతరం ప్రీస్కూల్‌కు సంబంధించిన పిపి1, పిపి2 పుస్తకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిసెంట్ సీడిపిఓ సునీత, ప్రథమ్ కోఆర్డినేటర్ ఎం. స్వాతి, ప్రాజెక్టు సూపర్ వైజర్స్, అంగన్‌వాడీ వర్కర్స్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెజర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపి బిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి



**రేపల్లెరూరల్, జూన్ 1, ప్రభాతవార్త :** గత 50 రోజులుగా ఢిల్లీ నడిబొడ్డున రెజర్లపై దాడి చేసిన ఎంపి బిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని ధర్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా మల్లయోధులు పోరాడుతున్నారని మొత్తం 8 కేసుల్లో హత్యాచారం వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపి బిజ్‌భూషణ్ ఆర్‌యస్‌యస్, బిజెపి మోడి ప్రభుత్వం కొమ్ముకాయటం దారుణమన్నారు. దేశానికి ప్రతిష్ట తెచ్చిన మహిళా రెజర్లకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమరిశ్ంచారు. ఈ ధర్నాలో సిఐటియు నాయకులు కె. ఆశీర్వాదం, డి. శ్రీనివాస్, యం. వెంకటేశ్వరరావు, యు. రాధాకృష్ణ, ప్రసాద్, వై. నవీన్, కె. వెంకటేశ్వరరావు, బాబి, రవింద్ర, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా జైభీమ్‌పార్టీ అధ్యక్షులుగా దోవ రమేష్ రామ్‌జి



**రేపల్లెరూరల్, జూన్ 1, ప్రభాతవార్త :** జైభీమ్ భారత పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులుగా ప్రస్తుతం ఆ పార్టీ రేపల్లె నియోజకవర్గ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న దోవ రమేష్ రామ్‌జిని నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమార్ నియామక పత్రాన్ని అందచేశారు. గురువారం రమేష్ రామ్‌జి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అధినేత పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడికొండ జయకుమార్ బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలియచేశారు.

# దండుప్రోలు పిచ్చయ్య కార్యాలయంపై ఐటి అధికారులు దాడులు



**రేపల్లెరూరల్, జూన్ 1, ప్రభాతవార్త :** ఒడిస్సాలోని పాల్కాన్ ఆక్వా కంపెనీపై దాడులు నిర్వహిస్తున్న ఐటి అధికారులు ఆంధ్రప్రదేశ్‌లో పాల్కాన్ కంపెనీతో సంబంధాలున్న అన్ని ఇతర కంపెనీలపై ఏకకాలంలో గురువారం దాడులు నిర్వహించారు. దీనిలో భాగంగా పట్టణంలోని దండుప్రోలు పిచ్చయ్య అతని సోదరుడు వెంకటేశ్వరరావు గృహాలపైన, వారి కార్యాలయాలపైన, ఆక్వా కంపెనీపైన ఏక కాలంలో దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. బయట వారిని ఎవరిని లోపలికి రానీవ్వకుండా దండుప్రోలు పిచ్చయ్యకు సంబంధించిన కుటుంబ సభ్యుల ఫోన్లను తీసుకొని ఎటువంటి లావాదేవీలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. వివరాలు తెలియాల్సి వుంది.

# పేదల వైద్యానికి అత్యంత ప్రధాన్యత

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**



**పొన్నూరు, జూన్ 1, ప్రభాతవార్త:** పేదల వైద్యానికి అత్యధిక ప్రధాన్యత ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసి ఎక్స్‌రే ప్లాంట్‌ను, డెంటల్ ప్లాంట్‌ను, కంట్రోలర్ ఎనలైజర్ బ్లాక్‌ను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ రెండు ప్లాంట్‌ను వినియోగంలోకి తేవడం ద్వారా ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న ఈ ప్రాంత వాసుల కల తీరిందన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్లే వైద్యశాలలను అధునాతనంగా తీర్చిదిద్దుతుందన్నారు. ప్రజలు కూడా వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో విఫలమైందన్నారు. సుమారు రూ.35లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ వైద్యసేవలను ప్రజలు విరివిగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షేక్ రేష్మ మాట్లాడుతూ వైద్యశాలలో అన్ని విభాగాలకు వైద్యులు అందుబాటులో ఉన్నారని, రోగులు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళకుండా ప్రభుత్వాసుపత్రికి రావాలని కోరారు. మెరుగైన ఉచిత సేవలు ప్రభుత్వాసుపత్రిలో అందిస్తున్నట్లు చెప్పారు. ఎక్స్‌రే ల్యాబ్ కూడా అందుబాటులోకి రావడం వల్ల రోగులకు ఖర్చు లేకుండా సేవలు పొందవచ్చన్నారు. దంత సమస్యలు ఉన్నవారు కూడా వైద్యశాలకు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల అభివృద్ధి కమిటి సభ్యులు జెట్టి శరత్, కొల్లేరు శ్రీనివాసరావు, వివిధ విభాగాల వైద్యులు డాక్టర్ సిల్కి తేజ, డాక్టర్ ఫిరోజ్‌ఖాన్, డాక్టర్ పార్థసారథి, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ ప్రియ, డాక్టర్ రాంబాబు, డాక్టర్ రేష్మిత, డాక్టర్ భరద్వాజ, డాక్టర్ శ్యామ్, డాక్టర్ రాజా, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వాలంటీర్ చికిత్సకు ఆర్థిక సహాయం అందజేత



**పొన్నూరు, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసే వాలంటీర్లు ఆపదలో ఉంటే తప్పని సరిగా మానవతా దృక్పదంతో ఆదుకొంటామని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ అన్నారు. పట్టణంలోని 17వ సచివాలయం వార్డు వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. వెంకటేష్ గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకొన్న ఇన్‌డోర్, ఔట్‌డోర్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది మునిసిపల్ కమీషనర్‌తో చేయి చేయి కలిపి రూ.40,300లు వసూలు చేసి చికిత్స పొందుతున్న వాలంటీర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధ మాట్లాడుతూ ఆపదలో వున్నవారిని ఆదుకోవడం మానవ ధర్మమన్నారు. ఆపదలో ఉన్నవారికి చేయూతనివ్వడం ద్వారా తోటివారికి సహాయ పడ్డామనే సంతృప్తి కలుగుతుందన్నారు. వాలంటీర్‌కు సహాయం చేసేందుకు చేయి చేయి కలిపిన సిబ్బందికి కమిషనర్ రాధ కృతజ్ఞతలు తెలిపారు.

# విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ



**పొన్నూరు, జూన్ 1, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ మెకానికల్ విభాగానికి చెందిన కుంచెల బాలక్రిష్ణారెడ్డి అనే విద్యార్థికి తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వర్సిటీ వీసి, ప్రొఫెసర్ పి. నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ ఎక్స్‌పెరిమెంటల్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ వెల్డ్ బీడ్ జామెట్రీ అండ్ ప్రాసెస్ ఆప్టిమైజేషన్ ఇన్ రోబోట్-అసిస్టెడ్ వైర్ ఆర్క్ అడిటివ్ మ్యానుఫాక్చరింగ్ అనే అంశంపై పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ మెకానికల్ డిపార్టుమెంట్‌లోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గమని సురేష్ గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు. పీహెచ్‌డీ పొందిన బాలకృష్ణారెడ్డిని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# మళ్ళీ మోసగించేందుకే బాబు మేనిఫెస్టో

**- ఇరిగేషన్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి**



**పొన్నూరు, జూన్ 1, ప్రభాతవార్త:** ఎన్నికలు దగ్గరకొస్తున్న నేపథ్యంలో ఏ విధంగానైనా అధికారాన్ని చేజిక్కించుకొనేందుకు అలవికాని హామీలను ఇచ్చిన మళ్ళీ మోసగించేందుకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు మేనిపెస్టోను ప్రకటించారని, అయితే ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని ఇరిగేషన్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి నారాయణరావు అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిపెస్టోకు వ్యతిరేకంగా నిన్ను నమ్మకం బాబూ అంటూ నిరసన తెలిపారు. ఉచిత పథకాల వల్ల రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందన్న చంద్రబాబునాయుడు, ప్రస్తుతం ఆయన ప్రకటించిన పథకాల వల్ల రాష్ట్రం ఏమవుతుందో సమాధానం చెప్పాలన్నారు. 2014ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేసిన చంద్రబాబునాయుడు మళ్ళీ మోసగించేందుకు అలవికాని హామీలను కాపీ కొట్టి ప్రకటించాడన్నారు. గతంలోనే నిరుద్యోగ భృతి ఇస్తామన్న బాబు ఎన్నికల ముందు చాలా తక్కువ మందికి మాత్రమే ఇచ్చారన్నారు. రైతు రుణమాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబునాయుడు కోటయ్య కమిటి పేరుతో కాలయాపన చేసి ఐదు విడతలుగా ఇస్తామని చెప్పిన ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఈ విధంగా ఇచ్చిన హామీలను అమలు చేయని చంద్రబాబునాయుడిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రజలు చంద్రబాబునాయుడు వలలో పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. చంద్రబాబునాయుడు డౌన్ డౌన్, టిడిపి డౌన్ డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూకిరి అనీలకుమారి, గేరా కుమారి, షేక్ షర్మిల, మండ్రు అనిత, లంకపోతు పిచ్చిరెడ్డి, అంబటి వెంకటేశ్వరరావు, అంబటి రాఘవయ్య, షేక్ మహ్మద్(మాము), యందేటి వెంకటసుబ్బయ్య, దేవరకొండ గోపి, ఆకిశెట్టి గాంధీ, అమిరినేని సాంబశివరావు, కొల్లేరు శ్రీనివాసరావు, పెరికల కృష్ణ మోహన్, గోగినేని సాంబశివరావు, షేక్ అల్లాభక్షు, వేముల మూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం మహాశక్తి

**- టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు శివమ్మ**



**పొన్నూరు, జూన్ 1, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షులు, ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు ఇటీవల మహానాడు వేదికగా ప్రకటించిన మహిళల కోసం మహాశక్తి పథకం ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు బుడ్డా శివమ్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహాశక్తి పథకం ద్వారా 18నుంచి 59సంవత్సరాల మహిళలకు ప్రతి నెలా రూ.15వందలు వారి ఖాతాల్లో జమ చేయడం, ఒకే కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తామని చెప్పడం ఎంతో అభినందనీయమన్నారు. మహిళాభివృద్ధికి నాడు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు పనిచేస్తే ప్రస్తుత ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. 2024లో టిడిపి అధికారంలోకి రావడం మేనిపెస్టోను తు.చ తప్పకుండా అమలు చేయడం వంటి కార్యక్రమాలు మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మహిళలు నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నాగమంజరి, సీతారామపురం సర్పంచి చుండి పద్మావతి, పోలవరపు రత్నకుమారి, డొక్కు రమాదేవి, వేజండ్ల సామ్రాజ్యం, ఝాన్సీరాణి, బొల్లాపల్లి ఏసుదయమ్మ, కొణిదల అవ్వమ్మ, ప్రియాంక, గేరా సారధకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటికి కొరత లేదు...ఫిల్టర్ హౌస్‌ను పరిశీలించిన ఇన్‌ఛార్జి కమీషనర్

**నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో వచ్చే 3-4 నెలల వరకు ఎటువంటి మంచినీటి కొరతలేదని ఇన్‌ఛార్జి కమీషనర్ డి శ్రీనివాసరావు అన్నారు. శాంతినగర్ వద్ద ఉన్న మంచినీటి ఫిల్టర్ హౌస్‌ను ఆయన పరిశీలించారు. త్రాగునీరు ఏ విధంగా శుద్ధి చేస్తున్నారో అడిగి తెలుసుకుని సిబ్బందికి పలు సూచనలు చేసారు.



ఎప్పటికప్పుడు ఫిల్టర్ హౌస్‌ను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కమీషనర్ డి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే 3-4 నెలలపాటు త్రాగునీరు పట్టణ ప్రజలకు అందించేందుకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. నకరికల్లు, శాంతి నగర్ స్టోరేజి చెరువుల నిల్వలు త్రాగునీరు అందించేందుకు అవసరమైన మేరకు ఉన్నట్లు పేర్కొన్నారు. నరసరావుపేట పురపాలకసంఘ పరిధిలో రెండు పూటలత్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. సాగర్ కాల్వల నుండి నీరు అందుబాటులోకి వచ్చే వరకు ఇదే పద్ధతిలో నీరు సరఫరా చేసేందుకుఅన్ని చర్యలు తీసుకొన్నమని ఈ సందర్భంగా ఇన్‌చార్జి కమీషనర్ డి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ నాయక్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

## మ్యాక్సికేర్ హాస్పటల్‌ను సందర్శించిన మాచర్ల టిడిపి ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి

**నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని మ్యాక్సి కేర్ (సాయితిరుమల) సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను గురువారం మాచర్ల టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సందర్శించారు. హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న మాచర్ల నియోజకవర్గానికి చెందినవారిని ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి పరామర్శించారు. కారంపూడికి సమీపంలోని చింతపల్లి గ్రామానికి చెందిన బేతంపూడి నారాయణమ్మతో, వారి



కుటుంబసభ్యులతో మాట్లాడారు. వారు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి ఆకాంక్షించారు. తమ నియోజకవర్గానికి చెందిన వారు మ్యాక్సి కేర్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండటంతో వారిని పరామర్శించేందుకు రావడం జరిగిందని ఆయన తెలియజేశారు. నారాయణమ్మ త్వరగా కోలుకోవాలని బ్రహ్మారెడ్డి ఆకాంక్షించారు. అదే విధంగా హాస్పటల్ ఛైర్మన్ యనమదల వెంకటరామయ్య, డాక్టర్ నాగోతు రంజిత్‌కుమార్‌లతో ఆయనతో మాట్లాడారు. నారాయణమ్మకు మెరుగైన వైద్యసేవలు అందించాలని బ్రహ్మారెడ్డి వారిని కోరారు.

## ముగిసిన రోటరాక్ట్ సమ్మర్ క్యాంప్

**నరసరావుపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త :** రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ నరసరావుపేట ఫినిక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగిసింది. స్థానిక శ్రీరామకృష్ణ ఓరియంటల్ హైస్కూల్‌లో ఉచిత కరాటే శిక్షణ మే 3వతేదీ నుండి 31వతేదీ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమానికి టౌన్ సి.ఐ. ఎ.అశోక్‌కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, జూడో సెక్రటరీ పి.రాంబాబు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో సమయం వృథా చేయకుండా చిన్నారులు ఇటువంటి శిక్షణ పొందడం సంతోషమన్నారు. కరాటే శిక్షణ ఎంతో ఉపయోగమని తెలిపారు. శిక్షణ ఇచ్చిన ఎస్.శిరీషను అభినందించారు. కార్యక్రమంలో జూడో కోచ్ ఓ.శివకృష్ణ, సాయిరామ్, రోటరాక్ట్ ప్రతినిధులు అక్షయ, పవన్‌కుమార్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## రొంపిచర్ల మంచినీటి సమస్యకు రూ.8 కోట్లతో శాశ్వత పరిష్కారం

**రొంపిచర్ల, జూన్ 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రొంపిచర్లకు మంచినీటి సమస్యను శాశ్వితంగా పరిష్కరించేందుకు రూ.8 కోట్లతో జలజీవన్ మిషన్‌లో భాగంగా ప్రాజెక్టను చేపట్టినట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. పడమటిపాలెంలో ఉన్న శేషమ్మ చెరువులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు గురువారం ఆయన శంఖుస్థాపన చేశారు. అదే విధంగా లక్ష్మితిరుపతమ్మతల్లి ఆలయం ఎదుట రూ.2 కోట్లతో నిర్మించనున్న టిటిడి కల్యాణ మండపానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ గతంలో మంచినీటి సౌకర్యం కొరకు నిర్మించిన రెండు మంచినీటి పథకాలు



ఉపయోగం లేకుండా పోయాయన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు 10 ఎకరాల విస్తీర్ణంలో శేషమ్మ చెరువును బాగు చేయించి సాగర్ కెనాల్ నుండి చెరువులోకి నీరు వచ్చే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేశామన్నారు. పైపులైన్ ద్వారా గ్రామంలో ఇంటింటికి మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. మొదటి విడతగా రూ.4.3 కోట్లు, రెండవ విడతగా రూ.3.6 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారులతో పాటు ఎంపిపి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అనన్య హాస్పటల్ సేవలు అభినందనీయం

**నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త :** పల్నాడురోడ్డులో నూతన భవనంలో ఏర్పాటు చేసిన అనన్య హాస్పటల్‌ను గురువారం రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సినీ దర్శకులు బాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, డాక్టర్ సింగరాజు విద్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు అంబటి రాంబాబు, ఎమ్మెల్యే గోపిరెడ్డి,



సినీనటులు బాబీ మాట్లాడారు. డాక్టర్ సింగరాజు సాయికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనన్య హాస్పటల్ కొద్ది రోజుల్లోనే ప్రజల మన్ననలను పొందిందన్నారు. ప్రజల సహకారంతో హాస్పటల్‌ను విస్తరించేందుకు ఆయన సతీమణి డాక్టర్ సింగరాజు విద్యతో ఏర్పాటు చేసుకోవడం సంతోషమన్నారు. ప్రజలకు నాణ్యమైన, అత్యుత్తమమైన వైద్యసేవలను అందించాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పట్టణ ప్రముఖులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, డాక్టర్ విద్యలకు అభినందనలు తెలిపారు.

## వెన్నెల చిల్డ్రన్ హాస్పటల్ ప్రారంభం

**నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త :** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెన్నెల చిల్డ్రన్ హాస్పటల్‌ను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ సూరా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ లంకా ప్రత్యూష నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డితో పాటు ఐఎంఏ నాయకులు



డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఎం.రామలింగారెడ్డి, డాక్టర్ మేకల చంద్రకిరణ్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ న్యూరాలజిస్ట్‌గా విశేషమైన సేవలందిస్తున్న డాక్టర్ సూరా ప్రదీప్‌కుమార్‌రెడ్డికి, ఆయన సతీమణి డాక్టర్ ప్రత్యూషకు అభినందనలు తెలిపారు. వెన్నెల చిల్డ్రన్ హాస్పటల్‌లో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. చిన్నారుల ఆరోగ్య సమస్యలకు హాస్పటల్ పెద్దపీట వేయాలన్నారు. డాక్టర్ ప్రత్యూష పల్నాడు జిల్లా వైద్య రంగంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి, ప్రముఖ వైద్యులు ఆకాంక్షించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## కావూరులో గడప గడపకు మనప్రభుత్వం

**చిలకలూరిపేట, జూన్1, ప్రభాతవార్త:** మండలంలోని కావూరు గ్రామంలో గురువారం జరిగిన గడప గడప కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజినికి గ్రామ పార్టీ నాయకులు, జడ్‌పిటిసి కోడె సుధారాణి, చిలకలూరిపేట మండల పరిషత్ అధ్యక్షుడు దేవినేని శంకరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కక్కెర శ్రీనివాసరావులు స్వాగతం పలికారు. అనంతరం కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి మంత్రి ఈ నాలుగు



సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ముద్రించిన బుక్‌లెట్స్‌ను ఆయా ఇంటి యజమాను లకు మంత్రి స్వయంగా అందచేశారు. రానున్న కాలంలో లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ జగనన్నకు అండగా ఉండాలని మంత్రి విడదల రజిని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గుత్తా యాములయ్య, పార్టీ నాయకులు నాగబైరు వెంకట్, పఠాన్ తలహాఖాన్, ఎంపిటిసి కె మంగమ్మ, పార్టీ నాయకులు కందుల ఆంజనేయులు కందుల వీరయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మొబైల్ అన్న క్యాంటిన్ అన్నదాన కార్యక్రమం

**చిలకలూరిపేట, జూన్1, ప్రభాతవార్త:**

పట్టణంలో గడియారస్దంభం సెంటర్ వద్ద పేద ప్రజలకు కడుపు నింపేందుకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా మొబైల్ అన్న క్యాంటిన్‌ను మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించిన సంగతి విదితమే. కాగా నాలుగవ రోజు కూడా అన్న క్యాంటిన్ ద్వారా 400మంది పేద ప్రజలకు భోజన సదుపాయాన్ని పార్టీ నాయకులు కల్పించారు. ఈ సందర్భంగా పార్టీ



నాయకులు మాట్లాడుతూ గత టిడిపి హయంలో ప్రత్తిపాటి పట్టణంలో 3సెంటర్లలో నరసరావుపేట, అడ్డరోడ్డు, గడియారస్దంభం సెంటర్ల వద్ద అన్న క్యాంటిన్లు ఏర్పాటుచేసి పేద ప్రజల కడుపును కేవలం రూ5కే నింపే ఏర్పాట్లు చేశారు. కాగా జగన్ ప్రభుత్వం వచ్చాక ఆ పేద ప్రజలు తినే అన్న క్యాంటిన్లను పూర్తిగా తీసేసారని ఆరోపించారు. కాగా అలాంటి అన్న క్యాంటిన్‌ను తిరిగి పేద ప్రజల కోసం ప్రత్తిపాటి ఫౌండేషన్ తరుపున నాలుగు రోజుల క్రితం మాజీమంత్రి ప్రత్తిపాటి ఏర్పాటుచేశారు. దీనిని నిరంతరం కొనసాగిస్తామని పార్టీ నాయకులు సందర్బంగా తెలిపారు.

## జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎయంజి విద్యార్థిని ఎంపిక

**చిలకలూరిపేట, జూన్1, ప్రభాతవార్త:**

మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ బాక్సింగ్‌పోటీలకు ఎయంజి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బత్తుల అమృతమయి ఎంపిక అయ్యారు. ఈనెల 6వతేదీనుంచి 9వ తేదివరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో భోపాల్‌నుండి ఈ బాక్సింగ్ పోటీలు జరగనున్నాయి. కాగా రాష్ట్ర స్దాయి స్కూల్ గేమ్స్ పోటీలలో జరిగిన



బాక్సింగ్ పోటీలలో 19 సంవత్సరాలలోపు బాలికల విభాగంలో గుంటూరు జిల్లా తరుపున రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్దాయి పోటీలలో అమృతమయి బంగారు పతకాన్ని సాధించింది. కాగా జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన అమృతమయిని గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణకుమార్ కంటి మహంతి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించి తల్లిదండ్రులకు, చదువుతున్న పాఠశాలలకు, చిలకలూరిపేట పట్టణానికి తద్వారా రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. అలాగే ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను డాక్టర్ మహంతి అభినందించారు. ఈ కార్య క్రమంలో గుంటూరుజిల్లా కార్యదర్శి సుదాకరరెడ్డి, ఎయంజి సిఎఓ మాశిలామణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయసంఘం ప్రతినిధులు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యయులు, రాజు, రాజేష్ తదితరులు అమృతమయిని అభినందించారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడు అనంద్ భౌతిక కాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, జూన్1, ప్రభాతవార్త:**

మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గడ్డం ఆనంద్ గురువారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు, కృష్ణ, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ వేలూరు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ఆనంద్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి



కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డంపాల్ విజయ్‌కుమార్ ఆనంద్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

## భోధనతోపాటు విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీయాలి

**: ఆర్టీసీఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు**

**చిలకలూరిపేటటౌన్, జూన్1, ప్రభాతవార్త:**

పాఠ్యాంశాల భోధనతోపాటు విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభాపాటవాలను వెలికితీయడం విద్యయొక్క లక్ష్యం కావాలని, ఉపాధ్యాయులు ఆదిశగా కృషిచేయాలని ఎపిఎస్ఆర్‌టిసి ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు అన్నారు. పట్టణంలోని గుర్రాల చావిడి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేసి ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు అంటే కేవలం ర్యాంకులు, మార్కులు వేటలా చూడటం సరికాదన్నారు. విద్యార్థులకు ప్రస్తుత కాలానికి తగినట్లు సాంకేతిక విలువలతో కూడిన విద్య అవసరమని అన్నారు. విద్యార్థుల




సామర్థ్యాన్ని అంచనావేసి వారికి తగిన రంగంలో ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించవచ్చుని తెలిపారు. అనంతరం ఆర్టీసి సంస్థ ఈడిలు కెఎస్ బ్రహ్మానందరెడ్డి, షేక్ ఆదం సాహెబ్, స్థానిక లక్కీరోడ్‌లైన్స్ యజమాని పఠాన్ యూసఫ్ ఆలీతో కలసి డిజిటల్ క్లాసులు, ప్లే రూంలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మహ్మద్ అస్లాం ద్వారకా తిరుమలరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, ఆర్టీసి కన్సల్‌టెంట్ మహ్మద్ హనీఫ్, మోడరన్ స్కూల్ డైరక్టర్ చేబ్రోలు మహేష్, పావులూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యం

**నకరికల్లు, జూన్ 1 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యమని ఎమ్మార్పీయస్ నాయకులు ఉసురుపాటి బ్రహ్మయ్య అన్నారు. గురువారం స్థానిక ఎన్‌జిఓహోంలో ఎమ్మార్పీయస్ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు గూండాల ఆనంద్, కోట సుబ్బు, గూండాల నగేష్, గూండాల రవికిరణ్, రవినూతల కోటేశ్వరరావు, నందిగాం సాగర్, మహేష్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. జూలై 7వతేదీన విజయవాడలో జరగబోయే ఎమ్మార్పీయస్ 29వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీయస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన

**నూజెండ్ల, జూన్1, ప్రభాతవార్త:**

మండలంలోని తిమ్మాపురం, రవ్వారం, బుర్రిపాలెం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీవో కట్టా నాగేశ్వరరావు పరిశీలించారు. కూలీల మస్టర్ తనిఖీ చేశారు. కొలత ప్రకారం రూ. 270 వచ్చే విధంగా కనీసం 3గంటలు పని చేయాలన్నారు.



జాబ్‌కార్డు కలిగిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అందరికీ పనుల్లోకి వచ్చే విధంగా చూసుకోవాలని చెప్పారు. పని ప్రదేశాల్లో తప్పని సరిగా వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. నీడ, మంచినీరు, మెడికల్ కిట్స్, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ఉండాలని పేర్కొన్నారు. ఎండాకాలం కాబట్టి ఉదయం 6 గంటల నుంచి 9గంటల వరకు మాత్రమే పనులు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ నాగేశ్వరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముండ్రువారిపాలెంలో 3న నూతన రామాలయ ప్రతిష్ట కార్యక్రమం

**శావల్యాపురం, జూన్1, ప్రభాతవార్త:**

మండలంలోని ముండ్రువారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 3వ తేది శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గ్రామ పెద్దలు, గ్రామస్తులు తెలిపారు. ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఈ నెల 1వ తేది నుంచి 3వ తేది వరకు



చేపట్టిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు, తీర్థ, అన్నప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## మహిళా క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని శిక్షించాలి

**వినుకొండ, జూన్1, ప్రభాతవార్త:** ఢిల్లీలో మహిళా క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీ భూషన్ చరణ్‌సింగ్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహిళా క్రీడాకారులకు మద్దతుగా అఖిల భారత కిసాన్ మహాసభ ,సీపీఐ ఎంఎల్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని



సురేష్‌మహల్ సెంటర్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మహిళా క్రీడాకారులపై వేధింపులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని దీనిని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**వినుకొండ, జూన్1, ప్రభాతవార్త:** పట్టణంలోని మార్కాపురం రోడ్డు నందు గల రావి చెట్టు రంగా బొమ్మ సెంటర్ వద్ద శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ ఉత్సవాలు ఈ నెల 1వ తేది నుంచి 3వ తేది వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం మొదటిరోజు గోపూజ, దేవాలయ ప్రదక్షిణ, మహాగణపతి పూజ, వాస్తు పూజ, మండప దేవతా హోమం తదితర విశిష్ట పూజా



కార్యక్రమాలు నిర్వహించారు. మూడో రోజు ప్రతిష్ట కార్య క్రమం పురస్కరించుకొని అత్యంత వైభవంగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు, భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. భక్తులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుకోవాలని కోరారు. సుంకర శ్రీనివాసరావు, ఆడపాల రామయ్య, సోము కోటేశ్వరరావు, ఆంజనేయులు, కొలిశెట్టి నాగేశ్వరరావు, దుర్గారెడ్డి, కొండారెడ్డి, సుంకర నాగేశ్వరరావు, సాయి, రామయ్య, వెంకటేశ్వర్లు, నాసరయ్య మున్నంగి నాయుడు తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మాలమహానాడు నూజెండ్ల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**వినుకొండ, జూన్1, ప్రభాతవార్త:**

పట్టణంలోని మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూజెండ్ల కమిటీ అధ్యక్షులుగా అందుకూరి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా చిలకబత్తిన మోహన్, కోశాధికారిగా



గుండాల రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ యేసురత్నం, పార్లమెంట్ అధ్యక్షులు విజయ్, నియోజకవర్గ ఇంచార్జ్ కీర్తిపాటి వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని మాలల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు.

## లక్ష్మయ్యను పరామర్శించిన మంత్రి అంబటి

**సత్తెనపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని 20వ వార్డుకు చెందిన కొత్త లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యానికి గురై కుదుటపడ్డాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణలు గురువారం ఆయన నివాసానికి వెళ్ళి లక్ష్మయ్యను పరామర్శించారు.



ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కరరెడ్డి, కన్సిలర్ కూకుట్ల లక్ష్మీ, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## కన్నా రాకతో తెలుగు తమ్ముళ్ళలో ఆనందం

**సత్తెనపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిగా కన్నా లక్ష్మీనారాయణను అధిష్ఠానం ప్రకటించడంతో ఆ పార్టీ కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. నియోజకవర్గంలో మంత్రి అంబటి చేస్తున్న అరాచకాలను అడ్డుకునేందుకు సరైన వ్యక్తి దొరికారని బాహాటంగా ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు. ప్రతి



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సరైన నాయకుడు తమ నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి చేరుకుంటున్నారు. కన్నాకు మిఠాయిలు తినిపించి బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరిస్తున్నారు.

## భూ సేకరణ అవకతవకలపై ఆర్డీవోకు అఖిలపక్షం ఫిర్యాదు

**సత్తెనపల్లి, జూన్ 1 ప్రభాతవార్త :** స్వచ్ఛంధ - స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మున్సిపాల్టిలో చేపడుతున్న మురుగునీరు - వర్షపునీటిని శుద్ధి చేసే కర్మాగారం కోసం సేకరిస్తున్న భూమికి సంబంధించి అవకతవకలు జరిగినట్లు అఖిలపక్షం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్‌కు పలు ఆధారాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సూచనల మేరకు స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్వచ్ఛంధ - స్వచ్ఛభారత్‌కి సంబంధించి భూమి సేకరణలో పలు అక్రమాలు జరిగాయని, వీటిని వెలికితీయాలన్నారు. వినతిపత్రాలను స్థానిక ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో కూడా అందజేశామన్నారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు కె.వి.సాంబశివరావు, బి.అప్పారావు, దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, దివ్వెల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, పెండ్యాల మహేష్, ఇర్మియా, మందడపు శ్రీనివాసరావు, దేవానంద్, రంగిశెట్టి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# వంటలో ఈ తప్పులు చేయొద్దు!



ఉద్యోగాలతో ఉదయాన్నే పరుగులు తీస్తేనే కానీ గడవని జీవితాలు మరి ఇంట్లో రకరకాలు వంటలు వండుకునే తీరికెక్కడది. అందుకే, హోటళ్ల పార్సిళ్లూ లేదా ఓ సారి వండిన ఆహారాన్నే మళ్లీ మళ్లీ వేడి చేసుకుని తినడాలూ, ఇవేకాదు, పసిపిల్లాడికి పట్టించే పాల సీసా నుంచి నిల్వ పచ్చళ్ల వరకూ..ప్రతి దానికీ ప్లాస్టిక్ కవర్లూ, డబ్బాలే ఇవన్నీ వాడితే సౌకర్యం సరే! మరి ఆరోగ్యమో? అల్సర్ నుంచి క్యాన్సర్ వరకూ అన్నింటికీ ఈ అలవాట్లే కారణమంటున్నారు వైద్యులు. వీటి గురించి మరింత లోతుగా తెలుసుకుంటే...

**అల్యూమినియం ఫాయిల్‌తో...** మధ్యాహ్నం చపాతీనో, పరాఠానో తినాలనిపిస్తుంది. అందుకోసం కాస్త ఖాళీ దొరికినప్పుడే వాటిని చేసి అల్యూమినియం ఫాయిల్‌లో చుట్టి పెట్టేస్తాం. ఇలా అయితే ఎక్కువ సేపు తేమగా, మృదువుగా ఉంటాయి. కానీ ఈ కాగితంలో చుట్టిన వేడి వేడి పదార్థాలను తిన్నా, దాంతోనే వేడి చేసి తీసుకున్నా మూత్రపిండాల వ్యాధులు, ఎముక సంబంధిత సమస్యలూ ముంచుకొస్తాయట. అలానే, వీటిల్లో ఆమ్ల స్వభావం ఉన్నవి అంటే..



వెనిగర్ , టొమాటో, చింతపండూ వంటివాటితో చేసిన వంటకాలను అస్సలు ప్యాక్ చేయకూడదు. చేస్తే అల్యూమినియం కరిగి ఆపదార్థాల్లో కలిసిపోయే ప్రమాదం ఉంది.
ఏం చేయాలి? ఆహారాన్ని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడి చేయొచ్చు. చెక్క బాక్సుల్లో మస్లిన్ వస్త్రం పరిచి భద్రపరచు కోవడం వల్ల చపాతీలు తేమను కోల్పోకుండా ఉంటాయి.

**మరిగే నూనెల్లో..** కరకరలాడే ఫ్రైలూ, వేడివేడి మిర్చిబజ్జీల వంటివి నచ్చనది ఎవరికి? వీటి తయారీకి నూనె అవసరం కాస్త ఎక్కువే. ఇలా మిగిలిన నూనెని పడేయలేక తిరిగి కూరల్లో వాడేస్తుంటారు చాలామంది కానీ, వంటనూనెని ఓసారి ఉపయోగిస్తే.. అందులోని పోషకాలన్నీ మనం వాడుకున్నట్లే. దాన్ని తిరిగి వేడిచేస్తే చెడు కొలెస్ట్రాల్‌గా మారుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాదు. ఉదరకోశ, అన్నవాహిక క్యాన్సర్లకూ కారణమవుతుంది.

**ఏం చేయాలి:** కోల్డ్‌ప్రెస్డ్ నూనెల్ని వాడుకోవాలి. మరీ ఎక్కువగా మరగబెట్టడం, వాడిన నూనెల్ని మళ్లీ మళ్లీ వాడటం మానేయాలి.

**ప్లాస్టిక్ భూతాన్ని వదిలేద్దాం...** రకరకాల రంగులూ, ఆకృతులూ, గాలి చొరని మూతలూ, తేలిగ్గా శుభ్రం చేసుకోగలిగే వీలు వంటివన్నీ వంటింట్లో ప్లాస్టిక్ డబ్బాల వాడకాన్ని పెంచేశాయి. దాంతో ఇల్లంతా ప్లాస్టిక్ మయమైపోయింది. ఇక, ప్యాకేజింగ్, ప్లాస్టిక్ ర్యాప్‌ల్లోని థాలేట్‌లు వ్యాధి కారకాలుగా మారుతున్నాయి. అలానే మైక్రోవేవ్, డిష్‌వాషర్ సేఫ్ ప్లాస్టిక్.. అని ఎంత గొప్పగా చెప్పినా ఆ వస్తువుల నుంచీ పెద్ద ఎత్తున రసాయనాలు వెలువడుతాయన్నది నమ్మి తీరాల్సిన నిజం. ముఖ్యంగా వీటిల్లో అధిక ఉష్ణోగ్రతల వద్ద వేడి చేసినప్పుడు పాలిథిలీన్, పాలీప్రొఫైలిన్ వంటివి రసాయనిక చర్య పొందుతాయి. మైక్రో ప్లాస్టిక్‌ని ఆహారం. పానీయాల్లోకి పంపుతాయి. అంతే కాదు, ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లేట్లు, గిన్నెలు కాలం గడిచేకొద్దీ సూక్ష్మ పరిమాణంలో ప్లాస్టిక్ అణువులను విడిచిపెడుతూ ఉంటాయి. కంటికి కూడా కనిపించని వాటిని మనం తెలియకుండానే తినేస్తున్నాం. ఇందుకు తాజా ఉదాహరణ అమ్మపాలల్లో ప్లాస్టిక్ జాడ కనిపించడమే. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీల అధ్యయనం ప్రకారం ప్లాస్టిక్‌లోని బైస్ఫినోల్ ఎ 'బిపిఎని గర్భిణులు మోతాదుకిమించి తీసుకుంటే గర్భస్థ శిశువు ఎదుగుదల దెబ్బతింటుంది.

**ఏం చేయాలి..** బయట ఆహారం ప్యాక్ చేసిన డబ్బాలు పునిర్వని యాగానికి పనికిరావు. గీతలూ, రంగు మారిన వాటి జోలికి పోవొద్దు. అలానే ప్లాస్టిక్‌డబ్బాల్లో నూనె, కొవ్వు పదార్థాలను నిల్వ ఉంచొద్దు. ఇక సింగిల్ యూజ్ వాటర్ బాటిళ్లే కాదు.. ప్లాస్టిక్ నీళ్ల సీసాల వినియోగానికి దూరంగా ఉండండి.
స్టీల్, గాజు, పింగాణీ చెక్క సామగ్రిని వాడుకోవచ్చు.

**వేడి చేసి తింటున్నారా?** ఆహారాన్ని వృథా చేయకూడదని కొందరు పదే పదే వేడి చేసి తింటుంటారు. ఈ అలవాటు అనేక అనారోగ్య సమస్యలకు కారణమని హెచ్చరిస్తున్నారు వైద్యులు. ముఖ్యంగా ఆకుకూరల్ని మళ్లీ మళ్లీ వేడి చేయకూడదు. చేస్తే.. వీటిల్లోని ఖనిజాలు ఆక్సిడైజ్ అవుతాయి. ఐరన్ ఆక్సీకరణ చాలా వ్యాధులు ప్రమాదాన్ని పెంచుతుంది.

**క్యారెట్‌ని మళ్లీ మళ్లీ ఉడికిస్తే..** కార్సినోజెనిక్ ప్రొటీలు విడుదలవుతాయి. అలానే మిగిలిన అన్నాన్ని మళ్లీ వేడి చేసి తినడం వల్ల పోషకాలు నశించడమే కాదు.. ఇందులోని బ్యాక్టీరియా దాన్ని విషతుల్యంగా మారుస్తుంది. ఉడికించిన గుడ్లను రీహీట్ చేస్తే నైట్రోజన్ క్యాన్సర్ కారక ఫ్రీరాడికల్స్ విడుదల అవుతాయి. చికెన్‌ను పదే పదే వేడి చేయడం వల్ల ప్రొటీన్లు విచ్ఛిన్నమై జీర్ణ ప్రక్రియ దెబ్బతింటుంది.
అందువల్ల మళ్లీ మళ్లీ వేడిచేయడాన్ని మానేయండి. ❑

# జాతీయ స్థాయిలో 'మాస్టర్ క్రాఫ్ట్స్ కళాకారిణి'గా ..

**వివిధ రాష్ట్రాల కళలను ఒకే కాన్వాస్‌పై కలిపి చిత్రీకరించారీమె. స్థానికతకు రకరకాల సంప్రదాయాలను అద్ది.. గృహాలంకరణకు కొత్త అర్థం చెప్పారు. ఈ సృజనాత్మకతనే వ్యాపారమార్గంగా మార్చుకొని దేశవిదేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారు. ఉచిత శిక్షణతో వేలాదిమంది మహిళలకు ఉపాధి కల్పిస్తూ.. జాతీయ స్థాయిలో 'మాస్టర్ క్రాఫ్ట్స్ కళాకారిణి'గా గౌరవాన్ని అందుకొన్న సుమన్ సంతాలియా మనోగతమిది..**



మాది మధ్యతరగతి కుటుంబం. బిహార్‌లోని సహిబాబాద్ గ్రామం. నాన్న ఉద్యోగి. అమ్మ గృహిణి.చదువు, ఆటలు సహా కుట్లుపని నేర్చుకొనేదాన్ని. అమ్మ చేనేత పనిచేస్తే తోడుగా ఉండి నేనూ చేసేదాన్ని బొమ్మలు వేసేదాన్ని. గృహాలంకరణపై ఆసక్తితో ఇంటిని అందంగా తీర్చిదిద్దేఅన్ని. పెళ్లైన తర్వాత మావారితో కలిసి ఢిల్లీ వచ్చేశా.

**జత చేసి చూశా..** ఓసారి క్రాఫ్ట్ మ్యూజియానికి వెళ్లినప్పుడు వర్లి ఆర్ట్ పెయింటింగ్‌ను చూశా. దాన్ని చూస్తే అలా నేనూ వేయగలను అనిపించింది. ప్రయత్నిస్తే అచ్చుగుద్దినట్లు వచ్చింది. కుటుంబ మిత్రుడొకరు చూసి అటువంటివి మరిన్ని తయారు చేయగలవా అన్నారు. అలా వర్లి చిత్ర లేఖనాలు వేయడం మొదలుపెట్టా. ఓసారి ప్రయోగం చేయాలనిపించింది. ఒక కళకు మరొక ప్రాంతీయ కళను జత కలిపి కొత్తదనాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేశా. విజయవంతమైంది. ఇలా నేను వేసే పెయింటింగ్స్‌ను తెలిసినవాళ్లు కొనేవారు. దీన్నే వ్యాపార ఆలోచనగా మార్చుకోవాలనిపించింది. అలా 1998లో మా లివింగ్‌రూంనే ఆఫీస్‌గా మార్చి ఆరుగురు మహిళలతో 'ఆకృతి క్రియేషన్స్' ప్రారంభించా. మహారాష్ట్ర-మందాన, ఛత్తీస్‌గఢ్-గోండ్ కళలన్నింటినీ ఒకే కాన్వాస్‌పై వేసేదాన్ని. ఇవి చాలామందిని ఆకట్టుకునేవి. ఏడాది తిరిగే సరికి వీటికి డిమాండ్ పెరిగింది. ఒకరిద్వారా మరొకరికి వీటి గురించి తెలుస్తూ. ఓసారి ప్రభుత్వ కార్యాలయం నుంచి పిలుపొచ్చింది. అలా నా పెయింటింగ్ ఒకటి జనపథ్‌లోని సెంట్రల్ కాటేజ్ ఎంపోరియంలో ఉందిప్పుడు.

**ఆలోచన మార్చా...** కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా. అయిదారేళ్లకు పెయింటింగ్స్‌కు ఆర్డర్లు తగ్గాయి. నేనేమీ నిరుత్సాహపడలేదు. గృహాలంకరణ కోసం పూల కూజాలు, ట్రేలు, జార్స్ సహా భోజన బల్లలు, అలమరలు, సోఫాలు, అద్దాలు, ల్యాంపుషేడ్స్, సెరామిక్స్ వంటి ఫర్నిచర్ తయారీ ప్రారంభించాం. వీటిని కళాత్మకంగా తీర్చిదిద్దడం మా ప్రత్యేకం ఇప్పుడు నా దగ్గర ఉన్న 150 మందిలో 100మందికిపైగా మహిళలే. పెపర్‌ఫ్రై, ఇటోక్రీ, సెంకరటల్ కాటేజ్ ఎంపోరియం, ఫాబ్ ఇండియా, షాపర్స్ స్టాప్ వంటి సంస్థలు మా క్లైంట్స్,



అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు వేదికగా, సొంత వెబ్‌సైట్ ద్వారా వినియోగదారుల సంఖ్య వేలకు పెరిగింది.

**రూ. 3 కోట్లు....** ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ్‌బంగాలకు చెందిన కళాకారులు మా వద్ద పనిచేస్తున్నారు. రాష్ట్రేతర ప్రాంతాల్లోనూ వర్క్‌షాపులు నిర్వహించి వేలమంది మహిళలకు శిక్షణనిస్తున్నా. మలేసియా, సౌదీ అరేబియా, దుబాయి, లండన్ వంటి ప్రాంతాలకు మా ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. గతేడాది మా సంస్థ వార్షికాదాయం రూ.3కోట్లు. ఇప్పుడు ఆభరణాలు కూడా డిజైన్ చేస్తున్నాం. వీటికి ఇటలీ, లండన్ నుంచి ఆర్డర్లు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉండే కళలను కలిపి, ఫర్నిచర్, గృహాలంకరణలకు ఉపయోగిస్తూ ఇంటిని మరింత అందంగా మార్చాలన్నదే నా లక్ష్యం. 'మాస్టర్ క్రాఫ్ట్స్ కళాకారిణి'గా 2011లో రాష్ట్రపతి చేతులమీదుగా తీసుకున్న జాతీయ పురస్కారాన్ని మరవలేను. ❑

# తలలో దురద తగ్గాలంటే..

**కొంత మంది అమ్మాయిలు ఎంత హుందాగా తయారై ఆఫీసుకు వెళ్లినా..** సాయంత్రం ఇంటికి తిరిగొచ్చేసరికి మాత్రం జుట్టు చిందరవందగా అయిపోతుంది. కారణం తలలో దురద. దీంతో ఆమె ఆఫీసు పని పైన శ్రద్ధ పెట్టలేకపోతోంది. ఇలాంటి సమస్య చాలామందే ఎదుర్కొంటుంటారు. ఎక్కువ రోజులు నూనె రాసుకోకపోవడం వల్ల మాడు పొడిబారిపోవడం, చుండ్రు, పేలు.. ఇలా పలు కారణాల వల్ల తలలో విపరీతమైన దురద పుడుతుంది. దీనివల్ల ఎప్పుడు చూసినా చేతులు తలలోకే వెళ్తుంటాయి. ఈ సమస్య తీవ్రమైతే జుట్టు పటుత్వం కోల్పోయి రాలిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి మొదట్లోనే సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. దీనికీ కొన్ని సహజసిద్ధమైన మార్గాలున్నాయి. అవేంటో చూద్దాం రండి..





**నూనె రాస్తున్నారా?..** కొంతమంది సమయం లేకనో లేదంటే జిడ్డుగా కనిపించకూడదనే ఉద్దేశంతోనో.. తలకు నూనె రాయరు. దీంతో కుదుల్లు పొడిబారిపోయి దురదకు దారి తీస్తుంది. అలాగే జుట్టు కూడా నిర్జీవమైపోతుంది. ఫలితంగా కుదుళ్లు, జుట్టు రెండూ ఆరోగ్యాన్ని కల్పోతాయి. అందుకే కొబ్బరి, బాదం, ఆలివ్.. వంటి సహజసిద్ధంగా లభించే నూనెలను తగిన మొత్తంలో కనీసం వారానికోసారైన రాసుకోవాలి. దీనివల్ల దురద తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకాదు జుట్టు కూడా పట్టులా మెరుస్తుంది.

**మసాజ్ చేయాలి..** కుదుళ్లకు సరైన రక్తప్రసరణ లేకపోవడం వల్ల కూడా మాడు ఆరోగ్యం దెబ్బతింటుంది కాబట్టి నూనె రాసుకునే ముందు దాన్ని కాస్త గోరువెచ్చగా చేసుకుని దాంతో మాడుపై కాసేపు మసాజ్ చేయాలి. దీంతో కుదుళ్లను రక్తప్రసరణ బాగా జరిగి దురద క్రమంగా తగ్గుముఖం పడుతుంది. నూనె రాసిన తర్వాత జిడ్డుగా ఉంది అనిపిస్తే.. గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేసే తతేడా మీకే తెలుస్తుంది.

**తడిగా వద్దు...** చాలామంది తలస్నానం చేసి తర్వాత జుట్టు పూర్తిగా అరకముందే గట్టిగా జడ వేసుకోవడం లేదంటే రబ్బర్ బ్యాండ్ పెట్టుకోవడం లాంటివి చేస్తుంటారు. దీనివల్ల జుట్టు మొదట్లో పూర్తిగా అరదు. దీంతో ఆ ప్రదేశంలో ఫంగస్ చేరే అవకాశాలు ఎక్కువ ఇలాంటి సందర్భాల్లో కూడా దురద వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి జుట్టు పూర్తిగా ఆరిపోకముందే గట్టిగా కట్టుకోవడం కాకుండా వదలుకోవడం లేదా చిన్న క్లిప్ పెట్టుకోవడం మంచిది.

**ఆహారం కూడా ముఖ్యమే .....** తల్లో దురద తగ్గించడంలో ఆహారానిది కూడా కీలక పాత్రే. ఈ క్రమంలో మైక్రోన్యూట్రియంట్లు అధికంగా లభించే పండ్లు, కూరగాయలు, నట్స్.. వంటివి రోజూ ఆహారంలో భాగం చేసుకోవాలి. దీనివల్ల కుదుళ్లు ఆరోగ్యంగా తయారై జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. దురద కూడా తగ్గుతుంది. ❑

# పిల్లలకు తినేటప్పుడు ఫోను ఇవ్వరాదు!



**తినే సమయంలో పిల్లలు చేసే మారం అంతా ఇంతా కాదు. కాస్తంత తినడానికి ఇల్లంతా ఉరుకులు, పరుగులు పెట్టిస్తారు. దాన్ని భరించలేక ఫోన్లు, ట్యాబ్‌లు ఇచ్చి తినిపిస్తున్నారు. దీనివల్ల వారు గ్యాడ్జెట్స్‌కు చిన్నప్పటి నుంచి బానిసలుగా మారుతున్నారు. ఈ పద్ధతి మారాలంటున్నారు నిపుణులు.**

ఫోన్లను చూస్తూ అవసరానికి మించి తినేస్తుంటారు. దీనివల్ల చిన్నవయసులోనే ఉబకాయం బారిన పడుతున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు వెనుకాడుతున్నారు. దీనివల్ల పిల్లల్లో ప్రసంగ, భాషా, సామాజిక భావోద్వేగాల అభివృద్ధిలో సమస్యలు ఎదురవుతున్నాయి.

**తగ్గించండిలా...** ఒకేసారి వాళ్ల నుంచి ఫోన్లు లాక్కున్నా, టివిలు చూడొద్దన్నా తినకుండా గోల చేస్తారు. నెమ్మదిగా గ్యాడ్జెట్స్‌ను దూరం చేయాలి.

- అందరూ ఒకేసారి కూర్చుని తినే అలవాటు చేయాలి. అలా తింటోన్న సమయంలో పిల్లలకు పెద్దవాళ్లకు చర్చ జరిగేలా ప్రోత్సహించాలి. కుటుంబ సభ్యులూ తింటున్న సమయంలో ఫోన్లు, టివి, ల్యాప్‌టాప్‌లు చూడకుండా ఉంటే మంచిది. మిమ్మల్ని గమనించే పిల్లలూ నేర్చుకుంటారు.
- అసలు స్క్రీన్ సమయం లేకుండా ఆహారం తినడం లేదని వాళ్లమీద కోప్పడితే లాభం లేదు. తినేటప్పుడు ముందు 5, 10 నిమిషాలు ఇచ్చి తరువాత తీసేసుకోండి. దీన్ని నెమ్మదిగా తగ్గించండి.
- వాళ్ల ఆకలి అవసరాలను అర్థం చేసుకోండి. కడుపు నిండినట్లు అనిపిస్తే తినమని బలవంతం చేయద్దు. గ్యాడ్జెట్స్ చూడొచ్చన్న వంకతో ఇష్టమున్నా లేకపోయినా, అవసరమున్నా లేకున్నా తింటుంటారు. అదీ మానుకోండి.
- పిల్లలు ఏం తింటున్నారో వారికి చెప్పండి తినే దానిపై అవగాహన కల్పించండి. రుచి ఎలా ఉన్నదీ అడగండి, రివ్యూ చెప్పడానికి అయినా ఆహారంపై ఆసక్తి చూపిస్తారు. ❑

# కరివేపాకు పచ్చడి



**కావలసినవి** : కరివేపాకు కట్టలు-ఐదు (చిన్నవి), ఎండుమిర్చి-పది, చింతపండు-నిమ్మకాయంత, పసుపు- అర టీస్పూన్, ధనియాలు అర టీస్పూన్, నువ్వులు-ఒక టీస్పూన్, ఉప్పు- రుచికి తగినంత, ఇంగువ - రెండు చిటికెడులు, నూనె-రెండు టీస్పూన్లు, శనగపప్పు - అర స్పూన్, మినపప్పు-అర స్పూన్, ఆవాలు-అర స్పూన్, జీలకర్ర-అరస్పూన్.

**తయారీ విధానం :** ముందుగా కరివేపాకును శుభ్రంగా కడిగి తడిలేకుండా ఆరబెట్టుకోవాలి. నువ్వుపప్పు దోరగా వేగించాలి. స్టవ్‌పై బాణలి పెట్టి నూనె వేసి కాస్త వేడి అయ్యాక శెనగపప్పు, మినపప్పు, ధనియాలు, జీలకర్ర ఆవాలు, ఇంగువ వేసి పోపు పెట్టుకోవాలి. ఆ పోపును ఒక ప్లేట్‌లోకి తీసుకుని పక్కన పెట్టుకోవాలి. అదే బాణలిలో ఎండుమిర్చి వేసి వేగించాలి. కాసేపయ్యాక కరివేపాకు వేయాలి. చింతపండు వేసి స్టవ్‌పై నుంచి దింపాలి. చల్లారాక అన్నీ కలిపి గ్రైండ్ చేసుకోవాలి. తగినంత ఉప్పు వేసుకోవాలి. కొద్ది నీళ్లు కలిపి పచ్చడి తయారీ చేసుకోవాలి. ❑

# దృఢదీక్ష



**విద్యావంతుడైన ఒక యువకుడు** తనకి ఉద్యోగం దొరకలేదని తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. 'ఎలా బతకాలి, ఎవరికోసం బతకాలి, ఎందుకోసం బతకాలి అని బాధపడుతూ సముద్రం ఒడ్డుకు చేరాడు. అక్కడ సముద్రాన్ని చూస్తూ ఓ జ్ఞాని ఇసుకలో కూర్చుని ఉన్నాడు. నిరాశ వదనంతో ఉన్న ఆ యువకుడిని జ్ఞాని పలకరించి అతడి నుంచి అన్ని విషయాలూ రాబట్టాడు. తనకన్నా తక్కువ అర్హతలున్న వారు సైతం మంచి పదవులు అలంకరించారని ఆ యువకుడు వాపోయాడు. వ్యవస్థ తనకి అన్యాయం చేసిందని, చివరికి దేవుడు సైతం శీతకన్ను వేశాడని విలపించాడు. జ్ఞాని చిన్న నవ్వు నవ్వు నీకు తెలుసో తెలియదో.. దేవుడు సహాయం చేయడానికి ఆలస్యం అవుతుందేమో కానీ పూర్తి అన్యాయం మాత్రం జరగదు. ప్రయత్నాలు విస్తృతంగా చేయ్, ఖచ్చితంగా ఫలితం వస్తుంది. అని ధైర్యం చెప్పాడు. సముద్రం నీళ్ళల్లో అస్తమిస్తున్న సూర్యుడినే చూస్తూ ఆ యువకుడు మీలాంటి జ్ఞానులు కంటి తుడుపుగా నాలుగు మంచి మాటలు చెబుతారు కానీ.. అది జరిగేదేనా? మోడువారి పోతున్న ఈ జీవితంలోకి కొత్త చిగురు తొంగి చూసేనా? అని బాధపడ్డాడు. అందుకు ఆ జ్ఞాని నువ్వు నిజంగా నీ జీవితాన్ని ప్రేమించేట్లయితే అది జరిగి తీరుతుంది. అందుకు మరింత కృషి తప్పనిసరి. ఎలాంటి పరిస్థితుల్లోనూ వ్యతిరేక ఆలోచనలను నీమదిలోకి రానివ్వొద్దు నీకొక విషయం చెప్పనా ఆకాశంలో కనిపించే సూర్యుడిని కొన్ని వేల సంవత్సరాలుగా భూమి ప్రేమిస్తోందట. అయినా ఇప్పటివరకు అది సూర్యుడిని చేరుకోలేదు. అందుకని అది నిరాశ చెందలేదు. తన ప్రయత్నము మానలేదు. అది జరగదేమో అన్న అనుమానమే లేకుండా క్షణ క్షణం.. నిరంతరం అది శ్రమిస్తూనే ఉంది. ప్రస్తుతం నీకు ఉండాల్సింది భూమికున్నంత దృఢదీక్ష. మరికొంత కాలం ప్రయత్నించు. నీవనుకున్నది జరిగి తీరుతుంది. అని చెప్పి భుజం తట్టాడు. ఇంతలో ఓ సముద్రపు అల అతడి కాళ్లను తాకింది. దాన్ని చూస్తూ అతడు నిజమే.. సముద్రపు అలలు ఎడతెరపి లేకుండా వస్తూనే ఉంటాయి. ఒడ్డు మాత్రం వాటిని చూసి వణకదు, బెణకదు. ఏమి జరిగితే అది జరగనీ అన్నట్లు అది సాక్షిభూతంగా మాత్రమే ఉంటుంది. మనుషులమైన మనకి కష్టాలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. మనం వాటికి భయపడకూడదు. అని తనకు తానే ధైర్యం చెప్పుకుని ఉద్యోగాన్వేషణకోసం అక్కడి నుంచి బయలుదేరాడు. ఆరునెలల తర్వాత ఆ యువకుడు చిరునవ్వు నవ్వుతూ జ్ఞాని వద్దకు వచ్చాడు. మంచి కొలువు దొరికిందని చెప్పి ఫలపుష్పాదులతోపాటు స్వచ్ఛమైన తేనెను అందించి ఆశీర్వాదం తీసుకున్నాడు.

-ఆర్.సి.కృష్ణస్వామిరాజు

ఆధ్యాత్మికం

# జాబ్ కుటుంబం కోసమే..

**దేశంలో 67శాతం మంది మహిళలు తమ కుటుంబా లకు ఆర్థికంగా దన్నుగా ఉండటం కోసమే ఉద్యోగాలు చేస్తున్నట్లు తేలింది. ఆర్థిక విషయాలపై ఉద్యోగినుల అవగాహనను గుర్తించడానికి చేపట్టిన ఈ అధ్యయనం ఇంకా ఏం చెప్పిందంటే..**



మన దేశంలో టైర్ 1, టైర్ 2 మెట్రో నగరాల నుంచి సేకరించిన డేటా ప్రకారం ఉద్యోగినులు తమ సంపాదనను ఇంటి బడ్జెట్‌కు ఎక్కువ శాతం కేటాయిస్తున్నారు. కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కోసంమే 67 శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు. మొత్తం 10వేల మంది ఉద్యోగినుల నుంచి సమాచారాన్ని సేకరించారు. ఢిల్లీలో 70 శాతం మంది ఉద్యోగినులు ఆదాయాన్ని కుటుంబాలకే అందిస్తున్నట్లు చెప్పారు. మిగతా వాళ్లు సగం కుటుంబ ఖర్చులకిచ్చి మిగతాది పొదుపు చేస్తున్నట్లు తెలిసింది. వీరంతా కుటుంబ ఖర్చులు, ఆర్థిక సంబంధిత విషయాల్లోనూ ఎక్కువగా పాలు పంచు కుంటా మని చెప్పారు. ఆర్థిక విషయాల్లో అవగాహన పెంచుకుంటు న్నారు. 21-65 వయసులోపు గృహిణులు, వ్యాపార వేత్తలపైనా అధ్యయనం చేశారు. వీరిలో మూడోవంతు కనీసం ఇంటి ఆర్థిక వ్యవహారాల్లో పాల్గొనడానికి కూడా వెనుకాడుతున్నారు. వ్యాపారవేత్తలు తమ వ్యక్తిగత ఆర్థిక భద్రతపై అవగాహనను పెంపొందించు కోవడానికి సదస్సులకు హాజరు కావడం, నిపుణుల సలహాల కోసం ముందడుగు వేస్తున్నట్లు తెలిసింది. అమెరికాలో ఇదే విషయంపై చేపట్టిన సర్వే ఫలితాలు కూడా దాదాపు మన దేశంలో వచ్చిన ఫలితాలకు దగ్గరగా ఉన్నాయి. గతంలో కూతురి సంపాదనను తీసుకోవడానికి వెనుకడుగు వేసేవారు. ఉద్యోగమంటే పురుషుడి బాధ్యత అనేవారు. ఆ పరిస్థితి మారింది. ఉద్యోగానికి లింగ భేదం లేదు. స్త్రీ పురుషులిద్దరూ అన్ని రంగాల్లోనూ సమానంగా అడుగుపెట్టి కుటుంబ ఆర్థిక బాధ్యతలనూ పంచుకోవడం ప్రత్యేకంగా కనిపిస్తోంది. ❑

# అజ్వా ఖర్జూరంలో పోషకాలు ఎన్నో..

**తీయని ఖర్జూరాలంటే ఇష్టపడనిదెవ్వరు? అయితే ఖర్జూరాల్లో చాలా రకాలు ఉంటాయి. వాటిల్లో అజ్వా రకం చాలా ప్రత్యేకం. అరుదుగా దొరికే ఈ పండు పోషకాల పరంగానూ ప్రత్యేకమే.**



. అజ్వా ఖర్జూరాలు సౌదీ అరేబియాలోని మదీనాలో మాత్రమే పండుతాయి. స్వయంగా భగవంతుడే ఈ చెట్లని నాటాడని స్థానికులు నమ్ముతారు. తేనెలో ముంచినట్టు తీయగా ఉండే పండ్లు పోషకాలకు పెట్టింది పేరు. అధిక మొత్తంలో పీచుని అందిస్తూ రక్తహీనతని నివారిస్తాయీ పండ్లు. మహిళల్లో సంతాన సాఫల్యతని పెంచడంతోపాటు.. అందమైన చర్మాన్ని అందిస్తాయి. చర్మవ్యాధులనుంచి ఉపశమనం పొందొచ్చు. ఆందోళన దూరం చేసి.. మనసుని ప్రశాంతంగా ఉంచుతాయి. కడుపులో నులిపురుగులని దూరం చేస్తాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం రాకుండా చేస్తాయి. ❑

# రెజ్లర్లకు న్యాయంచేయాలని రాష్ట్రపతిని కలుస్తాం

## సంయుక్తకిసాన్‌మోర్చా సమితి నేత రాకేష్ తికాయత్

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశరాజధానిలో నిరసనలు తెలుపుతున్న రెజ్లర్లకు సంయుక్తకిసాన్‌మోర్చా, ఖాప్ పంచాయిత్ నేతలు సంపూర్ణ మద్దతునుప్రకటించారు. రెజ్లర్లు తమ పతకాలను



గంగలో కలిపి వేసే నిర్ణయానికి పోవద్దని, రాజీలేని పద్దతిలోనే తాము రెజ్లర్లకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు రైతు నాయకుడు రాకేష్ తికాయత్ వెల్లడించారు. అవసరం అయితే తాము భారత రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందచేస్తామని, రాష్ట్రపతి జోక్యం కోరతామని చెప్పారు. ఢిల్లీ సరిహద్దుల్లోనిముజఫర్‌నగర్‌లో జరిగిన మెగా సమావేశంలో ఆయన సభికుల నుద్దేశించి ప్రసంగించారు. మరోపక్క ఢిల్లీ పోలీసులు రైతుసంఘాల నేతలు ఢిల్లీలోని రెజ్లర్ల నిరసనల వద్దకు వస్తున్నారన్న సమాచారంతో ఢిల్లీ నలుమూలలా ఉన్న సరిహద్దులవద్ద ఆంక్షలు విధించారు. సమగ్ర తనిఖీలతోనే వాహనాలను పంపిస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనాసరే రెజ్లర్ల న్యాయమైన డిమాండ్ పరిష్కరించేంతవరకూ తాము వారిని వెన్నంటే ఉంటామని పేర్కొన్నారు. గంగాలో నిమజ్జనం కంటే వాటిని వేయలం వేయాలని అలాచేస్తే మొత్తంప్రపంచం వేలం లోకి రాకుండా వారిని నిలు వరించి మద్దతిస్తుందని తెలిపారు. మీరు రెజ్లర్లకు ఎందుకు మద్దతి స్తున్నారన్న అంశంపై మాట్లాడుతూ రెజ్లర్లవి న్యాయమైన డిమాండ్లని, బీహార్‌లో లాలూ యాదవ్ కుటుంబాన్ని ముక్కలు చేసారని, ములాయంసింగ్ యాదవ్‌కుటుంబం లోను చిచ్చు రేపారని, ఇపుడు రాజస్థాన్‌లోకూడా కొనసాగిస్తు న్నారని రైతు నేతలు వెల్లడించారు. రెజ్లర్ల నిరసనపై ఢిల్లీపోలీసులు ఉక్కుపాదం మోపి అణిచి వేత చర్యలపై రెజ్లర్లు తీవ్ర నిరసన తెలు పుతూ తమ పతకాలను గంగలో కలిపివేస్తా మంటూ హరిద్వార్‌కు బయలుదేరారు. తికాయత్ జోక్యంతోనే వారంతా ఆగిపోయారు. జనవరి నుంచి రెజ్లర్లు యుద్ధంతరహాలో ఆందో ళన చేస్తున్నా బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌పై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని అన్నారు. ఏడుగురు అథ్లెట్లను లైంగికంగా వేధించారని, వారిలో ఒక మైనర్‌కూడా ఉందని వారు ఆరోపిస్తున్నారు. బిజెపి ఎంపి కూడా అయిన బ్రిజ్‌భూషణ్ తనపై నమోదుచేసిన ఆరోపణలు రుజువైతే ఎలాంటి శిక్షకైనా తాను సిద్ధమేనని పేర్కొంటున్నారు. ఏ ఒక్క ఆరోపణ రుజువు చేసినా నేనే ఉరి వేసుకుంటానని ప్రకటించారు. ఏ ఆధారం ఉన్నా వాటిని కోర్టులోనే అందచేయండని తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పోలీసు దర్యాప్తు ముగిసేంత వరకూ వేచి ఉండాలని, ఎలాంటి అవాంఛిత చర్యలకు పాల్పడవద్దని కేంద్రం హెచ్చరించింది. కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ ఢిల్లీపోలీసు దర్యాప్తు ముగిసేంత వరకూ వేచి ఉండాలని కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. ఢిల్లీపోలీసులు ఇప్పటికే సుప్రీంకోర్టుకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారని, విచారణ పూర్తి అయ్యేంత వరకూ ఎలాంటి అనుచిత చర్యలకులోను కావద్దని, క్రీడలు, క్రీడాకారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని చెప్పారు.

# అత్తాకోడళ్ల మధ్య చిచ్చు పెడుతున్న కర్ణాటక 'గృహలక్ష్మి'



**బెంగళూరు, జూన్ 1:** గృహలక్ష్మి పథకం కింద ప్రతి ఇంటిలోని మహిళా కుటుంబ పెద్దకు నెల నెల రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం అందచేసే పథకానికి కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. అయితే ఈ పథకం చాలా ఇళ్లలో అత్తాకోడళ్ల మధ్య చిచ్చురేపుతోంది. ప్రభుత్వం అందచేసే రూ.2,000 ఎవరికి అందుతుందనేది పెద్ద సమస్యగా మారింది. మహిళా కుటుంబ పెద్దకు నెలవారీ ఆర్థిక సాయం అందచేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టమైన అర్హత ప్రమాణాలు లేకపోవడం వల్ల కుటుంబాల్లో గందరగోళం మరింత పెరిగింది. ఈ విషయమై మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్‌ను ప్రశ్నించగా ఆర్థిక సాయం ఎవరికి చెందుతుందనేది కుటుంబం తీసుకునే నిర్ణయం అని చెప్పారు. అయితే భారతీయ సంప్రదాయం మహిళా కుటుంబ పెద్దగా అత్త పరిగణిస్తున్నందున ఆమె అర్హురాలని మంత్రి స్పష్టం చేశారు. ఒకవేళ ఆమె అంగీకరిస్తే కోడలికి ఇవ్వవచ్చని హెబ్బాల్కర్ అన్నారు. పిడబ్ల్యుడి మంత్రి సతీశ్ జార్కిహోళి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళా, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి అభిప్రాయంతో ఏకీభవించారు. కుటుంబపెద్ద ఎవరు అనే విషయంలో ఏకాభిప్రాయం లేకపోతే సాయాన్ని అత్త, కోడలు సమానంగా పంచుకోవాలని మహిళా హక్కుల కార్యకర్తలు చెబుతున్నారు. ఇలా చేస్తే కుటుంబంలో సమస్యలు ఉండవని మహిళా హక్కుల కార్యకర్త సి నాగరత్న అన్నారు. ఈ విషయంలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం చాలా కష్టమని, అత్త, కోడలు ఇద్దరికీ ప్రభుత్వ సొమ్ము ఇవ్వాలని మరో కార్యకర్త తెలిపారు. మరో వైపు శిశు అభివృద్ధి శాఖ ఇంకా విధివిధానాలపై చర్చించనందున పథకం అమలులో నిబంధనలు షరతుల గురించి మాట్లాడటం చాలా తొందరపాటు అవుతుందని హెబ్బాల్కర్ అన్నారు. కేబినెట్ సమావేశం తర్వాత కొంత స్పష్టత వస్తుందన్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల సమయంలో ప్రకటించిన గ్యారెంటీలపై మేధోమథనం మొదలైంది.

# ప్రపంచదేశాల్లో 68.97కోట్లకుపెరిగిన బాధితులు

## 68.85 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జూన్ 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రోజురోజుకూ కొత్తకేసులు పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 68.97 కోట్లమందికి వైరస్‌సోకి 68.85 లక్షలమంది చనిపోయారు. మరో 38,055 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.94 కోట్లమందికిసోకగా వారిలో 20.61 లక్షలమందిచనిపోయారు. మరో 5734 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.40 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.33 లక్షలమంది చనిపోయారు. మరో 6208 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,350 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే 13.56 లక్షలమందిచనిపోయారు. మరో 9.07 లక్షలమంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.07 లక్షలమంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లో ఉన్నట్లు ఆదేశాలు పేర్కొంటున్నాయి. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,777 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,508 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.43 కోట్లకుపైగా బాధితులు ఉన్నట్లు తేలింది.

# ప్రపంచాన్ని భయపెడుతున్న చైనా సీక్రెట్ పోలీస్‌స్టేషన్లు!



**బీజింగ్, జూన్1:** రహస్య పోలీస్‌స్టేషన్లలను మూసివేయాలని ప్రపంచదేశాలు మళ్లీ చైనాని కోరాయి. యూరప్, ఉత్తర అమెరికాలోని అనేక దేశాల ప్రభుత్వాలు చైనా రహస్య పోలీస్ స్టేషన్లు తమ దేశాల్లో నిర్వహిస్తున్న కార్యకలాపాలపై ఫోకస్ పెట్టాయి. చైనా మాత్రం వాటిని సర్వీస్ స్టేషన్లు అంటోంది. స్కాములు, అక్రమాలు చేసి తమదేశం నుంచి విదేశాలకు పారిపోయే వ్యక్తుల్ని పట్టుకునేందుకు చైనా చాలా దేశాల్లో సీక్రెట్ పోలీస్ స్టేషన్లను నిర్వహిస్తోంది. కానీ వీటిని సర్వీస్ స్టేషన్లు అని మాత్రమే పిలుస్తోంది. ప్రపంచదేశాల ఆలోచన మరోలా ఉంది. విదేశాల్లో ఉన్నవారు చైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా, వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నా, అలాంటి వాళ్లను బ్లాక్‌మెయిల్ చేసేందుకే చైనా ఈ పోలీస్‌స్టేషన్లను కలిగిఉందని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. వీటి ద్వారా చైనా తమ దేశస్తులను బెదిరిస్తోందని, వారి కుటుంబ సభ్యులను బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆరోపిస్తున్నాయి. ఈ రహస్యపోలీస్‌స్టేషన్లను చైనా వెంటనే మూసివేయాలని అమెరికా, కెనడా, జర్మనీ సహా చాలా దేశాలు తాజాగా డిమాండ్ చేశాయి. ఈ స్టేషన్లను అడ్డం పెట్టుకుని డ్రాగన్ దేశం అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ప్రపంచదేశాలు ఆరోపిస్తున్నాయి. ఇటీవల కెనడా, మాంట్రియల్‌లోని రెండు చైనా రహస్య కేంద్రాలపై కెనడా ప్రభుత్వం పరిశోధనలు చేసింది. దాంతో చైనా దేశవ్యాప్తంగా ఇలాంటి రహస్య పోలీస్‌స్టేషన్లను కలిగి ఉండవచ్చని అభ్యంతరం వ్యక్తం చేసింది. మాంట్రియల్‌ఘటనకు నెల ముందు మరొకటి జరిగింది. న్యూయార్క్ మాన్‌హట్టన్‌లోని చైనా టౌన్‌లో ఓ కమర్షియల్ కాంప్లెక్స్ వెనుక రహస్య పోలీస్ స్టేషన్‌ని నడుపుతున్నారనే ఉద్దేశంతో అమెరికా పోలీసులు ఇద్దరు న్యూయార్క్ వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారికి చైనా మూలాలున్నాయని గుర్తించింది. సర్వీస్ స్టేషన్లు అక్రమాలకు పాల్పడుతున్నాయని వస్తున్న ఆరోపణలను చైనా ఖండించింది. మూసివేసేందుకు ఆసక్తి చేపడం లేదు. ఈ స్టేషన్ల అంశం ఆశ్చర్యం కలిగిస్తోందని కొందరు విశ్లేషకులు అంటున్నారు. మానవహక్కుల సంస్థ సేఫ్‌గార్డ్ డిఫెండర్స్ ఒక రిపోర్టును విడుదల చేసింది.

# కీవ్‌పై రష్యా క్షిపణుల వర్షం - ముగ్గురి మృతి


**మాస్కో, జూన్ 1:** మాస్కోపై డ్రోన్ దాడులు జరిగిన మర్నాడే రష్యా తీవ్రంగా స్పందించింది. కీవ్‌పై గురువారం ఉదయం భారీ ఎత్తున క్షిపణి దాడులను చేసింది. దాదాపు 10కిపైగా క్షిపణులను గురువారం తెల్లవారుజామున ప్రయోగించింది. ఈ దాడుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో తొమ్మిదేళ్ల చిన్నారి కూడా ఉన్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. గత నెల కీవ్‌పై రష్యా 17 దాడులు చేసింది. వీటిల్లో చాలావరకు రాత్రి వేళల్లో చోటు చేసుకొన్నవే. తాజా దాడులకు సంబంధించిన చిత్రాలను ఉక్రెయిన్ అధికారులు విడుదల చేశారు. యుద్ధం



మొదలైన తర్వాత ఇటీవల కాలంలో రష్యా ఆత్మాహుతి డ్రోన్లు, క్రూజ్ క్షిపణులను ఎక్కువగా వాడుతోంది. ముఖ్యంగా ఉక్రెయిన్ ఎదురు దాడి చేస్తోందని అంచనా వేయడంతో ఆ దేశ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ దాడులను చేస్తోంది. మరోవైపు బుధవారం ఉక్రెయిన్ జరిపిన షెల్లింగ్ కారణంగా లుహాన్స్క్ ప్రాంతంలో ఓ కోళ్లఫారం వద్ద ఐదుగురు చనిపోగా, 19 మంది గాయపడినట్లు రష్యా పేర్కొంది. ఇక గురువారం తెల్లవారుజామున బెల్గొరోడ్ సమీపంలోని షెబెకినో వద్ద ఉక్రెయిన్ జరిపిన దాడిలో ఇద్దరు గాయపడ్డారని ఆ ప్రాంత గవర్నర్ టెలిగ్రామ్ ఛానెల్‌లో పేర్కొన్నారు. రాత్రి వేళ దాదాపు గంటన్నర పాటు ఉక్రెయిన్ దళాలు షెల్లింగ్ చేసినట్లు పేర్కొనా్నరు. అమెరికా నుంచి మరో 300 మిలియన్ డాలర్ల ప్యాకేజీ ఉక్రెయిన్‌కు అందనుండడంపై రష్యా మండిపడింది. తమను వ్యూహాత్మకంగా ఓడించాలనే లక్ష్యంతో ఇలా చేస్తోందని పేర్కొన్నారు. ఇదే సమయంలో వారి మిత్రదేశాలకు ఆయుధాలు సరఫరా చేసి, అనవసరమైన పనులను అమెరికా ప్రోత్సహిస్తోందన్నారు. ఈ మేరకు అమెరికాలోని రష్యా రాయబారి ఆంటోనీ ఆంటనోవ్ వెల్లడించారు. బుధవారం బైడెన్ ప్రకటన వెలువడిన తర్వాత రష్యా ఈ విధంగా స్పందించింది.

# ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఆప్‌కు మద్దతిస్తాం

## తమిళనాడుసిఎం స్టాలిన్‌తో ఆప్ సిఎం కేజ్రీవాల్ భేటీ



**చెన్నై:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా బలాన్ని కూడగట్టేపనిలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ విస్తృత పర్యటనలు చేసి వివిద పార్టీల అదినేతలను కలుస్తున్నారు. ఈక్రమంలోనే తమిళనాడు సిఎం స్టాలిన్‌ను కలిసి మద్దతు కోరగా ఆయన అందుకు సానుకూలంగా స్పందించారు. ఢిల్లీలో ఆధిపత్యంకోసం ప్రయత్నించిన కేంద్రానికి సుప్రీంకోర్టులో చుక్కెదురవడంతో ఈ తీర్పునకు వ్యతిరేకంగా ఆర్డినెన్స్‌ను తెచ్చింది. ఈ బిల్లును ఉభయసభల్లోప్రవేశపెట్టి ఆమోదం పొందాలనిచూస్తున్న కేంద్రానికి లోక్‌సభలో బిల్లు ఆమోదింపచేయడం పెద్దకష్టం కాదు. కానీ రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదించాలంటేమాత్రం 93గా ఉన్న వారి బలం సరిపోదు. ప్రతిపక్షాలమద్దతుకూడా కావాలి. కానీ ఢిల్లీసిఎం అరవింద్‌కేజ్రీవాల్ ఎలాగైనాసరే కేంద్రానికి అడ్డుకట్ట వేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే బీహార్‌సిఎం నితీష్, డిప్యూటిసిఎం తేజస్వియాదవ్, శివసేన అధినేత ఉద్ధవ్‌ఠాక్రే, బెంగాల్‌సిఎం మమతా బెనర్జీల మద్దతును కూడగట్టిన కేంజ్రీవాల్ పంజాబ్‌సిఎం భగవంత్‌మాన్‌తోకలిసి తమిళనాడు సిఎం స్టాలిన్‌తో భేటీ అయ్యారు. అందుకు స్టాలిన్‌సైతం సుముఖంగా స్పందించడంతో కేజ్రీవాల్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత ప్రయత్నంలో ఢిల్లీ సిఎం జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌ను కూడా కలిసి మద్దతు కోరనున్నారు.



# ఇలాంటివి సాధ్యమని నేను ఊహించలేదు: రాహుల్

**వాషింగ్టన్, జూన్ 1:** రాజకీయాల్లోకి వచ్చిన కొత్తల్లో లోక్‌సభ సభ్యత్వం రద్దును తాను ఊహించలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో భారత సంతతి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానిపై బుధవారం రాహుల్ విమర్శలు చేసిన విషయం విదితమే. తాజాగా కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్‌లో మాట్లాడుతూ, 'నేను రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సమయంలో వేటిని ఎదుర్కోవాల్సి వస్తుందో అస్సలు ఊహించలేదు. అసలు ఇలా జరుగుతుందని అసలు అనుకోలేదు. కానీ ఆ తర్వాత దీనిని నాకు లభించిన పెద్ద అవకాశంగా భావించా. నాకు లభించిన వాటిల్లో ఇదే పెద్ద అవకాశం. రాజకీయాలంటే అలానే ఉంటాయి' అన్నారు. ఇక భారత్ జోడో యాత్రపై రాహుల్ గాందీ మాట్లాడుతూ, 'ఈ కథ ఆరు నెలల క్రితం మొదలైంది. అప్పట్లో మేం ఇబ్బందులు పడుతున్నాం. ప్రతిపక్షాలన్నీ చిక్కుల్లో ఉన్నాయి. అధికార పక్ష ఆర్థిక ఆధిపత్యం, సంస్థాగత పెత్తనం నడుస్తున్నాయి. మా దేశంలోనే మేం ప్రజాస్వామ్య పోరాటం చేయడానికి అవస్థలు పడుతున్నాం. ఆ సమయంలో భారత్ జోడో యాత్ర చేయాలని నిర్ణయించుకున్నాను' అని పేర్కొన్నారు.

స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో భారత్ నుంచి వచ్చిన విద్యార్థులతో సత్సంబంధాలు కొనసాగించాలని అనుకుంటున్నట్లు వెల్లడించార. వారితో తాను ముచ్చటించడానికి ఇది మంచి సమయమని అభిప్రాయపడ్డారు. భారత్-చైనా సంబంధాలు అంత సులువుకాదని, కఠినంగా ఉండబోతున్నాయని రాహుల్ అభిప్రాయపడ్డారు. భారత్‌ను వెనక్కి నెట్టడం చైనాకు సాధ్యం కాదని చెప్పారు. దేవుడి కంటే తమకే ఎక్కువ తెలుసని భారత్‌లో కొంతమంది భావిస్తుంటారని, అలాంటి ఓ ప్రత్యేక మనిషిగా ప్రధాని మోడీ నిలుస్తారని రాహుల్ గాంధీ బుధవారం ఎద్దేవా చేసిన విషయం విదితమే.

# కొండచరియలు విరిగిపడి చిక్కుకుపోయిన 300 మంది యాత్రికులు

**డెహ్రాడూన్, జూన్ 1:** ఉత్తరాఖండ్‌లో పర్యటిస్తోన్న వారికి మరోసారి కొండచరియలు తీవ్ర అంతరాయం కలిగించాయి. భారీగా కొండచరియలు విరిగిపడడంతో 300 మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. వాటి వల్ల రాష్ట్రంలోని పితోరాగఢ్ జిల్లాలోని లఖన్‌పూర్ సమీపంలోని లిపులేఖ-తవఘాట్ రహదారి 100 మీటర్ల మేర కొట్టుకుపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రయాణికుల రాకపోకల కోసం రెండు రోజుల తర్వాత ఈ రోడ్డును తెరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రకు ఈసారి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. మంచుకొండల్లో ప్రయాణానికి అక్కడక్కడా వీరికి కొంత అసౌకర్యం కలుగుతున్నట్లు తెలుస్తోంది. నవంబరు రెండోవారం వరకూ ఈ యాత్ర ఉంటుంది. ఈ సమయంలో కొండచరియలు విరిగిపడడం ఆందోళనకరగంగా మారింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. అల్మోరా, చమోలీ, చంపావత్, దేహ్రాదూన్, హరిద్వార్, గర్వాల్, నైనిటాల్, రుద్రప్రయాగ, తెహ్రీ గర్వాల్, పితోరాగఢ్, ఉద్దమ్ సింగ్ నగర్, ఉత్తరకాశీ జిల్లాల్లో తుఫాన్, ఉరుములతో కూడిన వర్ష సూచనలు ఉన్నాయని పేర్కొంది. అలాగే యాత్రికులంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని పోలీసులు అడ్వైజరీ జారీచేశారు. 'అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండండి. సురక్షిత ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయండి. యమునోత్రి, గంగోత్రి యాత్రకు వచ్చే ప్రయాణికులు వాతావరణ సూచన తర్వాతే తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలి. వెంట రెయిన్ కవర్, గొడుగు, వెచ్చని వస్త్రాలు ఉంచుకోవాలి' అని అందులో పేర్కొన్నారు.

# మణిపూర్ డిజిపి బదలీ కొత్త డిజిపిగా రాజీవ్‌సింగ్

## శాంతిభద్రతలకోసం రెండు కమిటీల ఏర్పాటు

## 'వెంటనే ఆయుధాలు అప్పగించండి': అమిత్ షా వార్నింగ్

**ఇంఫాల్, జూన్ 1:** కొన్ని రోజులుగా మండిపోతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే ఆ రాష్ట్ర పర్యటనలో ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా శాంతిని నెలకొల్పేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మణిపుర్‌లో చెలరేగిన ఘర్షణలను హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ విచారణ జరుపుతుందని వెల్లడించారు.ప్రస్తుత డిజిపి పి.డైన్గల్‌ను హోంశాఖకు బదిలీచేసి ఆయన స్థానంలో సిఆర్‌పిఎఫ్ ఐజిగా వ్యవహరించిన త్రిపుర ఐపిఎస్ క్యాడర్‌కు చెందిన రాజీవ్‌సింగ్‌ను కొత్త డిజిపిగా నియమించారు. ఇక్కడ ఉన్న గిరిజన తెగలకు



ఎటువంటి సబంధం లేని తటస్థ వర్గానికి చెందినవారిని డిజిపిగా నియమిస్తే శాంతిభద్రతలను సత్వరమే కట్టడిచేయవచ్చన్న లక్ష్యంతోనే డిజిపిని బదిలీచేసారు. అలాగే ఈ హింసకు సంబంధించిన ఆరు కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ దర్యాప్తు చేస్తుందని చెప్పారు. మరోపక్క మిలిటెంట్లకు తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. 'దాదాపు నెలరోజులుగా మణిపుర్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఘర్షణల్లో తమవారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలియచేస్తున్నాను. గత మూడు రోజులుగా నేను ఇంఫాల్, మోరె, చురాచాంద్‌పుర్ సహా పలు ప్రాంతాల్లో పర్యటించాను. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పే దిశగా స్థానిక అధికారులతో మాట్లాడాను. ఈ ఘటనలపై దర్యాప్తు జరిపేందుకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఓ కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దానిపై త్వరగా ప్రకటన చేస్తాం. అలాగే మణిపుర్ గవర్నర్ నేతృత్వంలోని పిస్ కమిటీని ఏర్పాటు చేశాం. ఈ ఘటనల వెనక కుట్రలను గుర్తించేందుకు ఉన్నతస్థాయి సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాం. ఈ దర్యాప్తు పూర్తి తటస్థంగా ఉంటుందని హామీ ఇస్తున్నా. అలాగే మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.10 లక్షల పరిహారాన్ని అందిస్తాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు హోం శాఖకు చెందిన ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తారు' అని మంత్రి వెల్లడించారు. అలాగే ఎవరి చెంత అయినా ఆయుధాలు ఉన్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అమిత్ షా హెచ్చరించారు. నకిలీ వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని పౌరులను అభ్యర్థిస్తున్నాను. ఆయుధాలు కలిగి ఉన్నవారు వెంటనే వాటిని పోలీసులకు అప్పగించాలి. నేటి నుంచి కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఎవరి వద్ద అయినా ఆయుధాలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. మణిపుర్ గత కొన్ని రోజులుగా హింసాత్మకంగా మారిన విషయం విదితమే. ఎస్టీ హోదా కోసం మెయిటీలు చేసిన డిమాండ్‌కు మణిపుర్ వ్యాలీ ప్రాంతానికి చెందిన చట్టసభ్యుల నుంచి మద్దతు లభించింది. దీంతో గిరిజన ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇది ఘర్షణకు దారితీసింది. మణిపుర్ జనాభాలో 53శాతం మంది మెయిటీ వర్గానికి చెందిన వారే.

మణిపుర్ వ్యాలీలో వారి ప్రాబల్యం ఎక్కువ. బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వస్తోన్న అక్రమ వలసదారులతో తాము సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్టీ హోదా విషయంలో మెయిటీలు, గిరిజనులకు మధ్య జరిగిన ఘర్షణల్లో పదుల సంఖ్యలో మరణాలు నమోదయ్యాయి. అలాగే ఆయుధాలతో తిరుగుతున్న పదుల సంఖ్యలో మిలిటెంట్లను భద్రతా బలగాలు కాల్చిచంపినట్లు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రకటించారు. అలాగే మణిపూర్‌ప్రజల్లో భయాందోళనలను త ఒలగించి శాంతిని నెలకొల్పేందుకు గవర్నర్ అనసూయా ఉయికీ నేతృత్వంలో మరో కమిటీని ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. ఈ కమిటీలో అన్ని రాజకీయ పార్టీలప్రతినిదులు మైతీ, కుకీ వర్గాలప్రతినిధులతోపాటు ప్రజాసంఘాల నాయకులు కూడా ఉంటారని హోంమంత్రి తెలిపారు.

# డెట్‌సీలింగ్ ఎత్తివేతకు షరతులతో ఆమోదం

## రిపబ్లికన్ల మద్దతుతర్వాత సెనేట్‌కు వెళుతున్న బిల్లు

**వాషింగ్టన్, జూన్ 1:** అగ్రరాజ్యం అమెరికా ఎట్టకేలకు చెల్లింపులు బకాయి సంక్షోభం నుంచి బయటపడింది. షరతులతో కూడిన డెట్‌సీలింగ్‌ను ఎత్తివేతకు రిపబ్లికన్లు సభలో ఆమోదం తెలిపారు. ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ డెమొక్రాట్ల తరపున బైడెన్ ఎంపిలమధ్య కుదిరిన సయోధ్య యత్నాలు, కొన్ని కీలక





అంశాలపై కోతలు ఉండాల్సిందేనన్న రిపబ్లికన్ల షరతులకు బైడెన్ సర్కారు అంగీకారానికి రావడంతో డెట్‌సీలింగ్ సడలింపులకు ఆమోదం తెలుపుతూ సెనేట్ ఆమోదంకోసం పంపించింది. తొలినుంచీ కూడా ప్రతినిధులసభలో రిపబ్లికన్లు పూర్తి అతివాదంతో వ్యవహరిస్తుండటంవల్ల ఈ సంక్షోభం పరిష్కరించకపోతే అమెరికా మొత్తం రుణసంక్షోభం ఎదుర్కొంటుందని ఆర్థికమంత్రి జన్నెట్ ఎల్లెన్ కూడా హెచ్చరించారు. ప్రతినిధులసభలో 314:117 ఓట్లతో ఈ బిల్లు ఇపుడు సెనేట్‌కు ఆమోదంకోసం ఈ వారంతాంలోనే పంపిస్తారు. మెక్‌కార్తీ తన పార్టీప్రతినిదులను అమెరికాకు కొత్త ఆశలు కల్పించాలని ఒత్తిడి తెస్తూ వచ్చారు. బడ్జెట్‌కోతలు ఉండాలని రిపబ్లికన్లు ఎక్కువ డిమాండ్‌చేస్తున్నారు. ప్రతినిధులసభ స్పీకర్ మెక్‌కార్తీ ఈ సంక్షోభం తెరదించేందుకు కృషిచేస్తారని ముందునుంచీ బైడెన్ ఆశతో ఉన్నారు. అందుకోసమే బైడెన్ శ్వేతసౌధంలోని ఉన్నతస్థాయి అధికారులను అమెరికా పార్లమెంట్ యుఎస్ క్యాపిటల్‌కు పంపించారు. మెక్‌కార్తీ కృషికూడా రిపబ్లికన్లను ఎక్కువశాతం ఒప్పించేందుకే శాయశక్తులా ప్రయత్నాలుచేయడంతో వృద్ధులు ఇతరులకు కల్పించే సామాజిక భద్రత పథకాలను కొనసాగించాలని నిర్ణయించారు. వచ్చే సోమవారంనుంచి బిల్లుకు ఆమోదం లభించకపోతే అమెరికా రుణాల చెల్లింపులకుసైతం నగదు కొరత ఎదుర్కొంటుందని ట్రెజరీశాఖ హెచ్చరించింది. 99 పేజీల బిల్లు రెండేళ్లపాటు వ్యయాన్ని నియంత్రిస్తోంది. 2025 జనవరి 25 వరకూ డెట్‌సీలింగ్‌ను తొలగించింది. అయితే కొన్ని విధానాల్లో మార్పులుసూచించింది. అమెరికాలోని వయోవృద్ధులకోసం పరిహారం పెంచాలని, గ్రీన్‌లైటింగ్ అపల్ప ఆచియాన్ సహజవాయులైన్‌ప్రాజెక్టు వంటి వాటిని డెమొక్రాట్లు వ్యతిరేకిస్తుంటే రిపబ్లికన్లు కొనసాగిం చాలన ఇపట్టుబట్టారు. ఇప్పటికిప్పుడు అమెరికా రుణపరపతి పరిమితి 31 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. ఇప్పటికే అమెరికా బకాయి ఉన్న చెల్లింపులను షురూచేస్తోంది. ఇదిలా ఉంటేప్రతినిధుల సభలోని డెమొక్రాట్ నేత హకీమ్ జెఫ్రీస్ మాట్లాడుతూ స్పీకర్ మెక్‌కార్తీ కనీసం 150 రిపబ్లికన్ల ఓట్లను సాధించాల్సి ఉంటుందని, మొత్తం 435 మంది సభ్యులున్న సభలో 218 ఓట్లు ఈ బిల్లు ఆమోదంకోసం అవసరం అవుతాయని పేర్కొన్నారు. అయితే రిపబ్లికన్లు సూచించిన కోతలవల్ల బడ్జెట్‌లో 1.5 లక్షలకోట్లువరకూ దశాబ్దా కాలంలో ఆదా అవుతాయని, దీనివల్ల లోటుభర్తీకి అవకాశం ఉంటుందని ఆర్థిక రంగ నిపుణులు చెపుతున్నారు. ప్రత్యేకించి వృద్ధులకు ఇచ్చే పరిహారంలోనే మార్పులు చేసి మోడల్ ప్యాకేజిగా తీర్చిదిద్దాలని రిపబ్లికన్‌ప్రతినిధులు చెపుతున్నారు.

# అమెరికా అధ్యక్ష రేసులోకి మైక్‌పెన్స్

## ట్రంప్‌కు పోటీగా మాజీ ఉపాధ్యక్షుడు

**వాషింగ్టన్,జూన్ 1:** రిపబ్లికన్‌పార్టీనాయకుడు డొనాల్డ్‌ట్రంప్ హయాంలో ఉపాధ్యక్షుడుగా పనిచేసిన మైక్‌పెన్స్ అధ్యక్ష పదవి పోటీలోకి వచ్చారు. అంతేకాకుండా రిపబ్లికన్ నామినేషన్‌కోసం తన ప్రచారాన్ని వచ్చేవారం లోవానుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఫ్లోరిడా గవర్నర్ పోటీలోకి రాగా మూడో వ్యక్తిగా మాజీ ఉపాధ్యక్షుడు



రంగంలోకి రావడంతో మాజీ అధ్యక్షుడుడొనాల్డ్‌ట్రంప్‌కు పోటీ పెరుగుతోంది. గ్రాండ్ ఓల్డ్‌పార్టీ(.జిఒపి)లో ట్రంప్‌కు పోటీ అభ్యర్థులు మరింతగాపెరుగుతున్నారు. ఈనెల ఏడవ తేదీ తన 64వ పుట్టినరోజు సందర్భంగా మైక్‌పెన్స్ తన ప్రచారాన్ని డెస్ మోయినెస్‌నుంచి ప్రారంభించనున్నారు. ప్రచారం ప్రారంభం సందర్భంగా ఆయన ఒక విడియో సందేశం విడుదలచేస్తారని తెలింది. ఇప్పటికే రాన్‌డిసాంటిస్, న్యూజెర్సి మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీకూడా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలోకి వస్తున్నారు. ఇక నిక్కీ హేలి కూడా 2024లో అధ్యక్ష పదవికి పోటీచేసే లక్ష్యంతో ఉన్నారు. ఇపుడు మాజీ ఉపాధ్యక్షుడు మైక్‌పెన్స్ తన స్వరాష్ట్రం ఇండియానాకు బదులుగా లోవా ప్రాంతంలోప్రచారం ప్రారంబించడానికి కారణం అక్కడ ఆయనకు అభిమానులు, మద్దతు దారులు ఎక్కువ ఉండటమేనని తెలుస్తోంది. ఈప్రాంతంలో ఉన్న ఇవాంజలికల్ క్రిస్టియన్ ఓటర్లు మెజార్టీ ఓటుబ్యాంకుగా మారవచ్చన్న ధీమాతోనే పెన్స్ ఇక్కడనుంచే ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు వినికిడి. ఈ ఓటర్లే రిపబ్లికన్ ఓటర్ల జాబితాలో మెజార్టీ భాగం ఉన్నట్లుఆపార్టీనేతలు ఇప్పటికీ విశ్వసిస్తారు. ప్రచారం ఎక్కువగా టౌన్‌హాల్స్, రిటైల్‌షాప్స్‌లవద్ద జరుగుతాయని చెపుతున్నారు. లోవాలో ఉన్న పిజ్జారాంచ్‌చైన్ వంటి షాపింగ్ మాల్స్‌కూడా సందర్శిస్తూ ఓటర్లను కలుస్తారని అంచనా. రిపబ్లికన్ ఓటర్లకు పెన్స్ కొత్తేమీ కాదు. ట్రంప్‌కు రెండవ కమాండర్‌గా వ్యవహరించినపెన్స్ రిపబ్లికన్ కాంగ్రెస్‌లో దశాబ్దకాలానికిపైగా పనిచేసారు. 2020 ఎన్నికలపరంగా ట్రంప్‌తో వచ్చిన విభేదాలతో ఆయన స్వతంత్ర్య వ్యక్తిత్వంతో ముందుకు సాగారు. రెండున్నరేళ్లపాటు ట్రంప్ నిర్ణయాలకు ఆయన దూరంగానే ఉన్నారు. ఇపుడు రిపబ్లికన్ల అభ్యర్థిగా మెజార్టీ ఓట్లు సాధించుకుంటే పెన్స్ అభ్యర్థిత్వానికే రిపబ్లికన్లు ఓటువేయక తప్పదన్న నమ్మకంతో ఆయన అధ్యక్షపదవి రేసులోకి వచ్చారు.

# కార్పెట్ రోడ్డును చేతితో ఎత్తిచూపించిన గ్రామస్తులు

## కాంట్రాక్టర్ నిర్వాకంపై అధికారులకు ఫిర్యాదులు



**జల్నా,(మహారాష్ట్ర), జూన్ 1:** రాష్ట్రంలోని జల్నాల జిల్లా అంబాద్ తాలూకాలోని కర్జాత్ హస్త పోఖరీలో నిర్మించిన రోడ్డును గ్రామస్తులు ఉత్తచేతులతో కార్పెట్‌లాగా అమాంతం లేపేసి రోడ్డు నాణ్యత ఏపాటితో కళ్లకు కట్టినట్లు అందరికీ చూపించారు. ప్రధానమంత్రి గ్రామ్‌సడక్ యోజన కింద ఈరోడ్డునునిర్మించారు. స్థానిక కాంట్రాక్టర్ రాణా ఠాకూర్ ఈరోడ్డును వేసారు. రోడ్డు నిర్మాణానికి జర్మన్ సాంకేతికతను ఉపయోగించినటున లకాంట్రాక్టర్ రాణా ఠాకూర్ పేర్కొన్నారు. అయితే రోడ్డును ఒంటిచేత్తో అమాంతం లేపేసిన గ్రామస్తులు ఈనాసిరకం రోడ్డుకు ఆమోదం తెలిపిన ఇంజనీర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. రోడ్డువేసి నాలుగురోజులే అవుతున్నదని, ఈ విధంగా లేచిపోయే రోడ్లను గతంలో ఎప్పుడూ చూడలేదంటున్నారు. రాత్రికి రాత్రి ఇలాంటిరోడ్లువేసి చేతులు దులుపుకుంటున్నానరని విమర్శలు గుప్పించారు.

దీనిని ఆమోదించిన ఇంజనీర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. జర్మన్ టెక్నాలజీని ఉపయోగించామని, రోడ్డుపై కార్పెట్‌వేసి దానిపై తారురోడ్డు నిర్మాణంచేసినట్లు వెల్లడించాడు. మొత్తానికిఈరోడ్డు విడియో నెట్టింట వైరల్ అయింది. 63.32 లక్షల కిలోమీటర్ల రోడ్డు నెట్‌వర్క్‌తో భారత్‌ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రోడ్‌నెట్‌వర్క్ ఉన్న దేశంగా నిలిచింది. అయినా ఇప్పటికీ కూడా గ్రామాల్లో సరైన రోడ్లు లేకపోవడం గమనార్హం.

# డబుల్ ఇంజిన్ కాదు.. ఆయిల్ ఇంజిన్ సర్కార్



డబుల్‌బెడ్ ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

- యుపిలో 20 లక్షల ఆయిల్ ఇంజిన్లు నడుస్తున్నాయి
- తెలంగాణలో ఉచితంగా 24 గంటలు కరెంటు ఇస్తున్నాం: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** డబుల్ ఇంజిన్ సర్కారు కాదు ఆయిల్ ఇంజన్ సర్కారని ఉత్తరప్రదేశ్ యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రంలో కరెంటు దిక్కులేక వ్యవ సాయం సాగు చేయడానికి 20 లక్షల ఆయిల్ ఇంజన్లు నడుస్తున్నాయని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం జక్కాపూర్, శేఖరావుపేట, బంజేరుపల్లి, మాటిండ్ల గ్రామాల్లో మంత్రి హరీశ్‌రావు గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న మహా రాష్ట్రంలోని ఔరంగాబాద్, నాందేడ్ ప్రాంతాలోని ప్రజలకు ఆరు రోజులకోమారు నల్లాల వస్తాయని చెప్పారని అదే మన రాష్ట్రంలో సీఎం కెసిఆర్ పుణ్యమాని మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపి, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటకలో 7 గంటల కరెంటు ఇస్తే తెలంగాణలో 24 గంటలు కరెంటు ఉచితంగా ఇస్తున్నామన్నారు.

**మీరు నా బలం..మీరే నా బలగం: మంత్రి హరీశ్‌రావు**

మీరే నా బలం..మీరు నా బలగం మీ కోసం ఇంకా కష్టపడుతా.. మరింత సేవ చేస్తా..మీ ఆశీస్సులు, దీవెనలు..మీరిచ్చే బలం ఉన్నంతకాలం మీ సేవ చేస్తూనే ఉంటానని మంత్రి హరీశ్‌రావు అన్నారు. నారాయణరావుపేట మండల పరిధిలోని మల్యాలలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేసి మాట్లాడారు. వారం రోజుల్లో గర్భిణులకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలో మొదట విడతలో 40 నుంచి 50 డబుల్ బెడ్ ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. గ్రామంలోని గ్రంథాలయానికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. పార్టీ జెండా, తెలంగాణ తల్లివిగ్రహాన్ని ఆవిష్కరించారు.



యంనంపేటలో పోచారం ఐటీ కారిడార్ నూతన పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ. చిత్రంలో మంత్రి మల్లారెడ్డి, డిజిపి అంజనీకుమార్

## ముగిసిన పిజి ఇసెట్-2023 పరీక్షలు

89 శాతం హాజరు నమోదు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్-2023 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 4 రోజుల పాటు సాగిన పరీక్షలకు 89.85 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు పీజీఈసెట్-2023 కన్వీనర్ రవీంద్రా రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు మే 29 నుంచి జూన్ 1 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మా డి(బీపీ) వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే.

పరీక్షను ప్రతి రోజు రెండు సెషన్లలో నిర్వహించారు. ఉదయం సెషన్ 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి 4 గంటల వరకు కొనసాగాయి. పరీక్షలు మే 30, 31, జూన్ 1 వరకు కొనసాగాయి. మొత్తం హైదరాబాద్ జోన్‌లో 13,109 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 11,711 మంది హాజరయ్యారు. అలాగే వరంగల్ జోన్‌లో 3454 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో 3171 మంది హాజరయ్యారు. మొత్తంగా 16,563 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 14,882 మంది (89.85 శాతం) మంది పరీక్షకు హాజరైనట్టు కన్వీనర్ రవీంద్రారెడ్డి తెలిపారు.

## బిజెపిలో చేరిన పారిశ్రామికవేత్త రాకేష్‌రెడ్డి

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తరుణ్‌చుగ్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామిక వేత్త పైడి రాకేష్‌రెడ్డి బిజెపిలో చేరారు. గురువారం బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తరుణ్‌చుగ్ మాట్లాడుతూ తెలంగాణలో సిఎం కెసిఆర్ పాలపై ప్రజలు విసుగుచెంది ఉన్నారన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్‌తో కెసిఆర్ పొత్తు పెట్టుకుంటున్నారన్నారు. కెసిఆర్‌కు లోపాయికారిగా రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నా రన్నారు. కెసిఆర్ అవినీతి పాలనను మోడీ నేతత్వంలో అంతమెందిస్తామన్నారు. ఎంపి అరవింద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత నిజామాబాద్ నుంచి పోటీ చేయాలన్నారు.

# అవినీతిరహిత పాలన బిజెపితోనే సాధ్యం

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్**

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వానికి ప్రజలు పట్టం గడతారని, అది బిజెపితోనే సాధ్యం అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే స్ఫూర్తికి అనుగుణంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని అంటున్న కెటిఆర్ మాటలు కెటిఆర్ చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. కెసిఆర్ చెబుతున్న నీళ్లు, నిధులు, నియామకాలు అన్నీ కూడా కెసిఆర్ కుటుంబానికి వెళ్లాయన్నారు.

కెటిఆర్ అంటున్న సమగ్ర, సమతుల్య, సమ్మిళిత అభివృద్ధి పేరు మీద కోట్ల రూపాయలు దండుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో విదేశాలలో పెట్టుబడులు పెట్టుకున్నారన్నారు. ధరణి పోర్టల్ పేరుతో వేల ఎకరాల భూములను కొల్లగొట్టారన్నారు. దేశ ప్రజలకు చేసిన మంచి ఏమిటో దమ్ముంటే చెప్పాలని బిజెపికి కెటిఆర్ విసిరిన సవాలును స్వీకరిస్తున్నానని, ఎక్కడికి రమ్మంటారో టైం, డేట్ కెటిఆర్ చెప్పాలన్నారు. కెసిఆర్ కుటుంబం, అవినీతి, నియంతృత్వం రావాలన్నారు. కెటిఆర్ పోర్న్ దండాలు పెట్టినా, కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదన్నారు. ఈ సారి తెలంగాణలో వచ్చేది బిజెపినే అన్నారు. తెలంగాణలో దోచుకున్న అవినీతి సొమ్ముతో దేశ వ్యాప్తంగా రాజకీయాలు చేస్తున్న బిఆర్‌ఎస్‌ను ప్రజలే బొందపెడతారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోడీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కెటిఆర్ బిజెపిపై, మోడీపై చిల్లర మల్లర ఆరోపణలు చేస్తున్నారన్నారు. బిజెపి ఏక్ నిరంజన్ పార్టీ కాదని, సమిష్టి నిర్ణయంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థిని కేంద్ర బిజెపి నాయకత్వం ప్రకటిస్తుందన్నారు. కెసిఆర్ కమిషన్ల సర్కార్‌ను సాగనంపాలని తెలంగాణ ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వాలకే ప్రజలు పట్టంగడతారన్నారు.

# ఉదయం 8.30 గంటల్లోపే పతాకావిష్కరణ చేయాలి

22 వరకు కార్యక్రమాల నిర్వహణపై మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 20న విద్యా శాఖకు సంబంధించి తెలంగాణ విద్యా దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. జూన్ 2 నుంచి 22 వరకు ఏ రోజు ఏయే కార్యక్రమాలు చేపట్టాలి.. వాటిని ఎలా నిర్వహించాలనే దానిపై విద్యా శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. అందులో భాగంగా జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఉదయం 8.30 గంటల లోపు ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ చేయాలని పేర్కొన్నారు. తరువాత జూన్ 3 నుంచి 9 వరకు ఉపాధ్యాయుల ఇంటింటి కార్యక్రమం నిర్వహిస్తారు. జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని జిల్లాస్థాయిలో నిర్వహించే కవి సమ్మేళనంలో ఉపాధ్యాయులు పాల్గొనాలని సూచించారు. జూన్ 12న నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే తెలంగాణ రన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యా శాఖ కార్యక్రమాలకు సంబంధించిన ఫ్లకార్డ్స్‌ను ప్రదర్శించాలి. జూన్ 13న నిర్వహించే మహిళా సదస్సులో మహిళా ఉపాధ్యాయులు పాల్గొనాలి. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించాలని పేర్కొన్నారు. జూన్ 18న నిర్వహించే తెలంగాణ మంచినీళ్ల పండుగలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫిల్లర్ బెడ్స్, వాటరన ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనాలి. జూన్ 19న నిర్వహించే తెలంగాణ హరితోత్సవంలో అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటాలి. జూన్ 20న తెలంగాణ దినోత్సవం నిర్వహించాలి. 22న అమరుల సంస్మరణలో భాగంగా పాఠశాల ప్రార్థనా సమయంలో అమరుల స్మృతిలో 2 నిమిషాలు మౌనం పాటించి.. వారి త్యాగాలను ప్రస్తుతించాలని పేర్కొంటూ మార్గదర్శకాలను జారీ చేశారు.

## శాంతి భద్రతలతోనే తెలంగాణ అభివృద్ధి

హోంమంత్రి మహమూద్ అలీ

పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు మహమూద్‌అలీ, మల్లారెడ్డి, డిజిపి

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 1, ప్రభాతవార్త:** శాంతిభద్రతల విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉందని, దీనికి కారణం సిఎం కెసిఆర్ అని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని పోచారం మున్సిపల్ యంనంపేట్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌ను గురువారం మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి, డిజిపి అంజనీకుమార్, రాచకొండ సిపి చౌహాన్‌లు పాల్గొని హోంమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ దేశంలో నేడు అన్ని రంగాల్లో తెలంగాణ నంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. తెలంగాణలో పోలీస్ వ్యవస్థ, పనితీరు దేశంలో ఎక్కడ లేనివిధంగా శాంతి భద్రతలు నెలకొల్పడంలో నెంబర్‌వన్ స్థానంలో ఉందని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ పోలీసులకు అన్ని విధాలుగా సహాయసహకారాలు అందించిన గతంలో పది కమిషనరేట్లు ఉన్న తెలంగాణను 29 కమిషనరేట్లుగా చేసి శాంతి భద్రతలను పటిష్ఠం చేశారన్నారు. మంత్రి కెటిఆర్ చొరవతో రాష్ట్రంలోకి పలు ఐటీ పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో 24 గంటల కరెంట్ సరఫరా, రైతులకు రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు తెచ్చినట్లు తెలిపారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అమెరికా, లండన్, సింగపూర్ తర్వాత కమాండ్ కంట్రోల్ సెంటర్ మన హైదరాబాద్‌లో నెలకొల్పిన ఘనత మన సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. సమావేశంలో రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, రాచకొండ కమిషనర్ డీఎస్. చౌహాన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన డిఇఇసెట్-2023 పరీక్ష

10 రోజుల్లో ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఈ)లో ప్రవేశాల కోసం నిర్వహించే డీఈఈసెట్-2023 పరీక్ష గురువారం పశ్రాంతంగా ముగిసింది. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 79.40 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు డీఈఈసెట్-2023 కన్వీనర్ శ్రీనివాసా చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5న ప్రాథమిక కీని విడుదల చేయనున్నట్టు కన్వీనర్ ప్రకటించారు. అలాగే 10 రోజుల్లో ఫలితాలను విడుదల చేయనున్నట్టు కన్వీనర్ శ్రీనివాసా చారి తెలిపారు. డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మరియు డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సుల్లో 2023-25 విద్యా సంవత్సరానికి గల ప్రవేశాల కోసం కోసం డీఈఈసెట్-2023ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. డీఈఈసెట్ పరీక్షను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో పరీక్షను నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డైట్ కాలేజీల్లో ప్రవేశాలను చేపట్టనున్నారు. తెలుగు మీడియంకు 2575 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2043 మంది (79.34 శాతం), ఇంగ్లీష్ మీడియంకు 3213, ఉర్దూ మీడియంకు 697 మంది దరఖాస్తు చేసుకోగా రెండింటికి కలిపి 3107 మంది(79.46 శాతం) హాజరయ్యారు. మొత్తం మూడు మీడియంలకు కలిపి 6485 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 5144 మంది (79.40 శాతం) పరీక్షకు హాజరైనట్టు కన్వీనర్ శ్రీనివాసా చారి తెలిపారు.

## అరబిందో ఫార్మాలో సాల్వెంట్ లీక్..

అపస్మారకంలో కార్మికులు, ముగ్గురి పరిస్థితి విషమం

**హైదరాబాద్ (నిజాంపేట్), జూన్ 1 ప్రభాతవార్త:** బాచుపల్లి అరబిందో ఫార్మా కంపెనీలో సాల్వెంట్ లీకై కార్మికులు అపస్మారకస్థితిలోకి వెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అరబిందో ఫార్మా కంపెనీ ప్రాసెసింగ్ యూనిట్-1లో సాల్వెంట్ ప్రాసెసింగ్ చేస్తున్న సమయంలో సాల్వెంట్ లీకై ముగ్గురు కార్మికులు అపస్మారకస్థితిలోకి చేరుకున్నారు. వారిని కాపాడడానికి వెళ్లిన మరో నలుగురు కార్మికులు కూడా తీవ్రఅస్వస్థతకు లోనై స్పృహతప్పి ప్రాసెసింగ్ యూనిట్‌లోనే పడిపోయారు. అపస్మారకస్థితిలో ఉన్న ప్రేమ్‌కుమార్, గౌరీనాథ్, ప్రసాద్‌రాజు, విమల, గౌరీ, యాసిన్ అలీ, శ్రీనివాస్ రావును కంపెనీ సిబ్బంది హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో తీవ్రంగా గాయ పడిన ముగ్గురి కార్మికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై బాచుపల్లి పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

## బయటకు వెళ్లాలంటే భయపడుతోన్న మహిళలు

బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి: సునీతారావు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వ పాలనలో మహిళలు భయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారని టిపిసిసి మహిళా అధ్యక్షురాలు సునీతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. గత మూడు నెలల నుంచి మహిళా రెజర్లు వారి హక్కుల కోసం జంతర్‌మంతర్ వద్ద నిరసనలు చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వానికి కళ్లు కనిపించడం లేదన్నారు. బ్రీజ్ భూషణ్ మహిళా రెజర్లను సెక్సువల్‌గా అబ్యూస్ చేశారని, అతనిపై చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్నా, మోడి సర్కార్ ఎందుకు స్పందించడం లేదన్నారు. బేటి పడావో బేటి బచావో అని గొప్పలు చెప్పుకుంటున్న మోడి సర్కారు దేశంలో మహిళలకు జరుగుతున్నది ఏమిటలన్నారు. పార్లమెంటు నూతన భవన రోజున మహిళా రెజర్లరు న్యాయం పోరాటం చేస్తుంటే మీ దురుసు చర్యలో నేషనల్ ఫ్లాగ్ సైతం కింద పడిందని, అది ఒక బ్లాక్ డే అన్నారు. బిజెపికి పోయే కాలం వచ్చిందన్నారు. మా మహిళలే 50శాతం ఓటు బ్యాంకు కలిగి ఉన్నామన్నారు. దేశం గర్వించేలా చేసిన ఒక మహిళా రెజ్లర్లు ఏడుస్తుంటే మీ ప్రభుత్వం బాగుపడుతుందా అంటూ ప్రశ్నించారు. మహిళా రెజ్లర్లపై లైంగికంగా వేధింపులు జరుగుతున్నాయని చెప్తుంటే ఎందుకు మోడి, అమిత్ షాలు మాట్లాడటం లేదన్నారు. మేము కష్టపడి ఆడపిల్లలను పెంచి పోటీలకు పంపిస్తుంటే గోల్డ్ మెడల్స్ వస్తున్నాయన్నారు. బ్రీజ్ భూషణ్ ఎవిడెన్స్‌ని మాయం చేశాడని, ఆధారాలుంటే చెప్పండి, నేను ఉరివేసుకుంటా అంటున్నాడు. ఈ విధంగా గోల్డ్‌మెడల్ తీసుకువచ్చిన మహిళ్ళపై అనుచితంగా ప్రవర్తిస్తే ఏ కన్న తల్లిదండ్రులకు బయటకు పంపిస్తారన్నారు. వెంటనే బ్రీజ్ భూషన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:01/06/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 553417
2nd Prize Rs.7000/- 38110
3rd Prize Rs.3500/-
01829 18085 49546 50245 51902
52568 55693 60772 95351 97213
4th Prize Rs.200/-
0203 0352 1325 1424 3324 4062 4552
7128 7657 7894
5th Prize Rs.100/-
1620 2033 2528 6987 7105 7106 7241
8456 8787 8809
6th Prize Rs.50/-
0042 2145 3257 5001 6363 7837 8786
0267 2147 3346 5008 6588 7888 8864
0306 2173 3396 5087 6675 7941 8884
0313 2331 3557 5105 6732 7951 8933
0526 2524 3624 5174 6742 7985 9041
0564 2536 3671 5207 6877 8043 9561
0888 2777 3845 5222 7042 8156 9675
0949 2799 3974 5361 7046 8241 9809
1075 2933 3985 5437 7175 8355 9830
1204 3053 4102 5625 7228 8429 9874
1476 3054 4151 5771 7395 8457
1888 3082 4166 6063 7421 8483
1969 3103 4200 6178 7423 8503
1979 3110 4505 6206 7568 8518
2098 3202 4538 6326 7607 8726

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 946782
2nd Prize Rs.7000/- 63177
3rd Prize Rs.3500/-
03356 06319 12071 13791 27167
32508 48408 86640 87315 87612
4th Prize Rs.200/-
1050 1167 4015 4826 5974 7107 7998
8092 9030 9244
5th Prize Rs.100/-
0165 0254 0707 0876 2184 3703 6309
8763 9011 9229
6th Prize Rs.50/-
0166 1307 2244 3638 5481 7468 9243
0196 1345 2409 3659 5699 7600 9245
0386 1369 2420 3681 5824 7626 9291
0391 1518 2482 3875 5859 7659 9380
0446 1554 2513 4418 6033 7924 9421
0538 1585 2530 4463 6105 7993 9868
0561 1727 2541 4659 6174 8027 9895
0715 1812 3024 4783 6208 8371 9903
0769 1857 3082 4787 6355 8474 9926
0821 1885 3301 4878 6388 8656 9962
0910 1942 3369 4896 6513 8690
0989 1957 3400 5100 6686 8777
1176 2015 3494 5190 6762 8854
1203 2175 3516 5371 6964 8937
1206 2208 3603 5455 7137 9156

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:01/06/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 625361
2nd Prize Rs.7000/- 87660
3rd Prize Rs.3500/-
20060 36643 41375 59018 65595
70944 85920 90263 94136 98983
4th Prize Rs.200/-
0149 1366 1573 2781 2792 3713 4098
5249 7659 9972
5th Prize Rs.100/-
0928 0932 1712 3494 4038 4132 5618
6326 7613 8052
6th Prize Rs.50/-
0032 1724 2814 4690 5830 7385 8857
0156 1808 2857 4713 6044 7465 9044
0245 1893 2977 4820 6087 7552 9216
0348 1971 3248 4911 6103 7777 9232
0434 2064 3345 4912 6168 7827 9395
0458 2123 3565 5024 6215 7852 9458
0488 2197 3869 5037 6256 7858 9463
0520 2254 3882 5097 6342 7929 9613
0606 2294 3969 5146 6346 7948 9642
0751 2422 3975 5221 6414 8170 9762
0906 2431 4118 5257 6630 8190
1148 2459 4160 5415 6638 8222
1585 2546 4215 5497 6725 8495
1592 2743 4470 5609 6826 8697
1719 2808 4497 5736 6985 8850

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 867246
2nd Prize Rs.7000/- 60431
3rd Prize Rs.3500/-
49284 53752 56776 63505 64829
78662 81963 85260 91798 97547
4th Prize Rs.200/-
0172 2135 3182 3460 5107 5746 5848
6228 6482 8699
5th Prize Rs.100/-
0209 0991 2643 3819 4026 6521 7739
7819 8047 8178
6th Prize Rs.50/-
0321 1813 3122 5109 6026 7696 9147
0334 1884 3159 5171 6362 7821 9179
0397 2087 3189 5231 6479 7879 9204
0605 2092 3270 5340 6544 8022 9364
0625 2095 3311 5346 6664 8179 9367
0735 2161 3333 5546 6697 8292 9368
0738 2281 3461 5614 6829 8322 9562
0752 2308 3753 5616 7042 8509 9646
0776 2496 3841 5625 7094 8617 9815
0866 2573 4005 5662 7337 8623 9823
1267 2622 4021 5781 7395 8678
1411 2809 4182 5811 7453 8797
1645 2855 4480 5818 7462 8898
1753 2868 4585 5961 7653 8953
1757 2956 4925 5976 7681 8998

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:01/06/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 324370
2nd Prize Rs.7000/- 38599
3rd Prize Rs.3500/-
15847 28859 31621 40451 57554
69044 71452 76875 94191 99959
4th Prize Rs.200/-
0282 0709 0761 1813 2494 2818 2923
2988 4577 5822
5th Prize Rs.100/-
0700 2451 3067 3388 4134 4537 5512
8233 9466 9669
6th Prize Rs.50/-
0065 0920 2080 3217 4785 6799 8962
0091 0999 2163 3368 4797 7091 9085
0097 1058 2292 3671 4841 7486 9142
0241 1061 2390 3726 4899 7549 9287
0318 1146 2437 3735 5181 7606 9307
0327 1207 2492 3825 5350 7848 9361
0550 1375 2549 3893 5574 8155 9515
0558 1385 2572 3925 5604 8391 9542
0602 1437 2689 4011 5681 8535 9684
0669 1524 2814 4021 5820 8669 9902
0782 1555 3004 4396 5928 8716
0860 1633 3019 4461 6073 8741
0892 1803 3047 4635 6343 8760
0896 1854 3191 4654 6421 8765
0913 2007 3192 4700 6501 8771

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 176215
2nd Prize Rs.7000/- 31797
3rd Prize Rs.3500/-
14590 18587 19248 43052 53218
62069 63448 65054 66085 74171
4th Prize Rs.200/-
0610 1033 1465 5070 5855 6670 7072
7676 7777 8905
5th Prize Rs.100/-
4019 5093 5660 5961 6298 6894 7942
8118 9032 9704
6th Prize Rs.50/-
0031 2254 3571 4855 6400 7767 9271
0269 2420 3589 5212 6414 7877 9316
0381 2528 3616 5301 6527 7896 9321
0420 2553 3690 5485 6551 7918 9341
0671 2613 3702 5636 6578 8020 9401
0758 2646 4107 5645 6833 8310 9663
0787 2660 4257 5747 6869 8371 9725
1070 2827 4271 5801 6963 8647 9876
1286 2851 4356 5841 6991 8657 9942
1341 3014 4453 5969 7018 8693 9951
1355 3100 4585 6010 7163 8751
1454 3488 4637 6029 7201 8787
1579 3496 4789 6105 7443 8791
2140 3534 4815 6291 7579 8981
2234 3537 4824 6380 7760 8989

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:01/06/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 526151
2nd Prize Rs.7000/- 56868
3rd Prize Rs.3500/-
00820 01473 05887 09883 11544
40395 56503 58226 77134 81859
4th Prize Rs.200/-
0414 2577 3084 4289 4789 5476 6144
6888 8757 8814
5th Prize Rs.100/-
0180 0978 1288 3970 5566 7294 7802
7955 8003 9866
6th Prize Rs.50/-
0150 2424 3802 5005 6178 7634 9261
0318 2442 3861 5129 6193 7650 9324
0636 2640 3964 5143 6304 7740 9340
0999 2823 4048 5262 6319 7870 9344
1132 2934 4219 5306 6609 8089 9357
1287 3123 4223 5328 6745 8104 9434
1311 3143 4251 5468 6834 8289 9796
1350 3157 4266 5505 6930 8290 9816
1721 3209 4327 5518 6950 8733 9856
1785 3418 4337 5536 7058 8751 9935
1970 3527 4343 5755 7088 8831
2072 3543 4362 5820 7120 8846
2098 3600 4448 5898 7518 9055
2154 3720 4490 5900 7528 9146
2175 3748 4517 5975 7578 9227

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 479486
2nd Prize Rs.7000/- 95183
3rd Prize Rs.3500/-
04989 16947 22449 29636 32893
37217 53392 74142 90247 97779
4th Prize Rs.200/-
0241 1796 1842 4085 5747 5784 6810
7124 7206 8586
5th Prize Rs.100/-
0016 1604 2746 3859 4126 5969 6922
7348 8422 8854
6th Prize Rs.50/-
0094 1657 2878 4136 5342 7523 9059
0158 1778 2904 4145 5364 7544 9141
0196 1792 2920 4214 5793 7639 9223
0276 1933 2946 4229 5815 7706 9245
0328 1947 2998 4273 5828 7897 9371
0375 2097 3086 4379 5908 7973 9507
0397 2182 3152 4390 6064 8027 9638
0496 2187 3251 4511 6194 8184 9760
0617 2253 3278 4517 6314 8199 9800
0647 2416 3332 4573 6446 8207 9865
0770 2450 3378 4698 6629 8517
0851 2461 3833 5149 6921 8688
0874 2483 3931 5205 7053 8843
1104 2660 3998 5216 7163 9003
1562 2865 4132 5324 7473 9058

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:01/06/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 975238
2nd Prize Rs.7000/- 83365
3rd Prize Rs.3500/-
03875 11232 24972 39636 40922
58273 64528 70556 77878 91759
4th Prize Rs.200/-
2896 3543 5498 6189 6562 6769 7126
8089 9885 9917
5th Prize Rs.100/-
0498 0725 1025 2697 2764 4534 5320
6939 8888 9894
6th Prize Rs.50/-
0197 1851 3773 5208 6509 7950 9062
0201 1977 3966 5211 6577 7967 9074
0595 1998 4011 5255 6771 8033 9278
0774 2167 4066 5472 6791 8139 9344
0880 2369 4085 5526 6822 8199 9351
0885 2488 4090 5714 7089 8253 9380
0909 2573 4199 5719 7230 8255 9450
1170 2655 4433 5793 7478 8343 9522
1277 2668 4507 5823 7526 8399 9686
1392 2954 4732 5833 7625 8465 9991
1524 3011 4799 6090 7684 8519
1652 3039 4885 6265 7708 8696
1679 3419 4913 6294 7820 8740
1727 3459 5095 6323 7854 8841
1824 3709 5116 6502 7862 8959

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 737508
2nd Prize Rs.7000/- 63843
3rd Prize Rs.3500/-
01722 09956 10870 13462 29736
45180 64840 68750 71544 72161
4th Prize Rs.200/-
0752 0755 3060 3180 4207 4439 5517
7437 8923 9972
5th Prize Rs.100/-
0199 0551 1206 1407 1824 4644 5796
6267 8230 9036
6th Prize Rs.50/-
0051 0843 2427 4855 6276 7904 9251
0062 0847 2823 5311 6296 8034 9493
0128 1057 3324 5319 6327 8143 9563
0129 1081 3470 5350 6376 8190 9597
0215 1321 3534 5391 6409 8328 9628
0261 1405 3580 5393 6523 8347 9686
0357 1573 3615 5444 6581 8368 9691
0419 1588 3772 5557 6742 8450 9730
0556 1735 4284 5677 7315 8489 9787
0580 1778 4288 5729 7384 8631 9949
0583 1985 4374 5862 7474 8931
0660 2077 4387 5897 7547 8945
0689 2098 4572 6147 7562 9065
0728 2156 4621 6179 7634 9176
0829 2272 4800 6208 7779 9232

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:01/06/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 347107
2nd Prize Rs.7000/- 71841
3rd Prize Rs.3500/-
14334 25198 47613 58418 58857
67736 71223 82201 82590 93734
4th Prize Rs.200/-
0469 0777 4235 5967 6103 6118 6769
6987 8005 9097
5th Prize Rs.100/-
1481 1926 3577 3668 4497 4760 5794
6920 7514 9566
6th Prize Rs.50/-
0061 1842 2945 4716 5725 7141 8505
0107 1957 3027 4719 5800 7158 8873
0141 2016 3070 4976 5914 7260 8916
0319 2035 3169 5078 6026 7285 9224
0349 2120 3376 5192 6119 7493 9321
0466 2165 3421 5243 6128 7550 9375
0606 2247 3553 5249 6412 7559 9780
0617 2289 3788 5260 6447 7933 9804
0757 2376 3988 5277 6545 7939 9937
0821 2447 4343 5426 6606 8049 9991
0923 2463 4352 5456 6672 8121
1036 2603 4388 5482 6924 8209
1131 2676 4395 5627 6986 8302
1443 2742 4553 5664 7026 8321
1748 2756 4564 5705 7135 8404

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 357173
2nd Prize Rs.7000/- 68751
3rd Prize Rs.3500/-
13574 24162 35918 46256 57565
68367 79106 81126 81859 92316
4th Prize Rs.200/-
0652 1910 2127 3536 4807 6407 6596
7550 8733 9663
5th Prize Rs.100/-
0803 1968 2135 4196 4894 5056 6678
7180 8642 9809
6th Prize Rs.50/-
0002 0805 2709 4122 5952 7343 8860
0005 0837 2949 4291 6124 7372 8882
0022 0847 3182 4313 6140 7431 8924
0118 0948 3267 4382 6219 7829 9045
0131 0981 3313 4434 6261 8051 9306
0232 1399 3506 4665 6394 8061 9328
0303 1475 3522 4697 6421 8083 9651
0507 1883 3531 5111 6469 8118 9730
0555 1941 3631 5184 6497 8137 9825
0573 1947 3660 5305 6500 8258 9860
0579 2073 3768 5526 6580 8430
0612 2133 3789 5585 6604 8432
0670 2450 3936 5855 6906 8484
0736 2616 3995 5859 6939 8519
0797 2647 4067 5919 7198 8536

# 111 జిఓను యథావిధిగా కొనసాగించాలి

ప్రతిపక్షాలు పట్టించుకోకుంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: సత్యాగ్రహ దీక్షలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 111 జీవోను యథాతథంగా కొనసాగించాలని అందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ పోరాటం తీవ్రతరంచేయాలని వివిధ పక్షాల నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు గురు వారం బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్య క్షులు ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని బిసి భవన్‌లో సత్యాగ్రహదీక్ష నిర్వహించారు. దీనికి ఎంపి. ఆర్.కృష్ణయ్యతో పాటు కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు కోదండరెడ్డి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 111 జీవో పరిరక్షణ ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలో మరింత ధీటుగా పోరాడాలన్నారు. ఆపార్టీలు న్యాయం కోసం సుప్రీంకోర్టుకు వరకు వెళ్లకపోతే తామే సుప్రీంకు వెళ్ళి ఈ జిఒలను రక్షిస్తామని ప్రభుత్వ అవినీతిపై ప్రధాని ఫిర్యాదు చేస్తామన్నారు. కోదండరెడ్డి మాట్లాడుతూ ఈ జివోద్వారా హైదరాబాద్ పరిరక్షించబడ్డ వైనాన్ని తెలియజేస్తూ ఎన్నికలకు నాలుగు నెలల ముందే ఈప్రభుత్వం ఎత్తివేత నిర్ణయం తీసుకోవడం దర్మార్గమన్నారు. ప్రభుత్వం కేవలం అవినీతి కొరకు లక్షల కోట్ల దోపిడీకి నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వాధినేతలు, మంత్రులు, చెరుల పరిధిలో సొంత ఇళ్లు, ఫాంహౌజ్‌లు కట్టు కుని వరదనీరు వస్తే అధికారులను బెది రించి తూములు వదులుతున్నారని మండి పడ్డారు. అధ్యక్షులు ఎర్ర సత్య నారా యణ మాట్లాడుతూ పర్యావరణాన్ని జీవశాస్త్రానికి విరుద్ధంగా 5నుంచి 50 లక్షల విలువైన దాదాపు లక్ష ఎకరాల భూములను కొని 10నుంచి 15కోట్లకు ఎకరా చొప్పున అమ్ముకోవ డానికి వీలుగా ఈఅశాస్త్రీయ, ప్రమాదకర చర్యలకు ప్రభుత్వం పూనుకుందన్నారు. 1995లో జంటజలాశయాలు పర్యా వరణ సమతుల్యత దెబ్బతినే నిర్మాణా లను ఉపక్రమిస్తున్న తరుణంలో సుప్రీం కోర్టులో వచ్చిన వ్యాజ్యంతో నాటి ప్రభు త్వానికి ఆదేశాలు రావడంతో పర్యావరణ, నీటిపారుదల నిపుణులు హైదరాబాద్ పరిరక్షణ కోణంలో నివేదక అమలు చేసి 111 జిఒ తెచ్చారన్నారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, లాల్ కృష్ణ, వేముల రామకృష్ణ, నందగోపాల్, మల్లేష్, అంజి, సుధాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న ఎంపి ఆర్.కృష్ణయ్య, కోదండరెడ్డి, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ తదితరులు

# గాంధీభవన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఉదయం 10.30గంటలకు గాంధీభవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు, 11 గంటలకు గన్‌పార్కు వద్ద ఉన్న అమరవీరులకు లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమారి, కాంగ్రెస్ సీనియన్ నేతలు నివాళులు అర్పిస్తారన్నారు. 11.15గంటలకు నిజాం కళాశాల వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని, ఈ యాత్రను మీరాకుమారి ప్రారంభిస్తారన్నారు. ఈ పాదయాత్ర గన్‌ఫౌండ్రీ, ఆబిడ్స్ నెహ్రూ విగ్రహం నుంచి మొజాంజాహీ మార్కెట్ మీదుగా గాంధీభవన్‌కు చేరుకుంటుందన్నారు. అనంతరం గాంధీభవన్ ఆవిర్భావసభ ఉంటుం దన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ముఖ్యులకు సన్మానం ఉంటుందన్నారు. ఈ కారనక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతో పాటు సీనియర్ నాయకులు పాల్గొంటారన్నారు.

## 'నేను స్టూడెంట్ సర్'తో ఆడియెన్స్ థ్రిల్ ఫీలవుతారు: బెల్లంకొండ గణేష్

స్వాతిముత్యం సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా అరంగేట్రం చేసిన యంగ్ హీరో బెల్లంకొండ గణేష్, నేను స్టూడెంట్‌సర్ తో థ్రిల్ ఇవ్వటానికి సిద్ధమవుతూన్నరు. రాకేష్ ఉప్పలపాటి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్ నాంది సతీష్‌వర్మ ఈచిత్రాన్ని నిర్మించారు.. అవంతిక దస్సాని ఈచిత్రంలోహీరోయిన్‌గా నటిస్తోంది. జూన్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో బెల్లంకొండ గణేష్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి సినిమా అన్నారు చాలా మంచి టెక్నీషియన్లు, నటీనటులు




కలసి చాలా ప్యాషన్‌తో ఈసినిమా చేశామన్నారు.. ప్యాషన్‌తో వర్క్‌చేసిన టీంకు మంచి సక్సెస్ వస్తే మరిన్ని ఇలాంటి మంచి సినిమాలు వస్తాయని భావిస్తానని అన్నారు.. ఈసినిమాను థియేటర్‌లోకి వచ్చి చూస్తే థ్రిల్‌ఫీలవుతారని అన్నారు.. మంచి థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందన్నారు.. దర్శకుడు రాకేష్ మాట్లాడుతూ, నేను దర్శకుడిగా ఇక్కడ ఉండటానికి కారణం పిఆర్వో వంశీ అన్న శేఖర్ అన్న నిర్మాత బెల్లంకొండ సురేష్‌గారే అన్నారు.. ముందుగా వారికి ధన్యవాదాలు అన్నారు. నిర్మాత నాంది సతీష్ వర్మ మాట్లాడుతూ, ఈచిత్రానికి పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో గొప్పగా సహకరించారన్నారు.. ఎంటర్‌టైన్‌మెంట్, థ్రిల్ ఉంటుందన్నారు.. అందరికీ నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో కృష్ణచైతన్య తదితరులు మాట్లాడారు.

## ప్రేమ చరిత్ర కృష్ణ విజయం' ట్రైలర్

నటశేఖరుడు సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఆయన నటించిన ఆఖరి చిత్రం ప్రేమచరిత్ర కృష్ణ విజయం చిత్రం ట్రైలర్‌ను గురువారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆవిష్కరించారు.. అంబ మూవీ పతాకంపై కన్నడలో పలు చిత్రాలకు దర్శకత్వం వహించి ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న హెచ్.మధుసూదన్ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు.. శ్రీపాద్ హంచాటే నిర్మాత. ఈచిత్రం అన్ని





కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్‌లో విడుదల కానుంది.. ఈసందర్భంగా ట్రైలర్ రిలీజ్ వేడుకలో కృష్ణ పర్సనల్ మేకర్‌మ్యాన్ మాధవరావు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, లయన్ సాయి వెంకట్, సీనియర్ జర్నలిస్టు వినాయకరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మాధవ రావు మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా కృష్ణగారి జయంతి వేడుకలు బ్రహ్మాండగా జరుగుతున్నా యన్నారు. ఈచిత్రం ట్రైలర్ చూశానని, కృష్ణగారు చాలా గ్లామర్‌గా ఉన్నారని అన్నారు.. ఎనర్జిటిక్‌గా నటించారన్నారు.. కచ్చితంగా ఈచిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కృష్ణగారి అభిమానులు ఈచిత్రాన్ని ఆదరి ంచాల్సిందిగా కోరుతున్నానని అన్నారు. యశ్వంత్ సుహాసిని జంటగా నటించిన ఈచిత్రంలో మెగా బ్రదర్ నాగబాబు, ఆలీ, ఎమ్మెస్ నారాయణ నటించారు.

## 'సాక్షి' టీజర్ రిలీజ్



సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చిన హీరో శరణ్ కుమార్ నటిస్తున్న సినిమా సాక్షి... శివ కేశనకుర్తి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమాను ఆర్‌యు రెడ్డి అండ్ బేబీ లాలిత్య సమర్పణలో రూపొందిస్తున్నారు.. శ్రీ వెన్నెల క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం3గా మునగాలసుధాకర్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఓవైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు.. తాజాగా సూపర్ స్టార్‌కృష్ణ జయంతి సందర్భంగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు.. ఆసక్తికర సన్నివేశాలతో పాటు యాక్షన్ పార్ట్‌ను చూపించారు. గంజాయి స్మగ్లింగ్ నేపథ్యం తో తెరకెక్కిన ఈచిత్రంలో కొత్త హీరో శరణ్‌కుమార్ ఫైట్స్‌ను ఇరగదీశాడని టీజర్ స్పష్టం చేస్తోంది.. గతంలో విడుదలైన ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. హీరోయిన్‌గా జాన్వీర్ కౌర్‌నటిస్తోంది.. నాగబాబు మెయిన్ విలన్‌గా ముఖ్యపాత్రలో కన్పించనున్నారు.. అజయ్, ఇంద్రజ, ఆమని, భారీ కాస్టింగ్‌తో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. రిలీజ్ డేట్ వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



## భోళా.. మానియా రాబోతోంది

వాల్తేరు వీరయ్య విజయంతో దూసుకుపోతున్న మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళాశంకర్ చిత్రంలో నటిస్తున్నారు.. రామబ్రహ్మం సుంకర భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. భోళా మానియా జూన్ 4న విడుదలయ్యే మొదటి సింగిల్‌తో ప్రారంభం అవుతుంది.. మెగాస్టార్ చిరంజీవి అల్ట్రాస్టైలిష్ అవతార్‌లో కన్పించనున్నారు.. చిరు స్పోర్ట్స్ షేడ్స్‌తో స్టార్ చిహ్నాలు ఉన్న ఆకుపచ్చ చొక్కా ధరించి, త్రిశూల్ ఆకారంలో చైన్‌ని తిప్పుతూ కన్పించారు.. అనిల్ సుంకర ఎకేఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్ భావోద్వేగాలు, ఇతర అంశాలు సమపాళ్లలో ఉంటాయి.. ఈచిత్రంలో తమన్నాహీరోయిన్‌గా నటిస్తోంది. కీర్తిసురేష్ చిరంజీవి సోదరిగానటిస్తోంది.. సుశాంత్ లవర్‌బాయ్‌గా కన్పించనున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## శ్రీనివాస్ బెల్లంకొండ కొత్త చిత్రం ప్రారంభం

మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌లతో ప్రేక్షకులను మెప్పించి తనకుంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న ప్రామిసింగ్ యంగ్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ బ్లాక్ బస్టర్ భీమానాయక్‌కు దర్శతక్వం వహించిన దర్శకుడు సాగర్ చంద్రతో చేతులు కలిపారు.. ఈచిత్రం యూనిక్ సబ్జెక్టుతో కూడిన యాక్షన్ ఎంటర్‌టైనర్, దర్శకుడు, శ్రీనివాస్ బెల్లంకొండ కొత్తలుక్, క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేయనున్నారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్‌ప్లస్‌పై రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో భారీ బడ్జెట్‌తో రూపొందనుంది.. రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.



హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. గురువారం ప్రత్యేక అతిథులతో బిఎస్ఎస్ 10 మూవీ ఆఫీసులో పూజకార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది.. దర్శకుడు హరీష్ శంకర్ తొలిసన్ని వేశానికి క్లాప్ ఇచ్చారు.. దర్శకుడు పరశురామ్‌తో కలిసి మేకర్స్‌కు స్క్రిప్టును అందజేశారు.. దర్శకు డు పరశురామ్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఈకార్యక్రమంలో అనిల్ రావిపూడి కూడ పాల్గొన్నారు. ఈచిత్రంలోకొంత మంది ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో నటించనున్నారు.. భీమ్స్ సిసిరోలియా సంగీతం అందిస్తున్నారు.. జూన్ 2వ వారం నుంచి సినిమా రెగ్యులర్‌షూటింగ్ ప్రారంభం కానుంది.

## 'విమానం' ట్రైలర్ రిలీజ్



బస్తీలో ఉండే తండ్రీ కొడుకులు, పూటగడిస్తే చాలనుకునే చాలీచాలని సంపాదన, అలాంటి ఓ పేద కుటుంబంలోని ఉండే పిల్లాడుకి విమానం ఎక్కాలనే కోరిక పుడుతుంది..తండ్రి అవిటితనంతోబాధపడుతున్నప్పటికీ కొడుకు కోరికను తీర్చాలనుకుని రాత్రి పగలుకష్టపడతాడు. ఇది తండ్రీకొడుకుల మధ్య ఉండే ఎమోషన్.. దర్శకుడు శివప్రసాద్ యానాల మాట్లాడుతూ, అనుపమ పరమేశ్వరన్‌గారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.. ప్రతి ఒక్కరి జీవితాల్లో బలమైన భావోద్వేగాలు ఉంటాయని, అలాంటి ఎమోషన్స్‌ను బేస్‌చేసుకుని విమానం సినిమాను రూపొందించామన్నారు. జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ అవుతుందన్నారు. నిర్మాతలు జీస్టూడియోస్, కిరణ్ కొర్రపాటి మాట్లాడుతూ, ట్రైలర్‌ను విడుదల చేసిన అనుపమ గారికి థాంక్స్ అన్నారు.. జూన్ 9న రిలీజ్ అవుతుందన్నారు.. సముద్రఖని, మాస్టర్ ధ్రువన్ నటిస్తున్నారు.

## నిఖిల్ 20 ఫస్ట్‌లుక్ రిలీజ్

హీరో నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా నిఖిల్ 20వ చిత్రం ఫస్ట్‌లుక్‌ను గురువారం విడుదల చేశారు.. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి స్వయంభూ అనే టైటిల్ పెట్టారు.. స్వయంభూ అంటే స్వయంగా ఉద్భవించిందని అర్థం... ఫస్ట్‌లుక్ పోస్టర్‌లోనిఖిల్



యుద్ధభూమిలో ఫెరోషియస్ వారియర్‌గా కన్పించారు.. పొడవాటి జట్టు, ఒకచేతిలో ఆయుధం, మరొక చేతిలో షీల్డ్‌తో పోరాటయోధుడిగా కన్పించారు.. నిఖిల్ గెటప్, మేకోవర్ అద్భుతంగా ఉంది.. ఈ ఏడాది ఆగస్టు నుంచి ప్రారంభం కానున్న ప్రాజెక్టు ఫస్ట్‌లుక్‌తో క్యూరియాసిటీని క్రియేట్ చేసింది.. నిఖిల్ కెరీర్‌లోనే అత్యంత భారీ సినిమాగా స్వయంభూ నిలవనుంది.. రవి బస్రూర్‌సంగీతం అందిస్తున్నారు..

## సైన్స్‌ఫిక్షన్ యాక్షన్‌గా 7:11 పిఎం

బలమైన కంటెంట్‌తో కూడిన విలక్షణమైన సినిమాలను చూడటానికి ప్రేక్షకులు ఆసక్తి చూపుతున్నారు. యంగ్ ఫిల్మ్ మేకర్స్ కథనంలోకొత్తదనంతో కూడిన యూనిక్ సినిమాలను ప్రయత్నిస్తున్నారు. సాహస్, దీపిక నటించిన చిత్రం 7:11 పిఎం.. చైతు మాదాల దర్శకత్వం వహించారు. ఆర్కస్‌ఫిల్మ్స్ పతాకంపై నరేన్ యనమదల, మాధురి రావిపాటి, వాణి కన్నెగంటి నిర్మించారు. ఈచిత్రం హైలీ స్క్రీన్‌ప్లేతో నడిచే కమర్షియల్ చిత్రం.. ఇది టైమ్ ట్రావెల్, ఇంటర్‌స్టెల్లార్ ట్రావెల్‌తో



డబ్బు, టైం బౌండ్ సంఘటనలు కూడిన క్రైమ్ డ్రామా. ఇండియా, ఆస్ట్రేలియాలోని వివిధ లొకేషన్ల లో ఈసినిమా షూటింగ్ జరిగింది.. సినిమా కథ విషయానికొస్తే.. 1999లో ఒక ముఖ్యమైన రోజున, భవిష్యత్‌లో 400 సంవత్సరాల్లో వేరేగ్రహం నుంచి భవిష్యత్‌లో మానవుల మనుగడకు కీలమైన సమాధానాల కోసం హంసలదీవి అనే చిన్న ఇండియఫ్ టౌన్‌కి చేరుకుంటారు అదే రోజున ఆ టౌన్‌ని నాశనం చేయటానికి కొన్ని సంఘటనలు జరుగుతాయి.. ఇవన్నీ పాస్ట్ ఫేస్డ్ థ్రిల్లర్‌గా సీట్‌ఎడ్జ్ అనుభూతిని పంచుతాయి.. మేకర్స్ విడుదల చేసిన టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి ఆదరణ లభించింది.. ఈచిత్రం మొదటి సింగిల్ నీలా నన్నిలా పాట విడుదల చేసి మ్యూజికల్ జర్నీని ప్రారంభించారు. అనురాగ్ కులకర్ణి అద్భుతంగా పాడారు.. సాహస్, దీపిక మధ్య లవ్లీ కెమిస్ట్రీతో విజువల్స్ ఆకర్షణీయంగా ఉన్నాయి..

## 2018 మూవీ కలెక్షన్లు ఎవరూ ఊహించలేదు

ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై సెన్సేషనల్ హిట్ కొట్టి సూపర్ కలెక్షన్లు సాధిస్తున్న సినిమా 2018. తాజాగా మే 5న మలయా ళంలోవిడుదలై అక్కడ రూ.150 కోట్ల మార్క్ టచ్ చేసి ఇండ్రస్టీ హిట్‌గా నిలిచింది.. గతవారం తెలుగులో విడుదలై ఇక్కడ కూడ భారీ కలెక్షన్లు సాధిస్తోది.. సుమారుగా రూ.6కోట్ల మార్క్ టచ్ చేసింది... ఈసినిమా ప్రస్తుతం లాభాల్లో ఉంది. 2018లో కేరళను ముంచెత్తిన భీకర వరదలను ఆ వరదల్లో బాధితులు ప్రాణాలు కోసం



వాళ్లుచేసిన పోరాటాల ఆధారంగా ఈచిత్రాన్నిరూపొందించారు.. దర్శకుడు జూడ్ అంథనీ జోసెఫ్ హృద్యమైన కథను తీసుకున్నారు.. ఈసందర్భంగా తెలుగు ఆడియెన్స్‌కు ధన్యవాదాలు తెలుపుతూ థాంక్స్‌మీట్ నిర్వహించారు.. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, నేను ఈసినిమా చూస్తున్నంత సేపు ఒక తుఫాన్‌లో ఉన్నట్టు అన్పించిందన్నారు. ఈసినిమాలో ఓన్లీ ఉద్వేగం ఉందన్నారు.. చందు మొండేటి మాట్లాడుతూ, ఈసినిమా చూశాక చాలా కాలం తర్వాత చప్పట్లు కొట్టానని అన్నారు.. ఫస్ట్‌టైం వర్షం మీద కోపం వచ్చిందన్నారు.. ఈసినిమా అంతా ఒక ఉద్వేగంతో నడుస్తుందన్నారు.. ఈసినిమాను ఈసినిమా ఇంత పెద్ద విజయం చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు.. బన్నీవాసు మాట్లాడుతూ, నేను ఇలాంటి సినిమాలు తీసుకురావటానికి కారణం అరవింద్‌గారు అన్నారు .ఈసినిమా రిలీజ్ అయ్యాక ఎక్కడా లేని గౌరవం పెరిగిందన్నారు..




## కథను నమ్మి చేసిన చిత్రం

దీపక్ సరోజ్, వి యేశస్వి , శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహెచ్ క్రియేషన్స్ సిద్దార్థ్ రాయ్ టీజర్‌ను విడుదల చేశారు.. టాలీవుడ్‌లోని దాదాపు అందరూ స్టార్ హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు యంగ్ హీరో దీపక్ సరోజ్ హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్‌అండ్ విహిన్ క్రియేషన్స్ పతాంకపై ప్రొడక్షన్ నెం1గా జయ అడపాక, ప్రదీప్‌పూడి, సుధాకర్ బోయిన సంయుక్తగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. హరీశ్ శంకర్,



వంశీపైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి.యేశస్వి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా టీజర్‌ను విడుదలచేశారు.. టీజర్ భగవద్గీత శ్లోకంతో ప్రారంభమై హీరో పాత్రను చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది.. హీరో పుట్టుకతో మేధావి, లాజిక్స్‌తో బతుకుతాడు.. లాజిక్స్‌తో తనకి ఎవరూ సాటిలేరు.. హీరోయిన్ తన్వి నేగి ద్వారా అతనికి నిజమైన ప్రేమ ఎదురవుతుంది.. ఈచిత్రం టీజర్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది.. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య కార్తిక్ వర్మ దండు, నిర్మాత వంశీ, రైటర్ లక్ష్మీభూపాల తదితరులు పాల్గొన్నారు. శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ, సిద్ధార్థ్‌రాయ్ టీజర్ చాలా బాగుందన్నారు. దీపక్ సరోజ్ అద్భుతంగా చేశాడన్నారు.. తన్వి కూడ చక్కగా చేసిందన్నారు. కార్యక్రమంలో హీరో దీపక్ సరోజ్, దర్శకుడు యేశస్వి, లక్ష్మీ భూపాల, తన్వినేగి, ప్రదీప్ పూడి మాట్లాడారు. త్వరలో చిత్రం విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

# పాక్ లేకుండానే ఆసియాకప్2023?




**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 ఆతిథ్యంపై ఇంకా స్పష్టత రాలేదు. టోర్నీ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్‌వద్దే ఉన్నాయి. కానీ పాక్ గడ్డపైకి భారత్‌జట్టును పంపించేందుకు బిసిసిఐ అంగీకరించడంలేదు. అంతేకాకుండా తటస్థ వేదికగా టోర్నీని నిర్వహించాలని బిసిసిఐ డిమాండ్‌చేసింది. హైబ్రిడ్‌మోడల్‌ని తెరపైకి తెచ్చిన పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు భారత్ ఆడే మ్యాచ్‌లను యుఎఇ వేదికగా నిర్వహిస్తామని చెప్పింది. మిగిలిన మ్యాచ్‌లు పాక్ గడ్డపైనే జరగాలని కోరింది. కానీ బిసిసిఐ అందుకు అంగీకరించడంలేదు. సెప్టెంబరులో యుఎఇలో ఎండలు ఎక్కువగా ఉంటాయని ప్లేయర్లు ఇబ్బందులు పడతారని బిసిసిఐ చెపుతోంది. ఓవరాల్‌గా ఆసియాలోని మిగిలిన క్రికెట్‌దేశాల మద్దతునుకూడా సంపాదించిన బిసిసిఐ టోర్నీని శ్రీలంకలోనిర్వహించేలా పావులు కదుపుతోంది. ఆసియాకప్ 2023 టోర్నీని శ్రీలంకలో నిర్వహిస్తే అది పాకిస్థాన్‌కు గట్టి దెబ్బ తగులుతుంది. 2009లో శ్రీలంక క్రికెటర్లపై లాహోర్‌లో దాడి తర్వాత అక్కడ ఇప్పటివరకూ ఎలాంటి టోర్నీ జరగలేదు. కనీసం ఆసియాకప్‌రూపంలో ఓ పెద్ద టోర్నీనినిర్వహించి మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని పాక్‌బోర్డు ఆశించింది. కానీ ఇపుడు శ్రీలంకకి తరలిపోయేలా కనిపిస్తుండటంతో పాక్‌బోర్డు దిక్కుతోచనిస్థితిలో పడిపోయింది. అలాగే శ్రీలంకకి తమ జట్టును ఆసియాకప్‌కోసం పంపేదిలేదని కూడా పాక్‌బోర్డు ప్రకటించింది. ఈ ఏడాదిచివరిలో భారత్ వేదికగానే మొదటి వన్డేప్రపంచకప్ జరగనుంది. భారత్ గడ్డపైకి కూడా పాక్‌జట్టును పంపించబోమని పాక్‌బోర్డు చెపుతోంది. ఈ రెండు టోర్నీలకు జట్టుని పంపే విషయంపై తుదినిర్ణయం పాక్‌ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పింది. బిసిసిఐకూడా పాక్‌గడ్డపైకి జట్టునుపంపే విషయంలో భారత ప్రభుత్వానిదే తుదినిర్ణయమని తేల్చింది. పాక్‌బోర్డు బెదిరింపులుచూస్తే ఆసియాకప్‌కు జట్టును పంపే ఛాన్స్ లేనట్లుగా ఉంది. ఒకవేళ పాక్‌రాకపోయినా ఆసియాకప్ 2023 జరిగి తీరుతుందని ఆసియా క్రికెట్‌కౌన్సిల్ పెద్దలు చెపుతున్నారు. ఆసియాకప్, వన్డేప్రపంచకప్‌లో ఆడకపోతే పాక్‌కే ఆర్థికంగా పెద్దమొత్తంలో నష్టం వస్తుంది. అలా కాకుండా ఒప్పుకుంటే రెండు టోర్నీల్లోనూ ఆ జట్టు ఆడాల్సి వస్తుంది. దాంతో ఇపుడు ఎటూ తేల్చుకోలేకపాక్‌బోర్డు ఇపుడు ఇరుకునపడుతోంది.




## లండన్‌లో టీమిండియా ప్రాక్టీస్ షురూ!

**లండన్:** ఐపిఎల్ 2023 ముగిసిన వెంటనే టీమిండియా మొత్తం జట్టు లండన్‌లో ప్రాక్టీస్ సెషన్‌ముమ్మరంచేసింది. ఈనెల 7 నుంచి 11వ తేదీవరకూ లండన్‌లోని ఓవల్‌మైదానంలో జరిగే ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్‌ఫైనల్ గెలిచే పట్టుదలతో ఉంది. భారత కాలమానం ప్రకారం ఈమ్యాచ్ ఏడోతేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభం అవుతుంది. ఓవల్ పిచ్ బ్యాటింగ్‌కి అనుకూలమని వార్తలు వస్తుంటే మ్యాచ్ జరిగే కొద్దీ స్పిన్‌కి సహకరించే సూచనలు ఉన్నాయి. ఇక ఓవల్‌లో తొలి నాలుగురోజులు వర్షం పడే అవకాశాలు లేవని వాతావరణశాఖ తెలిపింది. కానీ చివరిరోజుమాత్రం 56శాతం వర్షం కురిసే సూచనలున్నాయని తెలిపింది. దాంతో రిజర్వ్ డేని కేటాయించారు. ఒకవేళ రిజర్వుడేలో కూడా ఆట సాధ్యంకాకపోతే మ్యాచ్‌డ్రా లేదా రద్దుగా ముగుస్తుంది. అదే జరిగితే అప్పుడు భారత్, ఆస్ట్రేలియా జట్లని సంయుక్త విజేతలుగాప్రకటిస్తారు. డబ్ల్యుటిసి ఫైనల్‌కి భారత్ జట్టు రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్ పుజారా, విరాట్‌కోహ్లి, అజింక్యరహానె, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, ఇషాన్‌కిషన్‌లు ఉంటారు. స్టాండ్‌బై ప్లేయర్లుగా యశస్విజైస్వాల్, ముకేశ్‌కుమార్, సూర్యకుమార్‌యాదవ్‌లు నిలుస్తారు.





## ఓవల్‌లో ఫైనల్ టీమిండియాదే!

**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరగనున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021:23 ఫైనల్‌మ్యాచ్‌లో భారత్‌కే ఎక్కువ ఛాన్సలున్నాయన్న అంచనాలు పెరిగిపోతున్నాయి. బ్యాటింగ్ బౌలింగ్ విభాగాలతోపాటు ఇతర రికార్డులపరంగా రెండుజట్లు సమతూకంగా ఉన్నాయి. అయితే ఇంగ్లండ్‌లోని మొత్తం వేదికల్లో ఓవల్ మైదానంలోనే అస్ట్రేలియాకు అతితక్కువ సక్సెస్‌రేట్ ఉంది. 1880లో జరిగిన ఇనాగరల్ టెస్ట్‌మ్యాచ్‌నుంచి ఈ వేదికపై ఆసీస్ ఆడిన 38 మ్యాచ్‌ల్లోకేవలం ఏడింటమాత్రమే విజయం సాధించింది. ఇక విన్నింగ్ రేషియోకూడా 18:42గా ఉంది. గత 50 ఏళ్లలో ఓవల్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియా కేవలం రెండుసార్లుమాత్రమే విజయం సాధించింది. ఆసీస్‌కు ఇంగ్లండ్‌లో అత్యధికంగా లార్డ్స్‌లో అత్యధిక సక్సెస్‌రేట్ 39.72గా ఉంది. అలాగే టీమిండియాకు కూడా ఓవల్‌లో మెరుగైన రికార్డు ఏమీలేదు. భారత జట్టు ఇక్కడ ఆడిన 14 మ్యాచ్‌ల్లోకేవలం రెండింట్లోమాత్రమే గెలిచింది. భారత్ చివరిసారిగా ఇక్కడ 2021లో గెలిచింది. నాటి మ్యాచ్ లో భారత్ 157పరుగుల భారీతేడాతో ఇంగ్లండ్‌ను మట్టికరిపించింది. రికార్డులవిషయం చూస్తేప్రతిష్టాత్మక డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ ఆడేందుకు భారత్ ఆస్ట్రేలియాకు చెందిన ఆటగాళ్లు ఇప్పటికే లండన్‌కు చేరారు. రెండు జట్లు గెలుపుపై ధీమాగా ఉన్నా ఆసీస్‌తోపోలిస్తే టీమిండియాకే విజయావకాశాలు ఎక్కువ ఉన్నాయి. గిల్, కోహ్లి, షమీ సూపర్‌ఫామ్‌లో ఉండటం టీమిండియాకు కలిసొచ్చే అంశంగా క్రికెట్ ఫ్యాన్స్ చెపుతున్నారు.

## డబ్ల్యుటిసికి జెర్సీ స్పాన్సర్ కరవు!

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోకెల్లా సంపన్నమైన క్రికెట్‌బోర్డుగా బిసిసిఐకి పేరున్నా లండన్ ఓవల్‌లో జరిగే డబ్ల్యుటిసి ఫైనల్‌కు జెర్సీ స్పాన్సర్‌ను రాబట్టలేకపోయింది. ఇప్పటివరకూ టీమిండియాకు జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించే బైజూస్ తన కాంట్రాక్టునుంచి తప్పుకుంది. అప్పటినుంచి మరో కొత్త స్పాన్సర్‌ను అన్వేషిస్తున్నా ఇప్పటికీ సాధ్యంకాలేదు. అందువల్లనే ఇపుడు లండన్ ఓవల్ టెస్టుకు సాదాసీదా జెర్సీతోనే మ్యాచ్‌కు వస్తుందని చెపుతున్నారు. ఈ జెర్సీపై కేవలం బిసిసిఐ, ఆడిడాస్ లోగోలు మాత్రమే ఉంటాయి. బిసిసిఐ ఇటీవలే భారత్ టూల్‌కిట్ స్పాన్సర్‌గా అడిడాస్‌తో డీల్‌చేసుకుంది. అయితే కొత్త స్పాన్సర్‌ను ఇప్పటికీ రాబట్టుకోలేకపోవడం ప్రపంచ క్రికెట్‌పరంగా భారత్‌కు అవమానకరం. ఇప్పటికయినా కీలకమైన మ్యాచ్‌లు, ఫైనల్స్ వంటివాటికి టీమిండియా జెర్సీ స్పాన్సర్‌ఉ దొరకబట్టుకోవాలని ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

## ఫియాన్సీని క్రికెట్‌ప్రపంచానికి చూపిన గైక్వాడ్!



**ముంబయి:** చెన్నై ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ తన ఫియాన్సీని క్రికెట్ ప్రపంచానికి పరిచయం చేసాడు. ఫైనల్‌లో సిఎస్కే గెలిచిన తర్వాత ఐపిఎల్‌ట్రోఫీ చేతబట్టి తన ఫియాన్సీతో కలిసి సందడిచేసాడు. దీనితో ఒక్కసారిగా నెట్టింట ఈఫోటో వైరల్ అయిపోయింది. మరో రెండురోజుల్లో రుతురాజ్ గైక్వాడ్ వివాహం కానున్నది. ఆతనికాబోయే భార్యపేరు ఉత్కర్ష పవార్. 24 ఏళ్ల ఈ యువతి మహారాష్ట్ర తరపున దేశవాళీ క్రికెట్‌కూడా ఆడటం విశేషం. రుతురాజ్‌మాదిరిగా కేవలం బ్యాటింగ్ మాత్రమే కాకుండా బౌలింగ్‌కూడా చేయగల ఆల్‌రౌండర్. చఅయితే గత 18 నెలలనుంచి ఆమెక్రికెట్‌కు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం పూణెలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌న్యూట్రీషియన్, ఫిట్‌నెస్ సైన్స్‌లో చదువుకుంటోంది. రుతురాజ్ ఉత్కర్షల వివాహం జూన్3వ తేదీ జరుగుతుంది. అందువల్లనే డబ్ల్యుటిసి మ్యాచ్‌కు స్టాండ్‌బైగా ఉన్న రుతురాజ్ అందుబాటులో ఉండలేనని బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో యశస్విజైస్వాల్‌ను ఎంపికచేసారు.

## చికిత్సకు ముందు భగవద్గీతతో సిఎస్కేధోనీ



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్, సిఎస్కేసారథి మహేంద్రసింగ్‌ధోనీ ముంబయికి చేరాడు. ఐపిఎల్ సీజన్‌లో పాల్గొన్న ధోనీని మోకాలి గాయం వేధించింది. దాంతో టోర్నీ ముగియగానే ముంబయికి చేరిన ధోనీ అక్కడ కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్సకుముందు ధోనీ భగవద్గీతని చదువుతున్న ఫోటో ఒకటి బయటకు వచ్చింది. మనశ్శాంతి కోసమే ధోనీ భగవద్గీత పారాయణంచేస్తున్నాడని తెలుస్తోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడిన ధోనీ 185.71 స్ట్రైక్‌రేట్‌తో 104 పరుగులుచేసాడు. మోకాలి గాయం కారణంగా కేవలం స్లాగ్ ఓవర్లలో బ్యాటింగ్‌కి వచ్చిన ధోనీ ఈ ఏడాది ఎదుర్కొన్న బంతులు కూడా చాలా తక్కువే. దాంతో ఐపిఎల్ సీజన్‌ముగియగానే ఆతడు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అంతా ఊహించారు. వచ్చే ఏడాది ఐపిఎల్‌లో ఆడతానని స్పష్టంచేసిన ధోనీ మరో ఆరునెలల్లో ఒకనిర్ణయం తీసుకుంటానని చెప్పాడు.

సర్జరీ తర్వాత ఫిట్‌నెస్ ఆధారంగా రిటైర్మెంట్‌పై ధోనీ నిర్ణయం తీసుకుంటాడని ఫ్యాన్స్ అంచనాలువేస్తున్నారు. అయితే మోకాలి గాయం కారణంగా ధోనీ కనీసం వికెట్లమధ్యకూడా సౌకర్యంగా పరుగులు తీయలేకపోయాడు. గాయం తీవ్రతనిపరిశీలించిన వైద్యులు సర్జరీ చేయించుకోవాలనిసూచించినట్లు తెలుస్తోంది. అందువల్లనే దోనీ ఇపుడు ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేరాడు.

## కార్వీ రిజిస్ట్రేషన్ రద్దు చేసిన సెబి..

**ముంబై, జూన్ 1:** మార్కెట్లో ట్రేడ్ చేసే వారు తమ సంపదను ఆయా కంపెనీల్లో పెట్టుబడి పెడుతూ, మంచి రాబడిని సంపాదించడానికి చూస్తుంటారు. ఈ క్రమంలో ఇన్వెస్టర్లకు, ఎక్చేంజీలకు మధ్య స్టాక్ బ్రోకర్లు వారధిగా ఉంటారు. కానీ వారే అక్రమాలకు పాల్పడితే మార్కెట్‌పైనే పెట్టుబడిదారులు నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది. కార్వీ స్టాక్ బ్రేకింగ్ సంస్థ విషయంలో ఇదే జరిగింది. ఖాతాదారుల నిధులను వారి సమ్మతి లేకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించిన కార్వీ స్టాక్ బ్రోకింగ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను కేపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ రద్దు చేసింది. ఖాతాదారులకు తెలియకుండా వారి డీమ్యాట్ ఖాతాల్లో ఉన్న సెక్యూరిటీలను తాకట్టు పెట్టినందుకు నెల క్రితం మార్కెట్ నుంచి ఆ సంస్థను నివేదించింది. తమకు అప్పగించిన పవర్ ఆఫ్ అటార్నీని దుర్వినియోగం




పూర్తి

చేసినందుకు 21 కోట్ల జరిమానా కూడా విధించింది. రిజిస్ట్రేషన్ రద్దు చేస్తున్న ప్పటికీ స్టాక్ బ్రోకర్‌గా పూర్తి చేయాల్సిన బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని మార్కెట్ రెగ్యులేటర్ కార్వీకి తెలిపింది. ఫీజులు, ఇతర బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని వెల్లడించింది. డీమ్యాట్ ఖాతాల ద్వారా మోసానికి పాల్పడినట్లు గుర్తించిన సంవత్సరాల తర్వాత కార్వీని డిఫాల్టర్‌గా గుర్తించి భారతీయ స్టాక్ ఎక్చేంజీలు బహిష్కరించాయి. కార్వీ తన ఖాతాదారుల నిధులను చట్టవిరుద్ధంగా తాకట్టు పెట్టడమే కాకుండా, తద్వారా సేకరించిన డబ్బును తన రియల్ ఎస్టేట్ విభాగంలోకి మళ్లించింది. ఈ స్టాక్ బ్రోకింగ్ సంస్థ కార్వీ కేపిటల్ వైపు మళ్లించిన 1,400 కోట్లకుపైగా డబ్బును తిరిగి చెల్లించాలని కూడా రెండు సంస్థలను సెబి ఆదేశించింది.

## ప్రపంచ బిలియనీర్‌గా మళ్లీ ఎలాన్ మస్క్


**వాషింగ్టన్, జూన్ 1:** ప్రపంచ కుబేరుల జాబితాలో మరోసారి నంబర్ వన్‌గా నిలిచారు టెస్లా, ట్విట్టర్ సిఇఒ ఎలాన్ మస్క్. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం టెస్లా సిఇఒ యొక్క నికర విలువ ఇప్పుడు దాదాపు 192 బిలియన్ డాలర్లు. ఈ సంపదతో ప్రపంచంలో నంబర్ వన్‌గా ఎలాన్ మస్క్ నిలిచారు. గతంలో నంబర్ వన్ స్థానంలో ఉన్న లగ్జరీ వ్యాపారవేత్త, ఫ్రెంచ్ లగ్జరీ బ్రాండ్ అయిన లూయిస్




విట్టన్ యొక్క సిఇఒ బెర్నార్డ్ ఆర్నాల్డ్‌ను వెనక్కి నెట్టి ఎలాన్ మస్క్ తన స్థానాన్ని తిరిగి దక్కించుకున్నారు. ప్రస్తుతం బెర్నార్డ్ ఆర్నాల్డ్ యొక్క నికర విలువ 187 బిలియన్ డాలర్లు. బుధవారం ఎల్వీఎంహెచ్ షేర్లు 2.6శాతం క్షీణించడంతో బెర్నార్డ్ ఆర్నాల్డ్ ఆస్తుల నికర విలువ 186.6 బిలియన్ డాలర్లకు పడిపోయింది. గత డిసెంబర్‌లో బెర్నార్డ్ ఆర్నాల్డ్ ఎలాన్ మస్క్‌ను అధిగమించి ప్రపంచంలోనే అత్యంతసంపన్నుడిగా మొదటి స్థానంలో నిలిచారు. విలాసవంతమైన వస్తువుల అమ్మకాల్లో గణనీయమైన పురోగతి కారణంగా ఆర్నాల్డ్ సంపద పెరిగింది. దీంతో ఎల్వీఎంహెచ్ స్టాక్ ధర భారీగా పెరిగింది. దీంతో ఆయన మొదటి స్థానానికి రాగా, అప్పుడు మస్క్ రెండో స్థానానికి పడిపోయారు. ఇక తాజాగా బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ప్రపం చంలోనే అత్యంత సంపన్నమైన వ్యక్తిగా తన స్థానాన్ని తిరిగి దక్కించుకున్నారు మస్క్. బ్లూమ్ బెర్గ్ నివేదిక ప్రకారం బుధవారం నాటికి మార్కెట్లు ముగిసే సమయానికి ఎలాన్ మస్క్ నికర ఆస్తుల విలువ సుమారు 192 బిలియన్ డాలర్లుగా ఉందని వెల్లడించారు. ఇది బెర్నార్డ్ ఆర్నాల్డ్ యొక్క సంపదను అధిగమించింది.

## స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, జూన్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో వరుసగా రెండోరోజూ నష్టాలు నమోదయ్యాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు మధ్యాహ్నం వరకు స్వల్ప లాభాలతో ట్రేడయ్యాయి. చివరి గంటన్నరలో పూర్తిగా నష్టాల్లోకి జారుకొని




ఇంట్రాడే కనిష్టాల వద్ద నష్టాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 193.70 పాయింట్లు క్షీణించి 62,428.54 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.65 పాయింట్లు క్షీణించి 18,487.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.42 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, టిసిఎస్, యాక్సిస్‌బ్యాంకు, విప్రో, బజాజ్‌ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, మారుతి సుజుకి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## 10% పెరిగిన ఇంధన అమ్మకాలు!

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశవ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, వేసవిలో ప్రయాణాలు పెరగడంతో ఈయేడాది మే నెలలో పెట్రోల్, డీజిల్, విమాన ఇంధన అమ్మకాలు 9-10 శాతం పెరిగాయి. ప్రభుత్వరంగ చమురు కంపెనీల నుంచి లభించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, గతేడాది ఇదే నెలలో పెట్రోల్ అమ్మకాలు 10.4శాతం పెరిగాయి. పెట్రోల్ వినియోగం గత నెలలో 2019 నాటితో పోలిస్తే దాదాపు పావు వంతు ఎక్కువగా విక్రయించబడింది. సెలవుల్లో ప్రయాణాలు పెరగడంతో పాటు కార్లు, మోటార్‌సైకిళ్ల అమ్మకాలు పెరగడం, ఆర్థిక కార్యకలాపాల మద్దతు అమ్మకాల వృద్ధికి దోహదపడ్డాయి. అలాగే పారిశ్రామిక, మైనింగ్ కార్యకలాపాల పెరగడంతో రిటైల్ డిమాండ్ పెరిగి డీజిల్ వినియోగం 9.3శాతం వృద్ధి నమోదైంది. కర్ణాటకలో ఎన్నికలు కూడా డీజిల్ డిమాండ్ పెరిగేందుకు దోహదపడ్డాయి. 2019 నాటితో పోలిస్తే గత నెల డీజిల్ అమ్మకాలు 7శాతం పెరిగాయి. ఇక విమాన ప్రయాణాలు పెరగడంతో జెట్ ఇంధన అమ్మకాలు కూడా గతేడాది కంటే 8.7శాతం పెరిగాయి. దేశీయ విమానయాన ప్రయాణం రికార్డుస్థాయిలో పెరిగినప్పటికీ, అంతర్జాతీయ ప్రయాణాలు కరోనా ముందు స్థాయి నుంచి ఇంకా కోలుకోలేదు. 2019 మే నెల కంటే జెట్ ఇంధన అమ్మకాలు 5.3శాతం తక్కువగా ఉన్నాయి. వంట గ్యాస్ అమ్మకాలు గతేడాది కంటే 9.8శాతం పెర్గగా, 2019 కంటే 20శాతం వృద్ధి చెందాయి.



## వన్‌ప్లస్ ఇండియాకు సిఇఒ నవనీత్ నక్రా గుడ్‌బై

**ముంబై, జూన్ 1:** ప్రముఖ స్మార్ట్ ఫోన్ తయారీ కంపెనీ వన్‌ప్లస్ ఇండియాకు ఆ కంపెనీ సిఇఒ నవనీత్ నక్రా రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో వైదొలుగుతున్నట్లు తెలిపారు. ఆయన రాజీనామాను వన్‌ప్లస్ ధ్రువీకరించింది. తన అభిరుచులకు అనుగుణంగా నడుచుకోవాలని అనుకుంటున్నానని, కుటుంబ సభ్యులతో ఆనందకరమైన జీవితం గడపాలనుకుంటున్నట్లు తెలిపారు. 2020లో నవనీత్ నక్రా వన్‌ప్లస్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్‌గా తన ప్రయాణం ప్రారంభించారు. 2021లో వన్‌ప్లస్ ఇండియా సిఇఒగా నియమితుల య్యారు. వన్‌ప్లస్‌లో చేరకముందు ఆపిల్ కంపెనీలో పనిచేశారు. ఈ మూడేళ్ల ప్రయాణంలో వన్‌ప్లస్ నార్డ్ సిరీస్‌లో మిడ్ సెగ్మెంట్ స్మార్ట్‌ఫోన్లతో పాటు, ఇతర స్మార్ట్ డివైజులు భారత మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. ఇండియా అభివృద్ధికి నక్రా ఎంతో కృషి చేశారని వన్‌ప్లస్ ఓ ప్రకటనలో తెలిపింది. ఆయన భవిష్యత్ ఆకాంక్షలు నెరవేరాలని ఆకాక్షించింది. భారత రీజియన్ పై మునుపటి ఫోకస్ కొనసాగుతుందని వన్‌ప్లస్ పేర్కొంది. నక్రా హయాంలోనే



## 31 నెలల గరిష్టానికి తయారీ రంగం!

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఈ యేడాది మే నెలలో తయారీ రంగ కార్యకలాపాలు 31 నెలల గరిష్టానికి చేరాయి. అధిక డిమాండ్, ఉత్పత్తే దానికి కారణమని ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా నెలవారీ నివేదికలో పేర్కొంది. కొత్త ఆర్డర్‌లు గణనీయంగా పెరగడం కూడా తయారీ పిఎంఐ పుంజుకునేందుకు కారణమని పేర్కొంది. తయారీ కార్యకలాపాలను సూచించే పిఎంఐ సూచి గత నెలలో 58.7 పాయింట్లుగా నమోదైంది. అంతకుముందు ఏప్రిల్‌లో ఇది 57.2 పాయింట్లుగా ఉంది. దాంతో వరుసగా 23వ నెలలోనూ తయారీ పిఎంఐ 50 పాయింట్ల ఎగువన నమోదైనట్లు ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా వెల్లడించింది. సాధారణంగా పిఎంఐ సూచి 50 కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగానూ, అంతకంటే తక్కువగా నమోదైతే క్షీణతగానూ పరిగణిస్తారు. గత ఆరు నెలల్లో కంపెనీలు అంతర్జాతీయ అమ్మకాల్లో వృద్ధిని చూడడంతో మే నెలలో పుంజుకున్న ఆర్డర్‌లలో ఎగుమతులు కీలక పాత్ర పోషించాయి. మెరుగైన సరఫరా, అనుకూల మార్కెట్ పరిస్థితుల కారణంగా దేశీయ తయారీ సంస్థలు ఉత్పత్తిని పెంచాయి. తయారీ రంగ కార్యకలాపాలు పెరగడం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో భారత ఉత్పత్తులకు ఉన్న గిరాకీని సూచిస్తోందని ఎస్అండ్‌పి గ్లోబల్‌మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. దేశీయ ఆర్డర్ల పెరుగుదల ఆర్థికవ్యవస్థ వృద్ధికి దోహదపడుతుంది. అలాగే అంతర్జాతీయ వ్యాపారం గ్లోబల్ మార్కెట్లలో భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని, తద్వారా భారత్ సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని పొలియానా పేర్కొన్నారు.



# వాణిజ్యం

## ఐటిరిటర్నుల దాఖలు గడువు పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 1:** అధికంగా ఆదాయం ఆర్జిస్తున్న వ్యక్తులు ప్రతి యేటా ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయాల్సిన విషయం విదితమే. అదేవిధంగా తమ క్లయింట్లు జరిపే ఎక్కువ విలువ కలిగిన లావాదేవీలను ఆయా ఆర్థిక సంస్థలు ఐటి శాఖకు నివేదించాల్సి ఉంటుంది. ఆర్థిక లావాదేవీల స్టేట్ మెంట్ (ఎస్ఎఫ్‌టి) ద్వారా వీటి వివరాలను ఆదాయపు పన్ను విభాగానికి అందిస్తూ ఉంటాయి. ఇందుకు సంబంధించి మరికొంత సమయాన్ని పెంచుతున్నట్లు ఐటి శాఖ ప్రకటించింది. 2022-23లో




ఎస్ఎఫ్‌టి రిటర్న్‌లను దాఖలు చేయడానికి తుది గడువును మరో రెండు రోజులు పొడిగిస్తున్నట్లు ఐటి డిపార్ట్‌మెంట్ తెలిపింది. తద్వారా తమ క్లయింట్లు చేసిన అధిక-విలువ కలిగిన లావాదేవీలను నివేదించడానికి బ్యాంకులు, విదేశీ మారకపు, ఇతర రిపోర్టింగ్ ఎంటిటీలకు అదనపు సమయం లభించినట్లయింది. వాస్తవానికి 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎఫ్‌టి ఫైల్ చేయడానికి చివరి తేదీ మే 31. అయితే రిపోర్టింగ్ పోర్టల్‌లో అధిక ట్రాఫిక్ కారణంగా కొందరు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఐటి విభాగం దృష్టికి వెళ్లింది. దీంతో రిటర్నులను సజావుగా ఫైల్ చేయడం కోసం మరో రెండు రోజుల పాటు పోర్టల్ తెరిచే ఉంటుందని ఆదాయపు పన్ను శాఖ ట్వీట్ చేసింది. ఎస్ఎఫ్‌టి రిటర్న్‌ల దాఖలులో జాప్యం జరిగితే, డిఫాల్ట్ అయిన ప్రతి రోజుకు వెయ్యి వరకు జరిమానా విధించవచ్చు. నాన్-ఫైలింగ్ లేదా సరికాని స్టేట్‌మెంట్‌లను ఫైల్ చేయడం వల్ల కూడా పెనాల్టీ పడే అవకాశం ఉంది. ఒక వ్యక్తి చేసిన అధిక విలువ లావాదేవీలను ఈ ఎస్ఎఫ్‌టి ద్వారానే ఆదాయపు పన్ను శాఖ ట్రాక్ చేస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14